# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society, Inc.


GREETINGS FOR VIKRAMA UGADI & MAHA SIVARATHRI TO OUR READERS



పాఠకులకు విక్రమ ఉగాది, మహాశివరాత్రి శుభాకాంక్షలు

TFAS Home Page: www.tfas.net

Bulk Rate
US Postage

Address Service Requested

February/March 2000

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*




1096/997

## From the President ...... February/March 2000

తెలుగు జ్యోతి పాఠకులకు నమస్కారం.

20 సంవత్సరాల క్రితం మా సుపుత్రునినోట 2000 సంవత్సరములో dooms day రానున్నదని విన్నాము. అది మొదలు అందరినోటా Y2K గురించి విని విసిగిపోయాము. ఎదురుచూచిన సహస్రాబ్ది నిరాటంకంగా ప్రారంభమైనది. నూతనసంవత్సరానికి నాందిగా తె.క.స. తలపెట్టిన సంక్రాంతి కార్యక్రమము దిగ్విజయంగా జరిగినది. 73మంది పిల్లలు పాల్గొనడమేగాక, వాతావరణం సహకరించడంలో 400 మందికి పైగా వచ్చిన ప్రేక్షకులతో హాలంతా కిటకిటలాడిపోయింది. మన చిన్నారులలోని ప్రతిభను చూచివచ్చిన వారందరూ మెచ్చుకున్నారు. సీట్లులేక తిరిగివెళ్ళినవారికి కార్యవర్గం తరఫున మా క్షమాపణలు. జనవరినెలలో వాతావరణం ఎలావుంటుందో చెప్పలేం కదా! స్కూలు ఆడిటోరియాన్ని అద్దెకు తీసుకుని భారీయెత్తున కార్యక్రమం జరిపేలా సన్నాహపడితే ఆర్థికంగా దెబ్బతింటుందని మేము వెనుకంజవేశాము.

మార్చి 4వతేదీ మహాశివరాత్రి. తె.క.స. ఆనవాయితీగా మార్చి 11వతేదీన శ్రీ వేంకటేశ్వరాలయ ప్రాంగణంలో సంగీతమూర్తిత్రయ దినోత్సవం జరుగనున్నది. మీరందరూ రాగలరని మా విశ్వాసం. తె.క.స. మిలినియం ఉగాది కార్యక్రమం ఏప్రిల్ 8వ తేదీన ఘనంగా జరుపవలెనని సన్నాహాలు చేస్తున్నాము. ముఖ్యఅతిథిగా పద్మశ్రీ భానుమతీ రామకృష్ణగారు విచ్చేయనున్నారు. ఈసారి చిత్రలేఖన ప్రదర్శనకూడా ఏర్పాటుచేస్తున్నాము. చిత్రలేఖనంలో నైపుణ్యమున్నవారందరూ మీ మీ చిత్రములను ప్రదర్శించగలరని మా ఆకాంక్ష. నాకు తెలియపరచండి.

త్రైరాష్ట్రములలోని లలితసంగీతప్రియులందరినీ ప్రోత్సహిస్తూ ఉగాది కార్యక్రమంలో వాద్యములతో సహా గీతమాలికను నిర్వహించనున్నాము. వివరాలను తెలియజేస్తూ దరఖాస్తు పత్రములను తపాలాద్వారా, e-mail ద్వారా అందరికీ పంపడమైనది. మేము తలపెట్టిన ఈ సరిక్రొత్త కార్యక్రమమునకు సంగీతప్రియులందరూ సహకరించి పాల్గొనవలసినదిగా కోరుతున్నాము. ఇవి సంగీతపోటీలు కావు. కేవలం సంగీత విభావరి మాత్రమే. ఈ మిలినియం ఉగాది ప్రత్యేక కార్యక్రమం దాదాపు 4 గంటల వ్యవధిలో జరుపనున్నాము. ప్రేక్షకులందరూ మా శ్రమను గుర్తించి, ఎవ్వరూ త్వరపడక నింపాదిగా ఆదినుంచి అంతం వరకూ కార్యక్రమమును సంపూర్తిగా చూచివెళ్ళవలెనని మా అభ్యర్థన. ఈ కార్యక్రమమునకు వాద్యసంగీతం, ఆడియో, అద్దెఖర్చు, భోజనం, ట్రోఫీలు, కానుకలు కలిపి వ్యయం కూడా రెట్టింపు కానున్నది. మన సభ్యులందరినీ విరాళాలకై కోరుతున్నాము. మీ సన్నిహితులలో corporate sponsors ($500 and up) కూడా వెదకి సాయపడగలరు.

తె.క.స. నూతన కార్యవర్గం క్రొత్తపాతల కలయికలో తయారైనది. వివరాలకు లోపలి పేజీలు చదువగలరు. మన సంఘ భవిష్యత్తుకు పునాదిగా తె.క.స. రాజ్యాంగములో రానున్న మార్పులు-కూర్పులు విపులముగా సమీకరించి సభ్యులందరకీ పంపనున్నాము. అందరూ వివరంగా చదివి మీ మీ అభిప్రాయములను సూచనలను వ్రాతపూర్వకంగా సకాలములో తెలియజేయగలరు.

అప్పాజోస్యుల-విష్ణుభొట్ల ఫౌండేషను వారు గత 5 సంవత్సరాలుగా జరుపుతున్న నాటికపోటీలు - సాహితీసదస్సులు ఉత్తమస్థాయిలో ప్రశంసనీయముగానున్నవి. పితృపాదులు మన ఆచార్య వేమూరి రామనాథంగారు రచించిన 'స్వాతంత్ర్యసిద్ధి' కావ్యావిష్కరణ సందర్భంగా వారికి రాయప్రోలు సుబ్బారావు మెమోరియల్ వంశీ బంగారుపతకం బహూకరించడమైనది. తె.క.స. తరఫున అభినందనలు.

కబుర్లు చాలానేవున్నాయి. అందరూ ఉగాది కార్యక్రమమునకు వస్తున్నారుగా - అందరూ చెప్పుకుని సరదాగా నవ్వుకుందాం.

మీ జనని.

## తె.క.స. వార్తలు - విశేషాలు

జనవరి 1, 2000: ప్రపంచమంతా ఎదురుచూచిన నూతన సంవత్సరాబ్ధి నిర్విఘ్నంగా ప్రారంభమైనది. ఆనాడు వేంకటేశ్వరాలయమునకు వేలసంఖ్యలో తరలివచ్చిన భక్తులందరినీ గుడివరకూ బస్సులలో త్రిప్పడమైనది. కలియుగ వేంకటేశ్వరుడు ఎక్కడ వున్నా నిత్యకల్యాణంగా జరుపుకుంటాడు.

జనవరి 6 - 10, 2000: అప్పాజోస్యుల-విష్ణుభొట్ల ఫౌండేషన్‌వారి నాటికపోటీలు, సాహితీసదస్సులు నెల్లూరు నగరంలో జరిగాయి. పెక్కురు సాహితీప్రియులు-సన్నిహితలు విచ్చేసిన ఈ సభలకు తె.క.స. తరఫున ఆచార్య వేమూరి రామనాథంగారు, డా. జననీ కృష్ణ గారలు హాజరైనారు.

జనవరి 16, 2000: నూతన సహస్రాబ్దికి నాందిగా తె.క.స. జరిపిన సంక్రాంతి సంబరాలు వేంకటేశ్వరాలయ ప్రాంగణంలో జయప్రదమైనవి. పిల్లలకని ప్రత్యేకించి జరిపిన ఈ ప్రదర్శనకు రెట్టింపు జనం రావడమేగాక, వచ్చినవారందరూ చిన్నారుల ప్రతిభను మెచ్చుకున్నారు.

జనవరి 19, 2000: శ్రీ ఆచార్య రామనాథం గారి కావ్యమును హైదరాబాదులోని రవీంద్రభారతిలో శ్రీ సి. నారాయణరెడ్డిగారు ఆవిష్కరించిరి. అ సందర్భంగా శ్రీ రామనాథంగారికి 'రాయప్రోలు సుబ్బారావు మెమోరియల్ వంశీ బంగారు పతకం' బహూకరించడమైనది. తె.క.స. హార్దిక అభినందనలు తెలుపుతున్నది.

జనవరి 19, 2000: త్రైరాష్ట్రములలోని గుజరాతీయుల ఆనవాయితీగా 'నయా అందాజ్' కార్యక్రమ భాగంగా పిల్లల నృత్యపోటీలలో గత అయిదు సంవత్సరాలుగా సీనియర్-జూనియర్ పిల్లల డాన్సులకు, కాస్ట్యూములకు మొత్తం నాలుగు ప్రథమ బహుమతులు మన సభ్యురాలు, కళాంజలి అధినేత శ్రీ మతి దేవులపల్లి సుధగారి శిష్యబృందమునకు లభించడం మనకెంతో గర్వకారణం

జనవరి 26, 2000: తె.క.స. అధ్యక్షురాలు డా. జననీ కృష్ణ, సభ్యులు డా. కొచ్చెర్లకోట కృష్ణగారలు హైదరాబాదులోని సత్యసాయి వికలాంగుల శరణాలయమును సందర్శించి రిపబ్లిక్ డే జరిపిరి. ఇక్కడ మోకాళ్ళమీద దోగాడుతున్న పదేళ్ళపిల్లలకు శస్త్రచికిత్సచేస్తే క్రమసాయంగా నడువగలరు. వికలాంగులకు అనన్యసేవచేయుచున్న ఈ శరణాలయమునకు దాతలందరూ ముందుకువచ్చి విరాళాలనిచ్చి ఆదరించి ప్రోత్సహించగలరని మా అభ్యర్థన.

జనవరి 26, 2000: న్యూజెర్సీలో మనకందరకూ సన్నిహితుడు, మన సభ్యులు డా. మధు సారథి హైదరాబాదులో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలలో సితార్ వాద్యాన్ని అతి మధురంగా ఆలపించారు.

---

## Telugu Fine Arts Society - తెలుగు కళా సమితి

| | |
|---|---|
| proudly presents | సగర్వంగా సమర్పించు |
| **MILLINEUM VIKRAMA UGADI CELEBRATIONS** | సహస్రాబ్ది విక్రమ ఉగాది మహోత్సవాలు |
| Saturday, April 8, 2000 | **శనివారం, ఏప్రిల్** ౮, ౨౦౦౦ |
| Oldbridge High School, NJ | **ఓల్డ్‌బ్రిడ్జ్ హైస్కూల్, న్యూజెర్సీ.** |
| **Special Program includes** | ఈ మహత్తర కార్యక్రమంలో |
| **Geeta Maalika, Art Exhibition Professional Dances etc.** | గీతమాలిక, చిత్రకళాప్రదర్శనము పరిణితినొందిన నృత్యములు మొ\|\| |
| **Chief Guest: Padmasri Bhanumati Ramakrishna** | ముఖ్య అతిథి: పద్మశ్రీ భానుమతీ రామకృష్ణ |
| **Please mark your calendar** | గుర్తుపెట్టుకొని తప్పక విచ్చేయండి. |

# తెలుగు జ్యోతి

**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
10 Taylor Run, Holmdel, NJ 07733

తెలుగు కళా సమితి

************************************
సంపుటి:16 ఫిబ్రవరి-మార్చి 2000 సంచిక: 8
************************************

**Editor:** Kidambi Raghunath, 1 Woodlake Drive, Piscataway, NJ 08854, P: (732) 463-0876, F: (732) 463-1221, email: kidambi1@aol.com

**Telugu Jyothi Committee:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr. Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumala, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K. V. Rao, Dr. Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Pemmaraju Venugopala Rao, Dr. Satyam Upadrashta, Mr. Anantha Sudhakar Uppala,



**Board of Trustees**
**2000 & 2001**

Mrs. Seetha Avatapalli
P: (609) 275-2802
Mr. Shanthikumar Chilumula
P: (732) 389-3008
Mrs. Radha Kasinadhuni
P: (973) 366-2717
Dr. Mrs. Janani K. Krishna
P: (732) 957-0404
Mr. Prasada Rao Neppalli
P: (732) 251-8326
Mr. Raghav Patri
P: (732) 316-9380
Dr. Mrs. Satyaveni Rao
P: (973) 335-7671
Mr. Ramakrishna Seethala
P: (609) 936-9195
Mr. Viswam Thoga
P: (732) 396-4860

The above persons are elected to the board of trustees during the elections conducted in December 1999.

The designations and duties will be announced during the Ugadi celebrations.

We thank the outgoing trustees, **Dr. R.K. Narra** - Vice President, **Mr. Murali Kolli** -Treasurer, **Dr. Premanand Nandiwada** - Youth Affairs, **Dr. Srinivasa Rao Kalasapudi** - Secretary Though they left on personal reasons, we remember their contributions to our community and we congratulate them.

***Advisor:***
Mr. Venkaiah Dama
P: (718) 762-7173
F: (718) 359-7384
vdama@aol.com


## మామాట

పాఠకులుకు తె.క.స. తెలుగుజ్యోతుల తరఫున మా ఉగాది శుభాకాంక్షలు. మనలో ఈ మధ్య అమెరికా వస్తున్న, వచ్చిన వారు ముఖ్యంగా యువతరం తమవారికి దూరంగా సంవత్సరాది జరుపుకొంటున్నారు. ఆంధ్రదేశంలో వలె ఇక్కడ కోకిల కలకూజితాలు - క్రొత్త మామిడి వగర్లు ఉండవు, గుళ్ళల్లో పంచాంగశ్రవణాలు, కవి సమ్మేళానాలు కనిపించవు. కానీ మనం తెలుగువాళ్ళమనే గుర్తింపు, మనదైన శకంలో మరో నూతన సంవత్సరం ప్రారంభమయిందన్న వుత్సాహం ఏ దేశంలో ఉన్నా ఉత్తేజం కల్గిస్తాయి. అయితే క్రొత్తగా వచ్చినవాళ్ళతో సహా మనలో చాలామందికి ఒక సందేహం వుండవచ్చు. కన్నవూరికి కొన్ని మైళ్ళ దూరంలోవున్న మనం మన భాష సంస్కృతిని గురించి ఎందుకు ప్రాకులాడాలి? ఈ దేశభాష-సంస్కృతికి ఏం లోటు వచ్చింది? అయితే మనం ఒకసంగతి గురించి ఆలోచించాలి. మీ ఊళ్ళో మిమ్మల్ని ఫలానావారి తాలూకు అంటారు. అంటే మన తాత తండ్రులు సంపాదించిన ఆస్తిపాస్తులేగాక సంపాదించుకున్న పేరు ప్రఖ్యాతులకికూడా మనం వారసులవుతామన్నమాట. అదేవిధంగా మనంకూడా మన పెద్దల పేరుప్రతిష్టలకి భంగంరాని విధంగా మన ప్రవర్తనని అలవరచుకుంటాం. ఇది ఒక సాంప్రదాయం, ఒక వరవడిగా స్థిరపడుతుంది. అదేవిధంగా జాతికూడా పరంపరానుగతంగా తమదైన చరిత్రకి అనుగుణంగా సాంప్రదాయాల్ని, సంస్కృతిని రూపొందించుకుంటుంది. అత్మలేని శరీరం ఏవిధంగా చ్యుతమవుతుందో అదేవిధంగా సంస్కృతిలేని జాతికూడా క్షయమవుతుంది. ఒక గొప్పచరిత్రకి సంస్కృతికి వారసులయిన తెలుగు జాతి ఎక్కడవున్నా వాటి సంరక్షించుకోవాలి. మన తాతతండ్రుల కీర్తిప్రతిష్టల్ని మన తరువాతి తరాలకి ఎలా అందిస్తామో, మన సంస్కృతినికూడా మన తరువాతి తరాలకి అందించాల్సిన బాధ్యత మనమీద వుంది. భిన్నజాతులు, సంస్కృతుల మధ్య పెరుగుతున్న మన పిల్లలు తమవయిన భాషాసంస్కృతుల్ని, ఆచారవ్యవహారాల్ని తెలుసుకుని, ఉజ్జ్వలమయిన తమచరిత్రకు గర్వించే అవకాశాన్ని కల్పించాలి. ఈవిషయంలో తెలుగు కళాసమితివంటి సాంస్కృతిక మధ్యమాలు, తెలుగుజ్యోతివంటి ప్రచారసాధనాలు గురుతరమయిన బాధ్యత నిర్వహించవలసివుంది. పరాయిదేశంలో ఉషఃసంధ్యల మధ్యకాలంతో పోటీపడుతూ పరుగులెత్తే మనకి ఈ సంస్కృతులూ-భాషలూ పెద్దవిషయాలుగా కనిపించవు. మనజీవనంలో సంస్కృతీసంప్రదాయాల ప్రభావాన్ని తెలియజెప్పి నవతరాన్ని సరైనమార్గంలో నడిపేబాధ్యత ఈ సంస్థలు చేపట్టాలి. ఏదో పండుగపబ్బాలకి పదిమందిని కూడగట్టి విందు వినోద కాలక్షేపాలకి పరిమితంకాకుండా తెలుగువారి సాహితీవైభవాన్ని, గొప్పదనాన్ని అమెరికా సమాజం గుర్తించి గౌరవించే కార్యక్రమాలు చేపట్టాలి.

అట్టమీదిబొమ్మ: చిత్రకారుడు: శ్రీ కొరసాలసితారామస్వామి, కృతజ్ఞలతో 'దేశభాషలందు తెలుగు లెస్స' నుండి పునర్ముద్రితం

అలాగే వార్తలకి సమాచారానివేదికలకి పరిమితంకాకుండా ప్రతి సంచికలో విభిన్నరీతిలో ప్రయోగాలు చేస్తూ తెలుగుజ్యోతి అమెరికా తెలుగువారిలో సాంస్కృతిక జ్ఞానజ్యోతుల్ని వెలిగించాలి. కంప్యూటర్ రంగంలో వైద్య, వైజ్ఞానికరంగాల్లో తెలుగువారికి ఉన్న కీర్తిప్రతిష్టలు సామాజికరంగంలో కూడా మనం సాధించాలి. ఏదోజాతిని ఉద్ధరిస్తున్నామన్న భావనతోగాక తమ అభివృద్ధికి తాముచేస్తున్న ప్రయత్నంగా భావించి ఈ కార్యభారాన్ని చేపట్టాలి. గుడికి వెళ్ళేవారుగాని, దాన్ని నిర్మించి నిర్వహించేవారుగాని ఆ పనిని దేముడిని ఉద్ధరించడానికి చేయరు. తమని ఉద్ధరించుకోవడానికి చేస్తారు.
సంస్కృతీ సంప్రదాయాల్లో అంతర్లీనంగా ఉన్న జాతి ఆత్మని ఉద్దీపింపజేయడం ప్రతి తెలుగువ్యక్తి కర్తవ్యం. ఇది సాధించిననాడే నిజమయిన ఉగాది.

భవదీయుడు ......... దివాకర్ పేరి.

## విషయసూచిక


1. From the President.......... 3
2. తె.క.స. వార్తలు, విశేషాలు....... 3
3. మామాట..... 4
4. పులీ ఓ పెద్దపులి... గేయం.. రాచకొండ నరసింహాశర్మ... 5
5. ఆకాశంలో సగం... గేయం.. తెన్నేటి సుధాదేవి.... 5
6. ఇకనైనా తెరవండి.... గేయం... ముక్తేవి భారతి.... 5
7. సీ ++ ... కథ.... యస్. ఆర్. కొల్లూరి..... 9,10,11,13
8. ఉగాది కానుక.. కథ.. చల్లా సత్యవతి.... 12,13
9. వినాయకుని,,, సరస్వతి... పాట.... రాజ్యలక్ష్మి... 13
10. ధర్మం-అధర్మం... సీరియల్.. బేతనపల్లి బోస్.... 15-17
11. నీతిసాహస్రి... చాణక్య సూక్తులు... శారదాపూర్ణ.... 17
12. త్రిశంకుస్వర్గం... గేయం... సుదర్శన్ రాజ్.... 19
13. వసంతమా మరలిరా - గేయం... లక్ష్మి కొటికలపూడి... 19
14. మెఱపులు.... వేమూరి వేంకటరామనాధం..... 20,21
15. తరతరాల స్త్రీ... వ్యాసం.. మల్లాది సుబ్బమ్మ. 22,25
16. నవ్వుల జల్లు... నివేదిక... దూసి ధర్మారావు.... 23-25
17. తెలంగాణాలో శివకవులు... ముదిగొండ శివప్రసాద్... 26,27
18. Application Form...... 27
19. మధుమాసం.. గేయం... సుప్రభ... 29
20. ప్రియభామినీ... పాట... కనకారావు సలాది.... 29
21. To my friend.. Poem... Radhika Sastry 31
22. Matrimonials.... 31
23. Springs f. Poem... Bulusu Lakshman 31
24. ప్రశ్నలు...సమాధానాలు.. మల్లాది వెంకట కృష్ణమూర్తి 33
25. స్వప్నభంగం.. పెద్దకథ.... ముదిగొండ శివప్రసాద్.... 35 -38
26. అపరాధిని... గేయం.... మంత్రవాది శ్రీ రామమూర్తి...... 38


We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........TFAS & TJ Committees.

# పులీ ఓ పెద్దపులీ !

మూలం : William Blake 'Tiger,
Tiger Blowing Brake.

నిశీవనములలో
నిగనిగమంటల
మెరసెదవే
పులీ, ఓ పెద్ద పులీ
హస్తములను
మరిచక్షులలో
అమరెను
నీ భయంకర
సౌష్టవంబు?
ఏ పాతాళపు
లోతులలో
ఏ ఆకాశపు
టున్నతిలో
మండెను
నీ నయన
జ్వాలలు?
ఏ చేతుల
కుండెను
ఆజ్వాలను
తాకెడి
సాహసము?
ఏ భుజశక్తులు
మరి ఏకళయున్
కుదించగల్గెను
నీహృదయ
కండరములను?
మరియా
హృదయము
స్పందించిన
తదుపరి
ఏ భీకర
కరములు
కూర్చెనా
పాదములను
భయోత్పాదములను?

ఏ సుత్తిని
కొట్టిరి
ఏగొలుసున
కట్టిరి?
మెదడే
కొలిమిని
మెరసెను?
ఏమహా
క్రూర
బంధములను
ఎట్టి
చొరవను
కౌగిలి
పొందెను
ఆమారణ
భయములు?
తారలు
తమశూలములను
జారవిడిచి
నాకమునెల్లను
శోకము
నింపిన
సమయములో
తనచేతల
గాంచి
మందహాస
మొందెనా
మాధవుడపుడు?
గొఱెకూనను
సృష్టించిన
గోవిందుడేనా
నిన్నూ నిర్మించినది?

అనువాదం- .
రాచకొండ
నరసింహశర్మ,
**Lebanon, PA**

# అనుభవం

**మనిషికి జుట్టు ఊడాక దొరికే**
**దువ్వెన లాంటిది**
**-డి. భరూకీ చంద్రశేఖర్, కర్నూలు**

# ఆకాశంలో సగం

ఆకాశంలో నీవు సగం అన్నారేనాడో
'కానీ ఆకాశం గగనం శూన్యం కదా' అంటోంది
సమాజం ఈనాడు.

అర్థరాత్రి మాటేమోకానీ
ఆడది పట్టపగలు నడిబజారులో
నడవాలంటేనే భయం భయం
అసలీలోకంలో ఆడదిగా
పుట్టడమే భయం భయం

బతికి బట్ట కట్టడమూ భయం భయం
పనికిరాని వెధవక్కూడా ఆడదంటే అలుసు
కాలేజీల్లో ర్యాగింగులు
ఆఫీసుల్లో వేధింపులు
కట్నంకోసం సజీవదహనాలు
మరి ఈ యాతనలింకెన్నాళ్ళు
మగువాచాలిక నీ మౌనం
చాలిక నీ అంతులేని సహనం
కావివి ఎవరో ఇచ్చే కాన్కలు
నీకై నువు సాధించే హక్కులు

సమానతే నీ ధ్యేయం
న్యాయంకోసం పోరాడే నీ లక్ష్యం అజేయం,
చైతన్యం నీ ఊపిరిగా
ప్రగతి పథం నడవాలి
విజయం సాధించాలి.
నీ అభ్యుదయం కాదంటే
సమాజ వికాసమే లేదంతే
సగభాగం సత్తువలేకుంటే
మనుగడకే మరి గ్రహణం పడ్తుందంతే.

అనుకున్నది సాధించే
తరుణమిపుడు వచ్చింది.
హక్కుల సాధనలో
కొత్తమలుపు రానున్నది.
దీక్షాదక్షతతో ఐక్యంగా నిలిస్తే
మహిళా రిజర్వేషన్ పర్వం
నూత్న స్ఫూర్తి పొందుతుంది.
మహిళా జగతికి అది పర్వదినం అవుతుంది.
ఆకాశంలో సగం 'సాకారం అవుతుంది.'

- డా. తెన్నేటి సుధాదేవి
**Hyderabad, AP**

**అమ్మమ్మతో సంసారం**

ఒకాయన మొదటి సంతానం ఆడపిల్ల అయి, ఆమెకు త్వరగా పెళ్ళయి, ఓ పిల్లను కన్న సందర్భంలో తాత అయ్యేడు. ఆయన బంధువులు బారసాలకు వచ్చి "ఏమోయ్, నువ్విప్పుడు తాత అయిన అనుభూతి ఎలావుంది?" అని అడిగేరు. "తాత అవడం అనే అనుభూతి బాగానే వుందనిపిస్తోందిగాని, మరీ అమ్మమ్మతో సంసారం చేయడమే ఎందుకో బావోలేదనిపిస్తుంది."

- బద్దిగం పాండురంగారెడ్డి

# ఇకనైనా తెరవండి అక్షర గవాక్షాలు

అజ్ఞానపు గబ్బిలాలు ఎగిరిపోవాలి
విజ్ఞానపు గాలులు వీస్తుండాలి
ఇకనైనా తెరవండి అక్షరగవాక్షాలు.
అక్షరం నీకు ఊపిరి నీకు ప్రకృతి
నీకు విశ్వరూపమై
కనిపించే రోజు కోసం
వినిపించే రోజు కోసం
అక్షరం అహర్నిశలు ఎదురు చూస్తోంది
ఇకనైనా తెరవండి అక్షరగవాక్షాలు
రెండాకులెక్కువ చదువుకుంటే
రెండక్షరం ముక్కలు ముక్కున పడితే
కూటికోసం ఇంతచాలని పొంగిపోతే
అక్షరం ఆత్మహత్య చేసుకోక తప్పదు
అక్షరం అంతరంగాన్ని చేరగలిగితే
ఋషివై కావ్యాన్ని గుప్పిటపట్టు
మానవత్వానికి మకుటాన్ని అలంకరించు
అందుకే, ఇకనైనా అక్షరగవాక్షాలు తెరవండి
చదువుల్లో మర్మమెరిగిన బాలభక్తుడిని
పాండిత్యంలో పరిణత పొందిన కవిసార్వభౌముణ్ణి
భక్తితో భగవంతునిపిల్చిన పదకర్తని,
పదంపదంగా పాడింది అక్షరం - అక్షరం
శిధిల బంధనాల్ని నిర్మానుష్యపు మందిరాల్ని
చూసి బెదరిపోకు
అక్షర గవాక్షాలను శాశ్వతంగా మూసేయకు
అక్షర గవాక్షాల్లోంచి ఆది ఋషుల వాక్కులు విను
జాతికులమతాదులకతీతమైన సంగీత ఝురులు విను
ప్రణవ నాదాన్ని పరిణత మనసుతో ప్రవచించు
అందుకే, ఇంకా సమయముంది
విజ్ఞానపు రెక్కలతో దూరి పట్టుకోండి నిధినిక్షేపాలను
ఇకనైనా తెరవండి అక్షరగవాక్షాలు - **డా. ముక్తేవి భారతి**
**Hyderabad, AP**

## Sankranthi Accounts

**Date:** January 16, 2000, Sunday, 2-6 PM
**Location:** Sri Venkateswara Temple, NJ
**Food**: Snacks/Coffee/Drinks Free
**Attendance:** 420+
**Participant Children**: 73 ( 7 turned down)
**Donation**: $10 (Children under 18 free)
**Trophies**: Donated by Sathyam Bheemersetty
**Audio:** TFAS/Temple

| | | |
|---|---|---|
| **Income:** | Vendors | $ 375.00 |
| | Door Collections | $2,708.00 |
| | Donations: | $ 216.00 |
| | Sathyam (Trophies) | $ 375.00 |
| | **Total:** | **$3,649.00** |
| **Expenses:** | Snacks: | $ 352.50 |
| | Trophies: | $ 324.00 |
| | Postage & Flyers: | $ 292.50 |
| | Temple Rent: | $ 400.00 |
| | Miscellaneous: | $ 168.00 |
| | **Total:** | **$1,537.00** |
| **Net Profit:** | | **$2,112.00** |

**Indo-American Cultural & Religious Foundation, Inc. And Carnatic Music Association Of North America, Inc.**

*present*



# ANNAMAYYA



***A DANCE DRAMA IN THE BHARATHANATYAM, KUTCHIPUDI, MOHINI AATTAM AND KATHAK STYLES.***

***With Special Appearance and Singing by***

## Dr. M. BALAMURALIKRISHNA







**Choreography: Kalaimamani Dr.Saraswathi**
**Music Direction: Padma Vibhushan Dr. M. Balamuralikrishna**
*Orchestra:Vocal Prema Ramamoorthi*
*Percussion: B.Ganesh & Kesavan*
*Veena & Synthesizer: Rajesh Vaidya*

Venue: **E. Brunswick High School**, 380 Cranbury Road, E. Brunswick, NJ
Date: Sunday, May 7, 3 pm
Admission: **Reserved**: $50, $35 or 3 for $100;
**Open seating**: $25 or 5 for $100
Contact: Bargavi: (732) 819-0773; T. V. Krishna (973) 927-1662

# Telugu Fine Arts Society, NJ

Proudly Presents

# GEETA MAALIKA

*Light Music with live Orchestra*

TFAS will be conducting the "Geeta Maalika" (the singing saga with live music) program during the Millennium Ugadi celebrations in April 2000. This two hour program is designed to encourage light music lovers in our area and promote local talent and new arrivals. Active participation is appreciated from sister associations and all Telugus in the Tristate area. Please register early using the attached application form, as it is limited to 20 participants.

## Instructions

1. Participant should be 15 Years or older.
2. Each participant will be limited to two Telugu songs. One popular film song and one private song. Private songs may include such as Folk, Annamayya, Ramadasu Keerthanas (lighter side) or other Telugu songs which are not in Telugu films.
3. Classical Music songs such as Thyagaraja Keerthanas, Jayadeva Ashtapadis (heavier side) are not allowed even though they are in Telugu Films.
4. We will provide the live orchestra (Keyboard, Tabla/Drums music) for the songs on the day of the program. However, participants may bring their own orchestra or Kariokee system on the day of the program.
5. We request the participants to mail us an audiocassette with the selected two songs before the deadline.
6. We will audit the tapes to prevent any duplication of the songs and quality control. Also if the number of participants are more than 20, we use these tapes to pick the top 20.
7. The length of the each song should be approximately 2 minutes. If the length of the song is too long- cut it short to be within the time limits.
8. Please use the enclosed application form to fill it up completely along with the audio and mail them on or before 3-5-00 to the address: Nirmala Kocherlakota, 5 Jasmine Drive, Piscataway, NJ 08854.
9. First, Second and Consolation prizes may be awarded at the end of the program on the day of competitions. The decision made by the organizers in the selection of participants and award of the prizes is final.
10. For further details please contact Dr. Janani Krishna at (732) 957 0404.

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ**

**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

Dr. VAIDEHI JONNA HAS SPECIAL TRAINING IN ADOLESECENT GYNECOLOGY

*Dedicated & Experienced Associates*

**DR. KALPANA REDDY KONDA, DR. VAIDEHI JONNA & DR. RAVI CHENNAPRAGADA**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**

**(732) 752-8442**

**2 D Auer Court**
**Willamsburg Commons**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

# సీ + +

- యస్. ఆర్. కొల్లూరి, **Detroit, MI**

సుబ్బారావు ఒక ప్రభుత్వ ఉద్యోగి. వయస్సు సుమారు యాభై అయిదు దాటి ఉండవచ్చు. నెత్తీ నోరు బాదుకుని ప్రభుత్వం ఒకటి లేక ఇద్దరు అని ప్రచారం చేస్తూంటే వినక అయిదుగురు పిల్లల తండ్రి అయ్యాడు. మొదటి యిద్దరూ మొగ సంతానం. తరువాత ముగ్గురు ఆడపిల్లలు. 'పైన' దొరకని ఉద్యోగం అయినా, తండ్రినించి సంక్రమించిన ఇంట్లోనే వుంటూ, ఉన్న ఊళ్ళోనే ఉద్యోగం చేస్తూ సుబ్బారావు దరిదాపు ముప్ఫై ఏళ్ళు గడిపాడు. మనిషి మంచివాడే కాని ఒక్క దుర్గుణం ఉంది. లేని గొప్పలు చెప్పడం, అప్పుడప్పుడు తగని ఆశలకి పోవడం. 'ఈరోజుల్లో పని అవ్వాలంటే చిన్న చిన్న అబద్ధాలు చెప్పడంలో తప్పులేదని' ఆయన అభిప్రాయం.

కాంతమ్మ సుబ్బారావుగారి భార్య. 'భర్తకు తగ్గ భార్య' అని చెప్పవచ్చు. సగటు మధ్య తరగతి ప్రజలవలె, స్వలాభాపేక్షతో తనూ, తన కుటుంబ ప్రగతేకాని వేరు ఆలోచనలేని మనిషి. మొగపిల్లలిద్దరూ ఎమ్‌సెట్లు రాశారు కానీ, ప్యాసుకాకపోవడంవల్ల గ్రాడ్యుయేట్లు మాత్రమయ్యి గుమాస్తా ఉద్యోగాల్లో చేరారు. పెద్దాడపిల్లలిద్దరికీ పెద్దగా కట్నకానుకలు లేని దగ్గర సంబంధాలు చేశారు. సుబ్బారావు కాంతమ్మలకి, తమ పిల్లల్లో ఒక్కరైనా పెద్ద చదువులు చదివి అమెరికాలో సెటిల్ అయితే బాగుండునన్న కోరిక చాలా కాలంగా ఉంది. మొగపిల్లలూ, అల్లుళ్ళ స్థాయి అంతంతమాత్రంగా ఉండగా ఎలాగైనా ఆఖరి అమ్మాయికి మంచి సంబంధం తేవాలన్న కోరికతో ఉన్నారు. అయితే ఒక చిక్కు ఉంది. మూడవ కూతురు లతకి కొద్ది బుద్ధి మాద్యం. ఆఖరి పిల్ల అని కొంచెం ముద్దుగా పెంచడంవల్ల చదువంతగా అబ్బలేదుకాని శరీరం మాత్రం పెరిగింది. లావు అనలేం కాని, ముఖం కళగా ఉన్నా 'లత బొద్దుగా ఉంది' అనవచ్చు. దీంతోబాటు కట్టుబొట్టులో ఒబ్బిడి లేకపోవడంతో 'పల్లెటూరు బైతు' అని స్నేహితులు ఆటపట్టించేవారు. ప్రైవేట్లు పెట్టించి రాత్రి పగలు చదివిస్తే మొత్తానికి బిఏ అత్తెసరు మార్కులతో ప్యాస్ అయ్యి 'యిహనేను చదవను' అని యింట్లో కూర్చుంది. పొద్దస్తమానం పనిలేకుండా ఏదో ఒకటి టిఫిన్ గానుగాడిస్తూంటే మరీ లావయిపోతోంది. 'ఈ పిల్లకి పెళ్ళెలా అవుతుంది' అని సుబ్బారావు కాంతమ్మలకి బెంగ పట్టుకుంది. ఇలాంటి సమయంలో కాంతమ్మ అన్నగారు కోటేశ్వరరావు వచ్చాడు.

కోటేశ్వరరావుగారి ముద్దుపేరు 'కోటి'. చిన్నతనంలో 'పెరిగి పెద్దవాడై, తప్పక కోటీశ్వరుడవుతాడని' ఆశించి, తల్లితండ్రులు కోటేశ్వరరావు అని పేరు పెట్టి ముద్దుగా 'కోటి' అని పిలిచేవారు. బంధుమిత్రులకు ఈ పేరే అలవాటయ్యింది. గుమాస్తాగా చేరి, డిప్యూటీలాండ్ రిజిస్ట్రారుగా ఎదిగి, రిటైరైన కోటి, సార్థక నామధేయుడనిపించుకుని, కోటిరూపాయలు కాక పోయినా బాగానే వెనకేశాడు. బాగా లావాదేవీలు తెలిసిన వ్యక్తి. 'దస్తావేజులు మార్చినంత తేలికగా తలలు మార్చగల'డని కిట్టనివాళ్ళంటారు. రెండుమార్లు లంచాల కేసుల్లో చిక్కినా 'బాగా తినిపించి బయటపడ్డాడు. అదృష్టంకొద్దీ అందమైన ఒకే ఆడపిల్ల పుట్టింది. మార్కెటు రేటుకి మూడింతలు కట్నం యిచ్చి అమెరికాలో పనిచేస్తున్న ఓ యింజనీరుని అల్లుడుగా చేసుకున్నాడు. రిటైరై తన స్వగ్రామంలో ఉంటూ అప్పుడప్పుడు వచ్చి చెల్లెలి సంసారం చూసి పోతుంటాడు.

కాంతం అన్నగారితో లత పెళ్ళి విషయం కదిపింది. 'వీలయితే మా లతక్కూడా మీ అమ్మాయిలాగ అమెరికా సంబంధం చూడరాదా?' అంది. "దానికేముందే, ఈ రోజుల్లో ఏ పెళ్ళి చూసినా అమెరికా సంబంధాలే, కాకపోతే మన పిల్ల చదువు సంగతి ఆలోచించాలి." అన్నాడు కోటి. కాంతం "ఆc! ఏం చదువో - చచ్చీ చెడీ ఓ బోడి బియ్యే చదివాననిపించి యింట్లో కూర్చుంది. ఎంతసేపూ 'గుంపుడ్యాన్సులు' టీవీలో పొద్దస్తమానం చూస్తూ కూర్చోవడం తప్ప లేవదు! కాదు కాదు ! ముప్పొద్దులా భోజనానికి, మధ్యలో జంతికలు, చేగోడీలు గానుగాడించడానికి మాత్రం లేస్తుంది!" అంది. కోటి "అలా అయితే అమెరికా ఏమిటి, మన ఆంధ్రలోనే సంబంధం దొరకదు తెలుసా! ఇప్పుడు మొగేమిటి ఆడేమిటి కంప్యూటర్ లేందే పనేలేదు. మన రోజుల్లో పాట పద్యంతో పిల్లకి పెళ్ళికి ముందు హార్మోనియం నేర్పేవారు గుర్తుందా? తరువాత టైపు మిషన్లు వచ్చాయి. మరిప్పుడు కంప్యూటర్స్. కంప్యూటర్స్ నేర్చుకునే, కుర్రకారు అమెరికా వెళ్ళి లక్షలు గడిస్తున్నారు. అమెరికాలో ఉద్యోగం చెయ్యాలంటే హెచ్-1 వీసా అన్నది దొరకాలి. అది దొరకాలంటే కంప్యూటర్స్ చెయ్యాలి. మరందుకే వీధి వీధికీ కంప్యూటర్స్ యిన్‌స్టిట్యూట్లు వెలిశాయి. అమ్మాయీ కాంతం! నువ్వేం బెంగ పెట్టుకోక. మన పిల్లని కంప్యూటర్స్‌లో పెడదాం. మూడునెలల్లో ఓ సర్టిఫికేట్ యిస్తారు. ఈ లోపల బావగార్ని అమెరికా పెళ్ళికొడుకు వేట మొదలుపెట్టమందాం! నేను కూడా చూస్తాలే" అన్నాడు. ఈమాటలవుతూంటే సుబ్బారావు అక్కడకొచ్చాడు. "ఏం బావగారూ! చెల్లెలికేదో హిత బోధ చేస్తున్నట్లున్నారు!" అన్నాడు. కాంతం "అదేనండి మన లతకి ఏదైనా అమెరికా సంబంధాలు చూడరాదా అంటే, దాన్ని కంప్యూటర్స్‌లో చేర్పిస్తే కాని కుదరదంటున్నాడు అంది. సుబ్బారావు కోటితో "అవును బావా! ఎవర్నడిగినా కంప్యూటర్స్ లేందే సంబంధం చూడరట. అందులోనూ సీ ++ అని ఉందిట. దాంట్లో సర్టిఫికేటుంటే అమెరికా పెళ్ళికొడుకులు అడిగి మరీ చేసుకుంటున్నారుట. నీ ఆలోచనకూడా బాగుంది. మంచి రోజు చూచి అమ్మాయిని సీ ++ కోర్సులో పెడదామనుకుంటున్నాను అన్నాడు. దానికి కోటి "బావా ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టి పెద్ద యిన్‌స్టిట్యూట్ జోలికి పోక. వాళ్ళు అదను చూసి వేలకి వేలు గుంజుతున్నారు. ప్రతీ వీధి చివరలాగే, మీ వీధి చివర్న కూడా ఓ కంప్యూటర్ యిన్‌స్టిట్యూటు ఉందిగా. దాన్లో వాకబు చేసి, బేరమాడి లతని చేర్పించు" అన్నాడు. ఈప్రవచనం అయ్యాక కోటి వెళ్ళిపోయాడు.

మర్నాడు సుబ్బారావు వీధి చివరి కంప్యూటర్స్ యిన్‌స్టిట్యూట్‌కి వెళ్ళాడు. ఒంటి అంతస్తు మేడమీదికి ఒకే మనిషి ఎక్కగలిగే కర్రమెట్లు ఎక్కితే 'ఎ.యస్.జె. కంప్యూటర్స్' బోర్డు కనిపించింది. లోపలకి వెళ్ళి యజమానిని కలిసి తన కూతురు లతని కంప్యూటర్స్ కోర్సులో 'చేర్చుకుంటారా' అని అడిగాడు. యజమాని "తప్పకుండా మీ అమ్మాయిని చేర్చుకుంటాం. మా యిన్‌స్టిట్యూట్ పేరులోనే ఉంది రహస్యం. 'ఎ.యస్.జె.' అంటే అమెరికా ష్యూర్ జాబ్' అన్నాడు. సుబ్బారావు "తొందరలోనే మా అమ్మాయికి కంప్యూటర్స్ సర్టిఫికేట్ చవకలో యిప్పిస్తే సంతోషిస్తా" అన్నాడు. యజమాని "అయ్యా కంప్యూటర్స్ డిమాండు తమరు గుర్తించినట్లు లేదు. రోజుకి పన్నెండు బ్యాచ్‌లు పెడితే 24 గంటలు సరిపోవడంలేదు. అన్ని బ్యాచిల్లో సీట్లు నిండిపోగా తెల్లవారుఝామున రెండు నించి నాలుగు దాకా ఉన్న క్లాసులో మాత్రం ఖాళీ ఉంది. మరోమాట అసలు కంప్యూటర్స్ అంటే ఏమిటో దగ్గర నుంచి ప్రోగ్రామింగ్ లాంగ్వేజస్, ముఖ్యంగా సీ ++ ఏకధాటీగా మూడునెలల్లో నేర్పి, యిటు పెళ్ళివారిని సాటిస్‌ఫై చేయడానికీ అటు అమెరికా వెళితే సరిపోయే సర్టిఫికేటు కోర్సు స్పెషలుగా ఉంది. దానికి ఫీజు రు. 50,000, మరి మీ యిష్టం' అన్నాడు యజమాని. వినగానే సుబ్బారావుకి గుండెదడ వచ్చి కొంతసేపు నోటమాట రాలేదు. ఫీజు అరలక్ష అని వినగానే చెమటలు పోశాయి. కానీ లతని ఏమయినా అమెరికా పంపదలచి 'సరే యీ ఫీజు కూడా కట్నంలో ఒక భాగంగా భావిస్తే పోలే' అనుకుని లతని కోర్సులో ఎడ్మిట్ చేయడానికి ఒప్పుకున్నాడు. మరునాడు నగదు అరలక్ష ఫీజు కట్టి లతని కంప్యూటర్ కోర్సులో చేర్పించాడు.

కంప్యూటర్ కోర్సుకి డబ్బు కట్టగానే తన కూతురు అమెరికా వెళ్ళడానికి విమానం ఎక్కినట్లు సుబ్బారావు కలగన్నాడు. కాని యింట్లో ఎప్పుడూలేని చికాకులు ప్రారంభమయ్యాయి. తెల్లవారుఝామున రెండింటికి, వీధి చివర అయినా ఒంటరిగా లత నడిచి వెళ్ళేదెలా? అందువల్ల కాంతమ్మ తోడుగా

వెళ్ళి, క్లాసు అయేదాకా ఉండి, మళ్ళీ తోడుగా యింటికి నడిచి వచ్చేది. అర్ధరాత్రి చదువేమిటని లత గొడవ పెట్టినా, క్లాసు అయ్యాక టిఫిను ఎక్కించి నిద్రపోయి, మధ్యాహ్నం భోజనం వేళకి లేచేది. కాంతమ్మకి ఇంటిపని వంట పనితో నీరసం పట్టుకుంది. రాత్రి నిద్రలేక చికాకు, దానితో పని మనిషితోనే కాక సుబ్బారావుతో కూడా ప్రతీ దానికి పోట్లాట,. ఇది యిలా ఉండగా సుబ్బారావుకి దిగులు 'అమెరికా సంబంధాలు ఎలా వెతకడం' అని. ఆపద్బాంధవుడిలాగ కోటి గ్రామం నుంచి దిగాడు. కాఫీటిఫిన్లు అయ్యాక కోటి "ఏం బావా! మన లతని కంప్యూటర్స్‌లో పెట్టావుటకదా, మరి సంబంధాల మాటేమిటి?" అన్నాడు. సుబ్బారావు తలగోక్కుంటూ "ఈసారి నువ్వే చెప్పాలి లతని అమెరికా చేర్చే భారం నీదేనని యిదివరకే చెప్పాకదా!" అన్నాడు. కోటి "ఓ న్యూస్ పేపరూ, పత్రిక కొనకుండా గబ్బిలాయిల్లా బ్రతుకుతే వార్తలేం తెలుస్తాయి ? ఈ రోజు నుంచీ కనీసం రెండు న్యూస్ పేపర్లయినా తెప్పించు. వారానికొక మారైనా 'వరుడు కావలెను' కాలమ్స్ ఉంటాయి. అందులో నానా గోత్రభ్య జనాభా ఎడ్వర్‌టైజ్ చేస్తారు. అది స్టడీ చేసి సరిగ్గా మనక్కావలసిన సంబంధాలతో ఓ లిస్టు తయారు చేస్తే పెళ్ళివారితో సంప్రదింపులు మొదలు పెట్టవచ్చు" అన్నాడు. సుబ్బారావు ఆలోచనలో పడ్డాడు. "పేపరు కొనేవాళ్ళు వెర్రివాళ్ళు, కొనడం శుద్ధ దండుగ" అనే ఆలోచనతో జీవితం అంతా పక్కింటివారి పేపరు చదవడం అలవాటుకదా. ఇప్పుడు తను పేపరు కొనాల్సి వస్తోంది కదా! ఈ వ్యవహారం కొంచెం కష్టం" అనిపించినా సుబ్బారావు పేపరు కొన నిశ్చయించాడు. రెండు వారాల్లో మళ్ళీ వస్తాను అని కోటి గ్రామం వెళ్ళిపోయాడు.

సుబ్బారావు విధిగా రోజూ పేపరు కొని సాంతం చదివి "వరుడు కావలెను" లిస్టు తయారు చేశాడు. అందులో అమెరికా కాని వాడి సంబంధాలు కొట్టివేశాడు. అమెరికా పెళ్ళి సంబంధాల వివరాలు చదివితే సుబ్బారావుకి తల తిరిగింది. ప్రతీ హెచ్-1 వీసా పెళ్ళికొడుక్కీ MCA (మాస్టర్ కంప్యూటర్ అప్లికేషన్స్) చదివి కనీసం రెండేళ్ళు ఉద్యోగం చేసి ఉండాలి. అందరికీ "ఫెయిర్" అమ్మాయిలు కావాలి. కొందరికి "వయిట్"గా ఉండాలి. కొందరు "ఇన్నోసెంట్లీ డైవోర్సుడు" పెళ్లికొడుకులు. రంగు విషయం అంతగా పట్టించుకోలేదు కాని యింటి పనికూడా విధిగా తెలిసుండాలంటున్నారు. అందరు పెళ్ళివార్లు జాతకం, ఫొటో లేకపోతే సంప్రదించనవసరం లేదని రాస్తున్నారు. సుబ్బారావుకి బ్లడ్‌ప్రెషరు పెరిగి పాల్పిటేషన్లు రావడం జరిగింది. ఏం చెయ్యడం, ఎలా సంబంధం ప్రయత్నం చెయ్యడం అని అనుకుంటూంటే కోటి గ్రామం నుంచి వచ్చాడు.

సుబ్బారావు తను న్యూస్ పేపర్లనుండి తయారు చేసిన లిస్టు కోటికిచ్చాడు. కోటి లిస్టు సాంతం చదివి దీర్ఘంగా ఆలోచించి "బావా! ఈ లిస్టులోని సంబంధాలు చూస్తే మనం ఏ ఒక్కరికీ సరితూగలేమని భయం వేస్తోంది! కాని నువ్వు, కాంతమ్మ లత అమెరికా వెళ్ళకపోతే జీవితంలో ఏదో పోగొట్టుకున్నట్లు బెంగ పెట్టుకుంటారే! సరే ! చిక్కు సమస్యలొచ్చినప్పుడే బాగా ఆలోచించి తెలివిగా ప్రవర్తించాలి. వెయ్యి అబద్ధాలాడైనా ఒక పెళ్ళి చేయడంలో తప్పులేదంటారు కదా! మన పిల్ల ఎమ్.సి.ఎ చదివింది, అంతకు మించి సీ++లో స్పెషలు సర్టిఫికేటుండి వీధి చివర యిన్‌స్టిట్యూట్‌లో టీచ్ చేస్తోందంటాం. వీధి చివర యిన్‌స్టిట్యూట్ యజమానితో బేరమాడితే ఎన్ని రకాల సర్టిఫికేట్లు కావాల్సినా యిస్తాడు. జాతకానిదేముంది పెద్ద పేరున్న సిద్ధాంతికి డబ్బు పారేస్తే సాక్షాత్ శ్రీ మహాలక్ష్మీ దేవి జాతకమే లత జాతకం అని రాసిస్తాడు. సుబ్బారావ్! కాంతమ్మా! నే చెబుతున్నా చూడండి! ఒకసారి పెళ్ళయి అమెరికా వెళ్ళిపోతే అబ్బాయి అమ్మాయి అక్కడాయిక్కడా లొసుగులున్నా సదర్దుకుపోతారు. ఇహబోతే పెళ్ళికొడుకు తండ్రికి మనం పోసే కట్నం కానుకలతో మన లొసుగులు కనబడవు. అదీకాక ఆయన అమెరికా వెళ్ళి చూసేనా లేక లతా, మొగుడూ పదేళ్ళలోపున ఇండియా వచ్చేనా? "మనవాళ్ళు భోజనంలో జీడిపప్పు వాడేరా, వియ్యపురాలి సవితి చెల్లెలు తమ్ముడి అల్లుడికి 'మర్యాద' చేశారా! యిలాంటి విషయాలు తప్ప అసలు లొసుగులు తెలుసుకోరుకద! మీరిద్దరూ ఏం భయపడకండి. నేను టిక్కు పెట్టి యిస్తాను. ఆ సంబంధాలకి వారు అడిగినట్లు, నేను చెప్పినట్లు బయోడేటా ఫొటోతో సహ పంపు. పెళ్ళివారు పిల్లని చూస్తామంటే నన్ను పిలు." ఈ ప్రవచనం చెప్పి సుబ్బారావు తయారు చేసిన లిస్టు స్టడీ చేసి, ఒక్క సంబంధం మాత్రం టిక్కుపెట్టి, ముందుగా ఆ సంబంధానికి ప్రయత్నించమని చెప్పి కోటి వెళ్ళిపోయాడు.

శర్మగారు గత ఏడాది డిఫెన్స్ ఎకౌంట్స్‌లోంచి రిటయిర్ అయ్యాడు. ఇద్దరే మొగ సంతానం. పెద్దవాడు బ్యాంక్ పరీక్ష రాసి క్లర్కుగా చేరాడు. ఇంకో బ్యాంకు క్లర్కుతో (వావి, వరుస, శాఖా భేదం) అన్నీ చూసుకుని లవ్ చేసి పెళ్ళి చేసుకున్నాడు. శర్మగారికి కట్నం దొరకలేదు సరికదా తన పెద్దరికం కొడుకు పట్టించుకోకపోవడంతో ఆయన అహం దెబ్బతింది. రెండో కొడుక్కి తన ప్రమేయంతో పెళ్ళి జరగాలని ప్రతిజ్ఞ చేశాడు. రెండో కొడుకు శ్రీనివాసరావు. ముద్దు పేరు శ్రీను. మంచి అందగాడు. మొదట్లో క్రికెట్ పిచ్చి. తరువాత 'సినిమాల్లో చేరతా' అని ఆకతాయిగా తిరిగి, తండ్రి పోరుపడలేక మొత్తానికి బి.కాం. అయ్యిందనిపించాడు. 'చిన్న ఉద్యోగాలు చెయ్యను డబ్బు యిస్తే బిజినెస్ చేస్తా'నని మారాం చేస్తూంటే శర్మగారన్నారు. "ఓరి వాజమ్మా! ఇక్కడ వెర్రి బిజినెస్సులు చేసి చేతులు కాల్చుకోడం దేనికి? ఓ సర్టిఫికెటు 'కంప్యూటర్స్'లో చేస్తే నీకు అమెరికాలో ఉద్యోగం చేసే యోగం పడుతుంది." శర్మగారు ఇలా పోరగా శ్రీను వాళ్ళ వీధి చివర యిన్‌స్టిట్యూట్‌లో ఒక 'కంప్యూటర్స్' సర్టిఫికెట్ తీసుకున్నాడు. శర్మగారు అతి డబ్బు నిక్కచ్చి మనిషి. అయినా శ్రీను ఉద్యోగ విషయంలో ఖర్చు పెట్ట జంకలేదు. ఏడాది క్రితం 'ఇండియా అమెరికా ఉద్ధరణ కంప్యూటర్స్' సంస్థ అమెరికాలో ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ అవుతూంటే, అందులో ఏజంట్‌కి లక్ష రూపాయలు చదివించి, హెచ్-1 వీసా రాబట్టి, శ్రీనుని విమానం ఎక్కించాడు. శర్మగారికర్థమవలేదు కాని శ్రీను రాసిన ఉత్తరం ప్రకారం అతన్ని 'వైటూకే' పని మీద వారం రోజులకొకమారు అమెరికాలో ఒక్కొక్క చోటికి పంపుతున్నారు. మధ్యలో పనిలేకపోతే ఆఫీసుల బయట బెంచి మీద కూర్చోమంటున్నారు.

శర్మగారు యిప్పుడు శ్రీను పెళ్ళి చేద్దామన్న కోరికతో ఉన్నాడు. చుట్టాలు పక్కాలు సంబంధాలు చూపితే పెదవి విరిచి మా అబ్బాయికి బ్రహ్మాండమైన సంబంధం కుదురుస్తా అని పేపర్లో ఎడ్వర్‌టైజ్‌మెంట్ యిచ్చాడు. పార్కులో ఎవరో చెప్పగా విని, పెళ్ళికూతురు ఎమ్.సి.ఎ. చేసి రెండేళ్ళ ఎక్స్‌పీరియన్స్ ఉండి చూడచక్కగా ఉండాలని రాశాడు. శర్మగారికి విపరీతమైన జాతకం పిచ్చి. అందువల్ల ఫొటోతో జాతకం కూడా పంపకపోతే సంప్రదించబడదు. అని కూడా రాశాడు. పది రోజుల తరువాత ఇరవైకి పైగా పెళ్ళి సంబంధాలు ఫొటోలతో సహ వచ్చాయి. ఆడపిల్లల ఫొటోలైనా చూడకుండా ముందుగా ప్రతీ సంబంధం అప్లికేషను నుండీ జాతకాలు విడదీసి జతచేశాడు. దరిదాపు ఇరవై జాతకాలు ఉన్నాయి. శ్రీను పెళ్ళికి ముందు జాతకం ప్రధానం కనుక, వీధి చివరి జ్యోతిష్కుడిని కాదని ఊళ్ళో పెద్ద జ్యోతిష్కుడి దగ్గరకు వెళ్ళి తను తెచ్చిన యిరవై జాతకాలలో ఏది బెస్టో చూపమని అడిగాడు. జాతక మొక్కటికి రూ.50/- చొప్పున తీసుకుని వెయ్యి రూపాయలు డ్రాలోకి తోసి సిద్ధాంతిగారు వారం తరవాత శర్మగార్మి రమ్మన్నారు. వారం తరువాత శర్మగారు వెళితే 'యిరవై జాతకాలలో ఒకే జాతకం గొప్పది, అది సాక్షాత్ మహాలక్ష్మి జాతకం వలె ఉంది, దానికే తన ఓటు' అని చెప్పాడు. ఆ జాతకం మన సుబ్బారావుగారమ్మాయి లతది. శ్రీను శలవలో రావడానికి నెల గడువుందనగా శర్మగారు ఉత్తరం రాశారు. "ఎమ్.సి.ఎ. చదివి ఎక్స్‌పీరియన్స్‌తో ఉన్న ఒక మహాలక్ష్మి పెళ్ళి కూతురు. నీకు తోడు. ఉద్యోగం కూడా చేస్తుంది. నేనూ, మీ అమ్మ పిల్లని చూస్తాము. నిశ్చయం అవవచ్చు. నీవు వచ్చి 'సరే' అనడం తరువాయి పెళ్ళి చేస్తాము' అని. ఇంకొక ఉత్తరం సుబ్బారావు పేర రాశాడు. 'శ్రీను నెలలోగా రాగలడని. ముందు మాకు, తరువాత శ్రీనుకి నచ్చితే 'మిగతా విషయాలు' మాట్లాడవచ్చు' అని.

శర్మగారి ఉత్తరం అందగానే సుబ్బారావు కోటిని గ్రామం నుండి పిలిపించాడు. శర్మగారి ఉత్తరాన్ని కోటికి చూపించాడు. కోటి ఆలోచిస్తుండగా సుబ్బారావు "బావా! లత కోర్సు యింకా 15 రోజులు బాకీ ఉంది. ఏం

నేర్చుకున్నావని అడిగితే, అంతా అయోమయంగా ఉంది. మరి పెళ్లివారు యిరుకు ప్రశ్నలడిగితే లత ఏం చెబుతుందోయేమో, ఏం చేసేది?" కోటి ఆలోచనలోంచి తేరుకుని అన్నాడు "బావా! కాంతం! మీరిద్దరూ ఊరికే బెంబేలు పడకండి. ప్రస్తుతానికి పెళ్ళి కొడుకు తల్లిదండ్రులు కదా వచ్చేది. పెళ్ళికొడుకు వచ్చినా బెంగలేదు. నేను లతతో మాట్లాడతాను. అంతా సవ్యంగా లాభంగా జరుగుతుంది." "మరోమాట ఆలూ లేదూ చూలూ లేదు పెళ్ళికొడుకు తండ్రి 'మిగతా విషయాలు' అంటున్నాడు. దీన్ని బట్టి తేలిందేమిటంటే బాగా కట్నం లాగే లాగున్నాడు. యిదీ ఒకందుకు మంచిదే. లత చదువుకు గురించి మనం చెప్పే అబద్ధాలకి పెద్ద కట్నం విరుగుడు! 'మిగతా విషయాలు' మాటల్లో తెలుస్తుందిగా వాళ్ళ లెవెలు. దాన్నిబట్టి మనం ఆఫరు చేద్దాం. కట్నం లక్షరూపాయలు. బట్టలు వాళ్ళకీ మరి వాళ్ళు చెప్పే చుట్టాలు స్నేహితులకి కాక పెళ్ళి ఘనంగా చెయ్యవలసి ఉంటుంది." ఈ విధంగా కోటి సుబ్బారావు కాంతమ్మలకు పెళ్ళి వారితో మాట్లాడవలసిన విషయాలు జనరల్ స్ట్రాటజీ చర్చించి తరువాత వేరే లతని పిలిచి అన్నాడు. "లతా! జాగ్రత్తగా విని నేను చెప్పినట్టు నడుచుకుంటే ఈ పెళ్ళి కుదిరి నీవు అమెరికా వెళతావు. పెళ్ళి వారితో నీవు ఎమ్.సి.ఎ చదివి సీ++ టీచ్ చేస్తున్నావని చెబుతున్నాం. అందుచేత పెళ్ళికొడుకు తల్లిదండ్రులుకాని, పెళ్ళికొడుకు గాని ఈ విషయాలు కదిపితే నోరు విప్పక, చిన్న చిరునవ్వుతో పైకి చూడు. మిగతావి మేం చూసుకుంటాం" అన్నాడు. లత "తప్పకుండా అలాగే చేస్తాన"ని అంది.

మంచి రోజు చూసుకుని శర్మగారు, భార్య పెళ్ళికూతుర్ని చూడడానికి సుబ్బారావుగారింటికొచ్చారు. సుబ్బారావు తన భార్య కాంతమ్మని, కోటిని, పరిచయం చేశాడు. వాళ్ళ వాళ్ళ ఊర్లు, స్కూళ్ళు, కాలేజీలు, ఉద్యోగాలు పాలిటిక్స్ - చేగోడీలు, కరకజ్జం మిఠాయి మొదలైనవి తిని కాఫీలు తాగుతూ మాట్లాడుకున్నారు. కబుర్లయ్యాక లతని పెళ్ళివారికి చూపించారు. తన పేరు 'లత' అని మాత్రం చెప్పి చిరునవ్వుతో కూర్చుంది. కాస్సేపయ్యాక శర్మగారు భార్య సుముఖంగా ఉండడం చూసి, లతని యింటిలోపలకి పంపి కోటి "బావా! పెళ్ళివారికి తొందరేమో మరి 'మిగతా విషయాలు' మాట్లాడుకుందామా?" అన్నాడు. సుబ్బారావు శర్మగారి వంక చూడగా, ఆయన "ఈ రోజుల్లో పిల్లల్ని పెద్ద చదువులకి పంపడమంటే మాటలా లక్ష రూపాయలు తక్కువే అని అనాలి. పైగా అమెరికా ఉద్యోగం వస్తే దాని ఖర్చులు వేరే. మీరు కూడా అమ్మాయికి పెద్ద చదువు చెప్పించారు కదా! మీకు నేను చెప్పేదేమిటి?' అన్నారు. ఇది అదనుగా కోటి అందుకుని "శర్మగారూ! మా బావ మీలాంటి సాంప్రదాయ కుటుంబం గురించే వెతుకుతున్నాడు. వారికీ బాగుంది. మీకూ లక్ష్మీదేవి లాంటి కోడలు వస్తుంది. కట్నం లక్ష, బట్టలు, మీరు యివ్వమన్న లాంఛనాలు, పెళ్ళి బాగా చెయ్యడం కాకుండా లతకి అమెరికాకి ఎయిర్ టికెట్ కూడా యిస్తాడు. మరి మీ యిష్టం. అబ్బాయి యిష్టం" అన్నాడు. ఇది విన్నాక శర్మగారి ముఖంలో ఆనందం కనిపించింది. "మా శ్రీను ఏమైనా చాలా అదృష్టవంతుడు. చదువుకున్న పిల్ల, మంచి జాతకం, మంచి కట్నంతో వస్తోంది." అని మనస్సులో అనుకుని "శ్రీను రాగానే కబురు చేస్తాను. అబ్బాయి వచ్చాక నిర్ణయం తీసుకుంటాం. కుదిరేటట్లు అయితే పెళ్ళి పదిరోజుల్లో చెయ్యవలసి ఉంటుంది." అని సుబ్బారావుతో చెప్పి వెళ్ళిపోయారు.

శ్రీను అమెరికా నుంచి వచ్చాడు. ఎందుకో అంత ఉత్సాహంగా ఉన్నట్టు శర్మగారికి, భార్యకి అనిపించలేదు. శర్మగారు రెండు రోజులు ఆగి "సంగతేమిట"ని అడిగారు. శ్రీను శర్మగారితో "అమెరికా ఉద్యోగాలు, ఏజంట్లు అంతా మోసం నాన్నా! ఈ మధ్య అమెరికా ఎకానమీ వృద్ధి చెందడం మూలంగా ఉద్యోగాలు చాలానే ఉన్నాయి. 'వైటూకే' కాకుండా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో చాలా ఉద్యోగాలకి మనుషులు కావాలి. ఆ దేశస్తులకివ్వవలసిన జీతంలో సగం కంటే తక్కువకి ఆసియా నుంచి ముఖ్యంగా మన దేశం నుంచి తీసుకొస్తున్నారు. నాలాగే అమెరికాయే స్వర్గం అని ఎంతిచ్చినా ఎగిరిగంతేసి వెళుతున్నారు. కన్సల్‌టెంట్లు అని పేరు పెట్టి, ఊరూరా నెల, రెండు నెలలు తిప్పి డబ్బులో సగం ఏజంట్లు మింగుతున్నారు. ఒక పనికి రెండవ పనికీ మధ్యలో రెండు వారాలు కాని నెలకానీ ఖాళీగా ఉంటే కరువు భత్యంలాంటిదిచ్చి బెంచీమీద కూర్చోబెడుతున్నారు ! ఇప్పుడు నేనొచ్చినది ఆ 'బెంచి టైము'లోనే! అసలు చదువు, ఎక్స్‌పీరియన్సు లేని నేను లాభం పొందుతున్నాగాని, పెద్ద డిగ్రీలున్న వాళ్ళు కొద్ది ఎక్స్‌పీరియన్సు రాగానే మంచి ఉద్యోగాలు వెతుక్కుని గ్రీన్‌కార్డు వేటలో పోతున్నా"రనిచెప్పాడు. శ్రీను చెప్పిన సంగతి పూర్తిగా అర్ధమవకపోయినా అర్ధమయినట్లు నటించి, మాట మార్చి, శర్మగారు శ్రీనుతో "బాబూ శ్రీను! అంతా సవ్యంగా ఉంటుంది. మేమొక మంచి సంబంధం నీ గురించి చూచాము. పిల్ల బాగుంది. నీకు కూడా నచ్చుతుందనే అనుకుంటున్నాము. ఎమ్.సి.ఎ. చేసి రెండేళ్ళుగా సీ++ నేర్పుతూ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేస్తోంది. సాంప్రదాయమైన కుటుంబం. దిగ్విజయమైన జాతకం! నువ్వా పిల్లని చూస్తే నీకూ నచ్చుతుందని అనుకుంటున్నాము. ఇంకొక విషయం. నిన్న పార్కులో వాకింగ్‌కి వెళితే ఒకాయన అన్నాడు. హెచ్-1 వీసాలో ఉండగానే పెళ్ళి చేసుకుని భార్యని అమెరికా సులభంగా తీసుకు వెళ్ళవచ్చుట. గ్రీన్ కార్డుంటే ఏళ్ళతరబడి భార్యని ఇక్కడ ఉంచవలసి వస్తుందిట. మామాట విని ఈ సంబంధం చేసుకుని భార్యతో అమెరికా వెళ్ళు!" అన్నారు.

పెళ్ళి చూపులకు తాము వస్తామన్న రోజుకు శర్మగారు, భార్య శ్రీను, సుబ్బారావుగారింటికి చేరారు. సుబ్బారావుగారి పెద్ద కొడుకు, కోడలు, రెండో అమ్మాయి, అల్లుడు, కోటి, ఆయన భార్య వచ్చారు. ఇంటికి పెళ్ళికళ వచ్చింది. అందరూ హడావుడిగా పెళ్ళి వారిని ఆహ్వానించి, కబుర్లలో పడ్డారు. ఒక్క లత గుండెల్లో మాత్రం రైళ్ళు పరుగెడుతున్నాయి. అంతకుముందురోజే ఇన్‌స్టిట్యూట్‌లో కోర్సు అయ్యింది. 'తాను నేర్చుకున్నది కంప్యూటర్ అంటే ఏమిటి, ఎలా, ఎందుకు ఉపయోగిస్తారు అన్నది. నాన్నేమో తను ఎమ్.సి.ఎ. చేసి సీ++ టీచ్ చేస్తోందని అబద్ధాలు చెప్పారు. అమ్మో పొరబాటున సబ్జక్టులో ఏదైనా ప్రశ్న వేస్తే ఏంగాను? సరే కోటి మామయ్య చెప్పినట్లు చిరునవ్వే ప్రతిదానికి జవాబు. తనువాతేం జరుగుతుందో చూద్దాం" అని లత మనస్సులో అనుకుంది. గత మూడు మాసాలుగా తిండి తగ్గించి, ఎప్పుడో చిన్నప్పుడు మానేసిన కూచిపూడి డాన్స్ స్టెప్పులతో, కొంత ఎక్సర్‌సైజ్ చేయడంతో, బుస బుస తగ్గి, చూడ్డానికి బాగుంది. కాంతమ్మ లతని తీసుకు వచ్చి శ్రీనుకు ఎదురుగా కూర్చోబెట్టింది. శర్మగారికీ, భార్యకీ లత ముందే నచ్చి ఉండడం వల్ల సుబ్బారావుతో "ఈ రోజుల్లో పెళ్ళికొడుకూ పెళ్ళికూతురూ మాట్లాడుకుని నచ్చుతే వారే చెప్పాలి కదా! మనం కాస్సేపు వాళ్ళనొదిలేస్తే బాగుంటుంది" కాంతమ్మ లతని శ్రీనుని పక్కగదిలోకి పంపించింది.

శ్రీనుకి, చూడగానే లత నచ్చింది. కాని మాట్లాడుదామంటే మనస్సులో ఏదో కెలుకుతోంది. "ఎమ్.సి.ఎ చేసి సీ++ ఇన్‌స్టిట్యూట్‌లో నేర్పిస్తున్న ఈ అమ్మాయికి కేవలం బి.కాం చదివి ఓ బోడి సర్టిఫికేట్ కోర్సు మాత్రం చేసి, ఏజంటు ధర్మమా అని అమెరికా వెళ్ళి వైటుకే ప్రాబ్లమ్‌లో పనిచేస్తున్న తను తగునా? సబ్జక్టు గురించి ఏం మాట్లాడితే ఏం తప్పులొస్తాయో. చదువుకుంది. చూడ్డానికి బాగుంది. మిగతావన్నీ నాన్న చూచాడు కదా!" అనుకుని శ్రీను "హలో" అని మాత్రం అన్నాడు. దానికి లత మామయ్య నూరి పోసింది గుర్తు తెచ్చుకుని శ్రీనుకేసి చూసి చిరునవ్వు నవ్వింది. 'హమ్మయ్య! ఈ అమ్మాయికి నేను నచ్చినట్లుంది! నా విషయం గుచ్చి గుచ్చి అడగకుండా ఉంటే బాగుండును' అనుకుని శ్రీను "మీకేమయినా నాగురించి డీటైల్స్ అడగాలనుకుంటే అడగండి" అన్నాడు. లత దానికి చిరునవ్వే జవాబుగా సూచించింది. కొద్ది సేపు ఒకరినొకరు చూసుకుంటూ మాటలు లేకుండా చిరునవ్వులతో ఉన్నారు. కొంతసేపటికి శ్రీను లతతో "మీలో నాకు నచ్చింది మీ చిరునవ్వు" అని లేచి అందరూ ఉన్న రూమ్‌కి వెళ్ళాడు. లత "హమ్మయ్య దొరికిపోలేదు" అనుకుని లోపలకి వెళ్ళిపోయింది. పెళ్ళివారు సుముఖంగా తమ బసకి వెళ్ళిపోయారు.

(మిగతా 13వ పేజీలో)

# ఉగాది కానుక

- చల్లా సత్యవతి, Matawan, NJ

గోపాలరావుగారు పెరట్లో అరటిమొక్కలకు నీళ్ళు పెడుతూ ప్రక్కనున్న పూలమొక్కలను, లేత ఆకులతో చిగుళ్ళతో అందంగా తలలూపుతున్న క్రోటను మొక్కలను సంబరంగా చూస్తున్నారు. లేత పసుపురంగుతో నిండుగావున్న అమృతపాణి అరటిగెల ఆయనకెంతో తృప్తినిచ్చింది. ప్రతిరోజు రెండుమూడుగంటలు తోటలోనే గడిపేవారు. తాను పెంచే మొక్కలు తన బిడ్డలతో సమానం అంటూంటారు.

కమలమ్మగారు బాగా పండిన టొమేటోలు, పచ్చిమిరపకాయలు బుట్టనిండుగా కోసి వంటింట్లో పెట్టి తమ కార్యక్రమంలోకి దిగారు. వారి చిన్నకూతురు సుమిత్రకు మల్లెపూలంటే ప్రాణం. మల్లెపాదలను శుభ్రంచేసి, ఎరువు, నీరు అందిస్తున్నది. వేసవిలో తమతోటలోని మల్లెపూలన్నీ స్నేహితులు తాను కోసుకుని పెద్దపెద్ద మాలలుకట్టి అలంకరించుకుంటారు. ప్రతిసాయంకాలం వారు ముగ్గురూ కాసేపు తోటపని చేసి బావిలోని చన్నీటితో స్నానాలు చేసి విశ్రాంతిగా పేపరు పుచ్చుకుంటారు.

మధ్యహాల్లోకి రాగానే సుమిత్రకు పోస్టుమాన్ ఒక రంగుల కవరునందించాడు. ఆమె ముఖం వికసించింది. కాగితాలు బైటకుతీసి గబగబా ముఖ్యవిషయాలు చదివేసి లోపలికి పరుగెత్తి 'అమ్మా నాన్నా, అక్కాబావగారు రెండువారాలలో ఇండియా వస్తున్నారు. టిక్కెట్లు రిజర్వేషన్లయ్యాయట" అంటూ తల్లిచేతిలో పెట్టింది. ముగ్గురూ నవ్వుముఖాలతో ఉత్తరాన్ని రెండుమూడు సార్లు చదువుకున్నారు. ''అయితే ఈ ప్రమాధినామ సంవత్సరం మనకు ప్రత్యేకమైనది" అంటూ కమలమ్మగారు అప్పటికప్పుడే వాళ్ళరాకను ఊహించుకుని, ఏర్పాట్లను గూర్చి ప్లానులు కూడా వేసుకుంటున్నారు. ''పెళ్ళయిన తర్వాత మనకూతురు అల్లుడు మొదటిసారిగా మనింటికి రావడం, అందులోనూ ఉగాది పండుగ కలసిరావడం చాలా బాగుంది. విద్యావంతుడు బుద్ధిమంతుడైన శ్రీ ధర్ ఏమాత్రం కట్నకానుకలకాశించక, మన సుశీలను కోరి పెళ్ళిచేసుకోవడం, అతిప్రేమగా చూసుకోవడం నిజంగా మన అదృష్టం. వాళ్ళిద్దరూ మనదేశంలోవున్న ఆ మూడువారాలు మనకు ఎంతో విలువైనవి. అందరం కలిసి ఏవైన క్రొత్తప్రదేశాలు చూసివద్దాము. ఘనమైనకానుకలిచ్చి వాళ్ళను సంతోషం పెట్టడంకూడా తలిదండ్రులుగా మన ధర్మం, ఆనందం కూడాను" అంటూ ఉత్సాహంగా చెప్పుకుపోతున్న భార్యమాటలకు రావుగారు చిరునవ్వుతోనే తనసమ్మతిని తెలియజేశారు. కానీ వెంటనే అంత పెద్దమొత్తం ఏవిధంగా సమకూర్చాలి అనే ఆలోచనలో పడ్డారు. అయినా భార్యను నిరుత్సాహపరచడం ఆయనకిష్టం వుండదు. ''ఈ ఖర్చులకు పాతికవేలైనా అవసరమనుకుంటాను. ప్రస్తుతం మన దగ్గరలేకపోయినా, మా తమ్ముణ్ణి అడుగుతే తప్పక సర్దుతాడు" అంటూ భార్యకు ధైర్యం చెప్పారు.

గోపాలరావుగారు ఒక ప్రైవేటుసంస్థలో దాదాపు ముప్పైసంవత్సరాలు పనిచేసి, క్రిందటి సంవత్సరం రిటైరు అయ్యారు. రిటైర్మెంటు తర్వాత కూడా ధనార్జనకోసం పెద్దవయస్కులు కష్టపడడం ఆయన అభిమతంకాదు. తన అభిరుచిమేరకు మంచి పుస్తకాలు చదవడం, స్నేహితులతో, భార్యాబిడ్డలతో గడపడం వారికి తృప్తినిస్తుంది.

కమలమ్మగారు భర్తను అర్థంచేసుకుని, అన్నివిధాలా భర్తకు సహకరిస్తారు. ఆమె ఒక కాన్వెంటు స్కూల్లో టీచరుగావుంటూ, ఆర్థికంగా కొంతబాధ్యత వహిస్తున్నారు. వారిద్దరు తమ కష్టార్జితంతో పట్నంలో మూడు గదుల ముచ్చటైన డాబాయిల్లు, అందమైన చిన్నతోట అమర్చుకోగలిగారు. వారిది ఆడంబరాలులేని చక్కటి మధ్యతరగతి కుటుంబం. వారిద్దరు కుమార్తెలు సుశీల సుమిత్రలు ఆకర్షణీయంగా చదువుసంధ్యలలో చురుగ్గావుండి అందరి అభిమానాన్నీ పొందారు. తల్లిదండ్రుల ప్రేమాభిమానాలతోపాటు వారికి మంచి క్రమశిక్షణ కూడా లభించింది. సుశీల చదువంతా మెరిట్ స్కాలర్‌షిప్‌తోనే జరిగింది. బియస్సీ పూర్తిచేసి, తనకిష్టమైన ఇంగ్లీషుసాహిత్యంలో కృషి చేస్తున్నది.

గోపాలరావుగారి కంపెనీ మేనేజరు సహృదయులు. ఇరుకుటుంబాలవారికి సదభిప్రాయాలు, స్నేహభావాలు ఉన్నాయి. మేనేజరు రంగనాధంగారి కుమారుడు శ్రీ ధర్ రెండు సంవత్సరాలుగా అమెరికాలో కంప్యూటరు ఇంజనీరుగా స్థిరపడ్డాడు. అతడు సుశీల అందచందాలకు, వ్యక్తిత్వానికి మెచ్చి పెద్దల అనుమతితో వివాహం చేసుకొన్నాడు. మరుసటి సంవత్సరం సుశీల భర్తవద్దకు వెళ్ళి తనకున్న డిగ్రీకి మెరుగులు దిద్దుకునేందుకు కాలేజీకి వెళ్ళి కొన్ని కోర్సులు తీసుకొన్నది. క్రొత్తలో తల్లిదండ్రులను పుట్టిపెరిగిన ఊరును విడిచి రావడంవలన కొంత దిగులుచెందినా భర్త అనురాగంతో సర్దుకుని అక్కడి జీవితానికి అలవాటుపడింది. కాలేజీ, ఇంటిపనులతో ఆమెకు ఎక్కువగా ఆలోచించే సమయంకూడా లేదనవచ్చును. ఆమె మనసును గ్రహించి భర్త పరిస్థితులను సర్దుబాటుచేసుకొని ఇండియా ప్రయాణానికి ఏర్పాట్లుచేయడంతో సుశీల ఆనందానికి అవధుల్లేవు.

సుశీల నిదానంగా ప్రవహించేనదిలాగా సుమిత్ర గలగలమని పరుగులు తీసే సెలయేరులాగా వుంటారు. వారిల్లు సుమిత్ర మిత్రబృందంతో ఎప్పుడూ సందడిగా వుంటుంది.

అనుకున్నరోజు రానే వచ్చింది. రావుగారి కుటుంబం, కొద్దిమంది బంధుమిత్రులతో అమెరికానుండి వస్తున్న దంపతులకు పూలదండలతో స్వాగతం పలికి సంతోషంగా ఇల్లు జేరారు. కూతురు అల్లుడు మునుపటికన్నా ఆరోగ్యంగా, ఆనందంగా వుండడం గ్రహించిన తల్లిదండ్రులు తృప్తిపడ్డారు.

మరునాడు సుమిత్ర, ఆమెస్నేహితులు అమెరికావిశేషాలు వినడానికి ఉత్సుకతతో హాలులో సమావేశమయ్యారు. న్యూయార్కు సిటీలోని ఆకాశహర్మ్యాలను వాటిల్లోకూడా అతి ఎత్తైన ఎంపైర్‌స్టేట్ బిల్డింగు, వర్ల్డ్ ట్రేడ్‌సెంటర్‌లను గురించి శ్రీ ధర్ వర్ణించగా అంతా ఆశ్చర్యంగా విన్నారు. వాషింగ్టనులోని ప్రెసిడెంటుగారి భవనం, దాని చుట్టూ క్రమబద్ధంగా పెంచబడిన పూలతోటలు, ముఖ్యంగా క్రిస్ట్‌మస్ రోజులలో అలంకరణలు, చూడదగినవి. దేశంలోని యాభై రాష్ట్రాలూ తమ తమ ప్రత్యేకతలతోను, దీపాలంకరణతోనూ చూసేవారికి కన్నులపండుగ చేస్తాయి. అపారవిజ్ఞానాన్ని వెదజల్లే స్మిత్సోనియన్ మ్యూజియంలను గురించి చెపుతూంటే, సుమిత్ర స్నేహితులు మధ్యమధ్యలో ప్రశ్నలు వేస్తూ సందేహాలను తీర్చుకున్నారు. అదేగాక పిట్స్‌బర్గ్‌లోని వేంకటేశ్వరాలయం రమణీయంగా ఉంటుందని, అర్చనలు, కల్యాణాలు చాలా వైభవంగా జరుగుతాయనీ శ్రీ ధర్ చెప్పగా రావుదంపతులు, మిగతావారు మన భారతీయసంస్కృతి అక్కడ వృద్ధిచెందుతున్నందుకు సంతోషం వెలిబుచ్చారు.

అందరూ ఎదురుచూస్తున్న ఉగాదిపండుగ రానేవచ్చింది. అక్కచెల్లెళ్ళిద్దరూ ముందురోజునే ఇంటికి పచ్చతోరణాలు కట్టి అలంకరించారు.

శ్రీ ధర్ పెరట్లో వున్న పెద్దవేపచెట్టుకు చక్కగా పూసిన వేపపూవును కోయడానికి ప్రయత్నిస్తున్నాడు. సుస్మిత పకపకానవ్వుతూ బావగార్కి యిలాంటి పనులు అలవాటులేదుకదా. ప్రక్కింటి వాసుచేత కోయిస్తాను అన్న మాటలువిన్నా పట్టువదలని విక్రమార్కునిలాగా చాలా కష్టపడి వేపపూవు సంపాదించి మరదలి మెప్పుపొందాడు. అంతా పండుగనాడు ఉదయాన్నేలేచి, నూతనవస్త్రాలు ధరించి, దైవప్రార్థన చేసుకొన్నారు. కమలమ్మగారు పూజ, నైవేద్యం ముగించి అందరికీ చిన్నచిన్నగిన్నెలతో ఉగాది పచ్చడినందించారు. ఈ సారి ఉగాది పచ్చడి చాలా తీయగావుంది. అల్లుణ్ణి, కూతుర్ని చూసిన సంబరంలో మీ అమ్మ బెల్లం ఎక్కువగా వేసినట్టుంది. ఈ ప్రమాధినామ సంవత్సరం మనకందరికీ అతిమధురంగానే వుంటుంది అన్న తండ్రి ఛలోక్తికి సుశీల ఇదంతా అల్లుడి మహిమ అంటూ నవ్వింది. ఈ ఉగాది పచ్చడిలో అన్ని రుచులు వున్నట్లుగానే మన జీవితాలలో కూడ కష్టసుఖాలు, లాభనష్టాలు, రాగద్వేషాలు వుంటాయి. వాటిని ఓర్పుతో భరిస్తూనే ఆనందంగావుండాలి అనే సూచన మన ఆచారంలో యిమిడివున్నది అన్న కమలమ్మ మాటలు అంతా శ్రద్ధగా బుద్ధిమంతులలాగా విన్నారు.

ఈ పండుగకు రావుగారు తన తమ్మునికుటుంబాన్ని, శ్రీ ధర్ తల్లిదండ్రులను ఆహ్వానించారు. మధ్యాహ్నం విందుభోజనాలుచేసి, అందరూ కాసేపు విశ్రాంతి తీసుకొని లోకాభిరామాయణంలో పడ్డారు. రావుదంపతులు బంధువులందర్నీ నూతనవస్త్రాలతో సన్మానించారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. తరువాత చిన్న ముఖమల్ పెట్టెలోని ధగధగమెరిసే వజ్రాలవుంగరం అల్లునికందివ్వబోయిన మామాగారిని శ్రీ ధర్ చిరునవ్వుతో వారించి ''అమూల్యకానుకను పెళ్ళినాడే మీరు నాకిచ్చారు'' అని సుశీలవైపు చూడగా అమె సిగ్గుగా నవ్వింది. ''తరువాతకూడా ప్రేమాభిమానాలతో అనేక బహుమతులునుకూడా నేను తీసుకొన్నాను. ఇకముందు ఖరీదైన బహుమతులు నేను తీసుకోవడం భావ్యంకాదు. ఈ ఉంగరం త్వరలో రాబోయే చిన్నల్లుడుగారికి, అంటే మా తమ్ముడికి పెళ్లికానుకగా ఇవ్వమని నా కోరిక'' అనగానే అంతా తెల్లబోయిచూడడం, ఎప్పుడూలేనిది సుస్మిత సిగ్గుపడడం ఒకేసారి జరిగాయి.

శ్రీ ధర్ తన పెట్టెనుండి ఒక పెద్దకవరు తెచ్చి మామగారికి అందిస్తూ, ''ఈసారి కానుక యివ్వడం మావంతు. ఇందులో మూడు ఏర్ టిక్కెట్లున్నాయి. మీరు ముగ్గురూ త్వరలో మా క్రొత్తయింటికి వచ్చి, మాతో కొన్నాళ్ళు సంతోషంగా గడపాలని మా యిద్దరికోరిక. మీరు నామాట కాదనరనే ధైర్యంతో ఈ ఏర్పాటు చేశాను''. అతని మాటలకు అందరూ ఆశ్చర్యానందాలలో మునిగిపోయారు. ముందుగా సుస్మితే తేరుకొని చప్పట్లుకొట్టగా అంతా ఆమెతోకలిశారు. ఆలస్యం చేయకుండా ఈవార్తను స్నేహితులతో చెప్పడానికి పరుగుతీసిన సుస్మితను చూసి అంతా ఒక్కసారిగా నవ్వారు. వారి ఆనందంలో మనంకూడా పాలుపంచుకుందామా అంతాకాదు. అందరికీ శ్రీ ధర్‌వంటి అల్లుణ్ణి ప్రసాదించమని మన ''ఉగాదిలక్ష్మి''ని కోరుకుందాము. సర్వేజనాఃసుఖినోభవంతు!!!!!!!!!!!!!

## వినాయకుని ప్రార్థిస్తూ.......

మంగళమూర్తి గజాననా - మముదయ గనవా గజాననా
పార్వతి తనయా గజాననా - పాపవినాశ గజాననా
వక్రతుండ గజాననా - వరముల నొసగే గజాననా
మూషిక వాహన గజాననా, మోదక హస్తా గజాననా
గజాననా ........ గజాననా ............ ॥మంగళ॥

## సీ .... 11 వ పేజీ తరువాయి

మరునాడు శర్మగారు సుబ్బారావుగారింటికి వచ్చి సంబంధం కుదిరిందని చెప్పాడు. సుబ్బారావు, కాంతమ్మ ఆనందంతో ఉప్పొంగిపోయారు. కాంతమ్మ లోపలికి వెళ్ళి లతతో ఈ మాట చెప్పింది. లతకి ఆనందంగానే ఉంది కాని తన "కంప్యూటర్స్" పరిజ్ఞానం కాలిలో ముల్లులా గుచ్చుతోంది. శర్మగారు సుబ్బారావుతో "బావగారు శ్రీనుకి శెలవు తక్కువ అని నేనే సిద్ధాంతిగారి దగ్గరకు వెళ్ళి ముహూర్తం పెట్టించుకొచ్చాను. ముహూర్తం పదిహేను రోజులు మాత్రం ఉంది. మరి మీరు ఏర్పాట్లు తొందరగా చేయవలసి ఉంటుంది. మరోమాట - మనం అనుకున్నట్లు మొత్తం నగదు, లాంఛనాలకి డబ్బు రెండు రోజుల్లో ఇవ్వండి" అన్నారు. రెండు రోజుల్లో సుబ్బారావు, కోటి, శర్మగారింటికి వెళ్ళి కట్నం, లాంఛనాల తాలూకు డబ్బు యిచ్చివచ్చారు. లత శ్రీనుల పెళ్లి అనుకున్న శుభముహూర్తానికి బంధుమిత్ర సమక్షంలో వైభవంగా జరిగింది. రెండు రోజుల తరువాత శ్రీను, లత మెడ్రాసు వెళ్ళి లతకి అమెరికా వీసా తీసుకున్నారు. ఎయిర్‌పోర్టులో పెద్ద సెండాఫ్‌తో లత శ్రీను అమెరికా చేరారు. సుబ్బారావు, కాంతమ్మల కోరిక తీరింది. శర్మగారికి మంచి కట్నంతో చదువుకున్న కోడలు దొరికినందుకు ఆనందం కలిగింది. కోటికి తన చాణుక్య బుర్ర మరొకమారు పనిచేసినందుకు సంతోషం కలిగింది.

అమెరికాలో న్యూజెర్సీ రాష్ట్రంలో ఒక ఊళ్ళో శ్రీను, లత కొత్త కాపురం. పెట్టారు. శ్రీను రోజూ ఆఫీసుకి వెళ్ళడం, గంటలో మళ్ళీ వెనక్కు రావడం చూచి ఒకరోజు లత శ్రీనుని అడిగింది. "ఇదేమి ఉద్యోగమండీ! రెండు గంటల్లో అయిపోతుంది?" ఇలాంటి ప్రశ్న రావచ్చునని తత్తరపడుతూన్న శ్రీను "లతా నీవేమీ అనుకోనంటే, నన్నపార్థం చేసుకోనంటే నీకొక ముఖ్యవిషయం చెప్పాలి. ఆరోజు పెళ్ళి చూపులకొచ్చినప్పటి నుంచీ చెప్పాలని అనుకుంటూ ధైర్యం చేసి చెప్పలేదు. "లతా, నేను కేవలం బి.కాం. చదివి ఒక చిన్న కంప్యూటర్ కోర్సుచేసి ఏజంటు ద్వారా వైటుకే ప్రాజెక్టు పనిమీద ఇక్కడి వచ్చాను. నీకు నా గురించి పూర్తిగా చెప్పనందుకు నన్ను క్షమించు. ప్రస్తుతం ప్రాజెక్టుల మధ్య వెయిట్ చేస్తూ బెంచి మీద కూర్చోవాలి! అందుకే రోజూ తొందరగా వచ్చేస్తున్నాను" అన్నాడు. ఇది విని తను కూడా ధైర్యం తెచ్చుకుని, లత "శ్రీనూ నన్ను అపార్థం చేసుకోకండి. నేను కూడా ఎమ్.సి.ఎ.. సి++ చెయ్యలేదు. బి.ఎ. చదివి. కంప్యూటర్ అంటే ఏమిటో చెప్పే కోర్సు మాత్రం చేశాను. మా మామయ్య, మా నాన్న నాకు కంప్యూటర్ లేందే పెళ్ళికాదని అమెరికా వెళ్ళలేనని మీ నాన్నగారికి అలా చెప్పి పెద్ద కట్నం ఇచ్చి పెళ్ళి చేశారు. నాకయితే మీరు బాగా నచ్చారు" అంది.

అయిదు నిమిషాలు ఒకరి ముఖమొకరు చూసుకుంటూ నిశ్శబ్దంగా ఉండిపోయారు. తరువాత ఇద్దరూ ఒకేసారి గొల్లుమని నవ్వారు. కొద్దిసేపటికి శ్రీను నవ్వునుండి తేరుకుని అన్నాడు "లతా కంప్యూటర్స్ మనని కలిపింది. ఇదే భాగ్యంగా గుర్తించి జీవితాంతం యిలాగే నవ్వుతూన్న అందమైన నిన్ను మళ్ళీ మళ్ళీ చూస్తూ ఉంటా. "**See You ++**" అని లతని దగ్గరకు తీసుకున్నాడు.

## సరస్వతిని వేడుతూ.......

వీణాపాణిని వేడరే....... వీణా నాదము మీటరే ॥వీణా॥
వీనుల విందౌ ఆ నాదమే, వినువారికి కలుగు సౌభాగ్యము ॥వీణా॥
చల్లని తల్లిని ........ సకల విద్యాదాత, వేదాంగ రూపిణి,
వేదస్వరూపిణి
వీణాపాణి, వీణను మీటవా, జ్ఞాన తంత్రులే మీటవా
కల్యాణి, కమల నేత్ర, హంసవాహిని, పుస్తక భూషిణి
వాగ్దేవీ, బ్రోవగదమ్మ, వీణాపాణి బ్రహ్మకురాణి ॥వీణా॥

-- కనుమూరి రాజ్యలక్ష్మి

## All Smiles

**General, Cosmetic & Implant Dentistry**

**VISHALI NANDIWADA, D.M.D.**

**High Quality Personalized Care**

**Hours by Appointment**

**24 Plaza 9**
**Englishtown, NJ 07726**
**(732) 431-2622**

## Kalanjali School of Dance

*(An Academy of Indian Classical Dance)*

Classes offered in Bharatanatyam, Kuchipudi Styles

**By**

**Smt. Sudha Devulapalli**

*Weekdays & Weekends*

**At Kendall Park & Edison**

**(732) 398-0849**

*Registration is now going on for beginners and advanced levels*

శ్రీ మతి దేవులపల్లి సుధచే
భరతనాట్యం,కూచిపూడి పద్ధతులలో నృత్యశిక్షణ
కెండల్ పార్క్, ఎడిసన్,న్యూజెర్సీ లలో

## Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments



**For all your beauty needs:**

***Facials, Waxing, Threading, Haircuts***

***Treatments include Galvanic (for dry skin, spots)***

***High Frequency (for dandruff, pimples),***

***Brushing (for deep cleansing, spots, oily skin)***

**Call Shamla at 732-238-1914**

***Very reasonable prices***

**Located in East Brunswick**

# ధర్మం-అధర్మం - 7

(గత సంచిక తరువాయి)

బోస్ బేతనపల్లి, Fairlwan, NJ

ఈస్టర్ వచ్చింది వెళ్ళింది. టైమ్ మార్పుతో డేలైట్ పొడుగయింది. సాయంత్రం 7:30 గంటలవరకు చీకటి పడకపోవడం బాగానే తెలుస్తుంది ఫిబ్రవరికి ఏప్రిల్‌కి ఎంత తేడా కనిపిస్తుందో! సీజనల్ చేంజస్ ఇంత బాగా ఉంటాయని ఇప్పటివరకూ తెలియలేదు. అదొక వింతే అయింది రీటాకు.

మనిషికోసం టైమ్ ఆగదు. మెదడు ఉన్నందుకు ఆలోచనలు ఆగవు. జనంలో ఉన్నా, పరిచయం ఉన్న మనిషికోసం కళ్ళు వెదకడం మానవు. నడుస్తున్న రీటా పెదవులమీద రాబర్టుని గుర్తించినట్లుగా తెలియకుండానే చిరునవ్వు కదిలింది.

రాకూడని రెండు ప్లేన్స్ ఏకకాలంలో ఒకే రన్‌వే మీదకు రావడం చూసింది టీవీలో వన్‌వే అన్న రూల్ ప్రకారం ఒకే దిక్కుగా ప్రయాణం చేయవలసిన కార్లు, రైళ్ళు ఒకే ట్రాక్ మీదకు రావడం చూసింది కానీ, "రాబర్టు రీటాను మిస్ కావడం జరగదు" అనుకుని నవ్వుకుంది రీటా.

అప్పటికే దగ్గరకు వచ్చేశాడు రాబర్టు విశేషాలు ఏమిటంటూ. చేతిలో సిగరెట్టు, పెదవులమీద నవ్వు. "నీవే చెప్పాలి" అంది రీటా కుతూహలంగా.

పరిసరాలను చూస్తూ నడుస్తున్నారు. రీటా ఏమి వెదుకుతుందో రాబర్టుకు తెలుసు. ప్రకృతి అందాల్లో పరవశించే పిల్ల రీటా. నాందిగా "మంచి శ్రోతలు ఉన్నప్పుడే పాడేవాళ్ళకు హుషారు. చక్కగా నేర్చుకునే విద్యార్థి ఉన్నప్పుడే టీచర్‌కి హుషారు" ఏమంటావన్నట్లు చూశాడు రీటావైపు రాబర్టు.

రాబర్టు మాటలకోసం రీటా చెవులు తహతహలాడాయి. ఆడవాళ్ళు మాట్లాడుకునే చీరలు, నగలు లాంటి మాటలకంటే రాబర్టు చెప్పే ప్రాపంచిక విషయాలే రీటాను ఆకర్షిస్తాయి.

"చేసేపని ఇంకా తొందరగా అయ్యేదానికి చిట్కా ఏమైనా దొరుకుతుందేమోనని మెదడు ఆలోచన చేస్తూనే ఉంటుంది. వీధుల చివర్లలో, రోడ్డు ఇవతలనుండి అవతలకు మారడానికి క్రాస్‌వాక్స్ ఉన్నాయి. అక్కడ మాత్రమే నడిచే మనుష్యులు క్రాస్ చెయ్యాలన్నది రూల్. రోడ్డుమీద కార్లు లేనప్పుడు కార్లు పరిగెత్తుతున్నప్పుడు కూడా ప్రజలు 'జే వాక్' చేస్తూనే ఉంటారు. సుఖపడేదానికి శరీరం చేసే చిట్కా ఇది. ఇంటినుండి బయటికి వెళ్తున్నప్పుడల్లా తిన్నగా పనికి, అయిపోగానే తిన్నగా ఇంటికి వచ్చేస్తుంటాము. ఇలా మనసు, శరీరం ఎక్కడికక్కడ షార్టుకట్స్ వెతుక్కుంటూ, చిట్కాలతో సుఖపడేలా చూస్తుంది. అంచలంచలుగా మనల్ని బద్ధకస్తుల లిస్టులోకి ఎక్కించేస్తుంది. మనిషి మెదడులో పదిశాతం మాత్రమే ఉపయోగిస్తాడట. 'ఆర్డినరీ పీపుల్ ఎవరు? అంటే పది శాతం బుర్రవుంటే చాలు అనుకునే బద్ధకస్తులు, భయస్తులు.' అని నిర్వచనం చెప్పుకోవచ్చును. ఇలా ఈ సంఖ్య పెరుగుతూవుండటం వల్లే ఏదేశంలోనయినా ఆర్డినరీ పీపుల్ ఎక్కువ శాతంలో ఉంటారు. కుతూహలం, జిజ్ఞాస ఉండాలి. వాటిని సాధించుకునే నేర్పు. ఓర్పు కూడా ఉండాలి. ఏమంటావు?" అని ఆగాడు.

నాకు బద్ధకం లేదు. భయం అంతకంటే లేదన్నట్లు చురుక్కున చూసింది రాబర్టు వైపు రీటా.

"అదీ స్పిరిట్ అంటే. భూగోళం మీద ఉన్న ప్రతిమనిషి ఒక ఫ్యామిలీకి చెందుతాడు. అలాగే మనం విన్నవి, కన్నవి సమస్తమొక్కల్ని ఎన్నో ఫ్యామిలీస్ గా విభజించారు. కొన్ని ఫ్యామిలీ వాళ్ళ పేర్లు పదిమందికీ తెలుస్తాయన్నట్లు మొక్కలపేర్లు కూడ మనుష్యుల్ని జ్ఞాపకం చేసేటట్లుగా ఉంటాయి. ఉదాహరణకు మనం కాగితం పూలు అనబడే చెట్టుపేరు ఫ్రెంచ్. వార్ హీరో, సైంటిస్టు

లూయిస్ డే బోగన్‌విల్లాది. ఐరిస్ అంటే గ్రీకులో ఇంద్రధనస్సు ఉల్లిబందుకాడల్లా ఉండి పసుపువర్ణ సీతాకోకచిలుకలు పెద్ద గ్రూపుగా రేకుల పువ్వుల్లా ముచ్చటగా అమరిపోయినట్లు ఎంతో సుందరంగా ఉంటాయి. మనం డాలియా అని చెప్పుకునే పూలు స్వీడిష్ బోటానిస్టు డాలియా పేరు. రొడోడెండ్రాన్ అంటే గ్రీకుభాషలో రోజ్ ట్రీ. ది ఎల్డర్స్ నూరువరహాల్లా, గుత్తులుగుత్తులుగా ఉండే పూలు. పేరుకు తగినట్లుగానే మనిషి చరిత్ర ప్రారంభం నుండి-నేనూ ఉన్నాను అని చెప్పుకొనే పూలట ఇలా ఎందరో మహానుభావుల పేర్లు కలకాలం ఉండేట్లు చెట్లకు పెట్టారు."

అప్పటికి మూడు వీధులు నడిచారు. "అదిగో! అటుచూడు. రోజ్ ఫ్యామిలీకి చెందిన షెరీబ్లోసమ్ ట్రీ. మొగ్గలు మాస్‌గ్రీన్‌లో అంచులు పింక్‌రంగులో విచ్చుకోవడానికి పెద్దగా ఉన్నవి. పింకు, వైటు కలిపి పెద్దగా విచ్చుకొన్న పూలు. కొమ్మకొమ్మకు, కణుపుకణుపు దగ్గర ఎక్కడా ఖాళీ లేకుండా చెట్టంతా పూలతో నిండిపోయి ఉంది. కావాలని అలంకరించినట్లుంది. ఎప్పుడోతప్ప ఒక్కచెట్టుకు అన్ని పూలు పూయడం రీటా చూడలేదు. రీటాకు అన్ని పూలు చూసి ఆశ్చర్యం అయింది. అదిగో ఇంకో చెట్టు. మాగ్నోలియా ఫ్యామిలీకి చెందినది. సాసర్ మాగ్నోలియా చెయ్యంత పువ్వులు ఎరుపు నీలంరంగుల కాంబినేషన్‌తో ముచ్చటగా ఉన్నాయి. స్ప్రింగ్‌లో మొదటిగా ఆకులైనా రాకుండా పూలతో మొదలయ్యే చెట్లు యివి."

చెట్ల దగ్గరికి పరిగెత్తినట్లే వెళ్ళి అందాన్ని ఆస్వాదించటంలో లీనం అయిపోయింది రీటా. మెల్లగా రాబర్టు రీటా ముందుకు వచ్చి "బ్యూటీ అండ్ గ్రేస్ కమాండ్ ది వర్ల్డ్ అన్నారు. వనకన్యలా, పూవులో పూవులా, ఆకులో ఆకులా, లేతగా, మృదువుగా, అమాయకంగా, స్వచ్ఛంగా కల్తీలేని ఆనందాన్ని అనుభవిస్తున్న నిన్ను చూస్తూంటే ఎంత సేపయినా చూడాలనిపిస్తుంది. కవిత్వం చెప్పాలనిపిస్తుంది" అన్నాడు.

మైకంనుండి పూర్తిగా కోలుకోకుండానే మత్తుగా కళ్ళువిప్పి చూసింది రాబర్టు వైపు.

"వసంత కాల ఆగమనం- ప్రకృతి కాంత పారవశ్యం
చిరుగాలుల చుంబనం- పూవులలో ఎంత ప్రకంపనం
ఝుమ్మని తుమ్మెద భ్రమణం- కమ్మటి తేనెల సమర్పణం
నీ చుట్టే నా పరిభ్రమణం- కావాలి నేనే నీ భ్రమరం" అంటూ

ముగించాడు రాబర్టు.

"కవిత్వం గురించి నాకు తెలియదు గాని ఒక అబ్బాయి, ఒక అమ్మాయి అందాన్ని మెచ్చుకుంటున్నాడు అంటే ఆ అబ్బాయికి పెళ్ళీడు వచ్చిందని చెప్పాలి." అంది నవ్వుతూ.

"అలాగా" అంటూ రాబర్టు కూడ శృతి కలిపాడు.

పని నుండి ఇంటికి వచ్చిన తరువాత శామ్యూల్ అడిగే ప్రశ్న మైల్ ఏమైనా వచ్చిందా అని. కవరు తెరిచి "గుడ్! నీకు సోషల్ సెక్యూరిటీ కార్డు వచ్చింది. వచ్చే సెమిస్టరుకి ఏదైనా కోర్సు తీసుకోవడానికి ప్రయత్నిద్దాం" అన్నాడు.

శ్యామ్యూల్‌నే చూస్తోంది రీటా ఏ భావం లేకుండా. రాబర్టుని భోజనానికి పిలుద్దాం అంటే సరే అని తలాడించింది రీటా.

శనివారం సాయంత్రం భోజనాలు అయిన తరువాత రీటా ఏమి చదివితే బాగుంటుందో చర్చించుదాం, నా సలహా ఏమిటంటే రీటాకు ఆర్టు సబ్జక్టు బాగుంటుంది అంటూ సిగరెట్టు వెలిగించాడు రాబర్టు. శామ్యూల్‌కి రీటాను కంప్యూటర్ కోర్సుకు పంపాలని ఉంది. దేనికైనా డబ్బువుండాలి గదా అనుకున్నాడు గొణుక్కుంటూ. దేనికైనా ఆ ప్రభువు దారి చూపించకపోడులే అనుకున్నాడు.

అప్పటికే నాలుగు దమ్ములు లాగటం వల్ల గది అంతా పొగతో నిండిపోయింది. రాబర్టుతో "నీకు సిగరెట్టు లేకపోతే ఉండలేవు. నాకు సిగరెట్టు పడదు. మనం మరోసారి మాట్లాడుకుందాం. మాకెందుకు సెకెండు హేండు స్మోక్?" అంటూ రాబర్టుని పంపేశాడు. శామ్యూల్ మాటను గౌరవించి రాబర్టు నవ్వుతూ శలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

ఆదివారం. శామ్యూల్ చేసేపనుల్లో -అపార్టుమెంటు వాక్యూమ్ చెయ్యడం. సోఫాకంబెడ్ ని క్లోజ్ చేసి మంచం క్రింద వాక్యూమ్ చేశాడు. సోఫా జరిపి గోడకు సోఫాకు మధ్యకు వెళ్ళాడు. సిగరెట్టు ఏష్ వెక్కిరించినట్లుగా ఉంది కళ్ళు చిట్లించి మరీ చూశాడు. అదీ క్షణం మాత్రమే. నవ్వుకున్నాడు. నిన్నరాత్రి రాబర్టు సిగరెట్టు తాగటం గుర్తుకువచ్చింది. పని ముగించుకుని గుడికి వెళ్ళివచ్చారు. చదువుతో ఏ విశేషం లేకుండానే ఆరోజు గడిచిపోయింది.

ఏప్రిల్ నాలుగవ వారం ప్రవేశించింది. పేర్ షేపులో పది అడుగులనుండి ముప్పై అడుగులవరకు ఎత్తులో ఉన్న ఫ్లవరింగు పేర్ చెట్లు చిన్న చిన్న తెల్ల పూలబంతుల్లా, గుత్తులు గుత్తులుగా, చిక్కగా, ఒత్తుగా ఎక్కడా ఖాళీ లేకుండా విరగబూసి వీధులకు అందంగా, కంటికి ఇంపుగా, ఎంతచూసినా తనివి తీరనట్లుగా ఉన్నాయి. ఇంత ఒత్తుగా కొమ్మకొమ్మకు, రెమ్మరెమ్మకు విరగబూసే పూలు 'కడిమపూలు' అని చెప్పాడు రాబర్టు. అప్పుడే పదిరోజులు అయింది రాబర్టుని చూసి. పెళ్ళీడు వచ్చింది. పెళ్ళిచేసుకో అని సలహా ఇచ్చిననాటి నుండి ఈనాటి వఱకు మనిషి కన్పించలేదు. కనీసం చెప్పనయినా లేదు. ఎరుపు పూలగుత్తులతో గరాటులా ఉండే అజేలియాస్; తెలుపు, పింక్, నీలం రంగులో గుత్తులుగుత్తులుగా పూచే లైలాక్స్‌ని-ఇంకా పేర్లు తెలయని పూలమొక్కల్ని ఒంటరిగానే తనివితీరా చూస్తూంది. ఉత్సుకత ఉద్భవింపజేసేవాడు, ఉత్సాహం ఉరకలు వేయించేవాడు, నవ్వుల్ని పండించేవాడు. ''ఐ మిస్ మై టీచర్" అని అనుకోకుండా ఉండలేకపోయింది రాబర్టు గురించి.

సాయంత్రం తలుపుమీద టకటక శబ్దం విని భయపడింది రీటా. తలుపుకు అవతలివైపు ఉన్న రాబర్టుని చూచి ఆశ్చర్యపోయింది. ఆనందపడింది.

"అకస్మాత్తుగా ఇలా వచ్చినందుకు అన్యధాభావించకు. ముఖ్యమైన ప్రైవేట్ సంగతి మాట్లాడటానికి వచ్చాను. ఈ విషయం రోడ్డుమీద మాట్లాడ వలసింది కాదు" అన్నాడు. వింతగా రాబర్టునే చూస్తూవుంది రీటా.

"నీకు చేతుల కథ చెప్పాలి. కూర్చుందాం" అంటూ రెండు కుర్చీలు ఎదురుబదురుగా వేశాడు.

"రెండు చేతులు ముందుకు చాపి అరచేతులు పైకి ఉండేలా చేసి - ప్రిహెన్షన్ అంటే గ్రాస్ప్-పట్టుకోవడం. చేతులకు ముఖ్యమైన గ్రాస్ప్ ఆరురకాలుగా ఉంటుందట. నువ్వు గ్రోసరీ కొన్నావు. చెక్ ఔట్ దగ్గర నీవు వీసా కార్డు తో పే చేద్దామనుకొన్నప్పుడు చూపుడు వేలుకు బొటనవేలుకు మధ్య వీసా కార్డు పట్టుకుని కాషియర్‌కి అందిస్తావు. చూపుడువేలు మీద బొటనవేలుతో పట్టుకొనడానికి లేటరల్ గ్రాస్ప్ అని పేరు. అప్పుడు కాషియర్ నీకు క్రెడిట్ నోట్ ఇచ్చి పెన్ కూడా ఇస్తుంది. నీవు దాని మీద సంతకం పెట్టడానికి నీ చూపుడువేలు, మధ్యవేలు, బొటనవేలు కలిపి, పెన్ పట్టుకొనడానికి ఉపయోగిస్తావు. దానికి పాల్‌మర్ లేక జా ఛక్ గ్రాస్ప్ అంటారు. అప్పుడు గ్రోసరీ సంచి, బొటనవేలు తప్పించి, మిగతా నాలుగువేళ్ళను కొక్కిలా చేసి తగిలించుకుని ఇంటికివస్తావు. దానిని హుక్ గ్రాస్ప్ అంటారు. తలుపులో తాళం పెట్టినప్పుడు మళ్ళీ లేటరల్ గ్రాస్ప్ ఉపయోగిస్తావు. సంచీ టేబిల్ మీద పెట్టినపుడు హుక్ గ్రాస్ప్ ఉపయోగిస్తావు. అప్పటికి నువ్వు ఎంతో అలసిపోయి ఉంటావు. సంచిలో ఉన్న ఫ్లోరిడా గ్రేప్ ఫ్రూట్‌ని చెయ్యి అంతా వెడల్పుగా విస్తరించి, గట్టిగా పండుని పట్టుకొని తీసే విధానం స్పెరికల్ గ్రాస్ప్. జ్యూసర్ రెడీచేసి కట్ చేసిన గ్రేప్‌ఫ్రూట్‌ని స్పెరికల్ గ్రాస్ప్ తో తిరిగే మిషను మీద గట్టిగా నొక్కి పట్టుకొంటావు. జ్యూస్ తయారయింది. అది నాజూకుగా ఉన్న మెలమైన్ ప్లాస్టిక్ గ్లాసులో తాగాలనుకొంటావు. గ్లాసులో గ్లాసు అతుక్కొని ఉండటం వల్ల బయట ఉన్న గ్లాసుమీద సిలిండ్రికల్ గ్రాస్ప్ ఉపయోగించి ఇంకో చేతితో అదే గ్రాస్ప్ తో లోపల ఉన్న గ్లాసును లాగుతావు. ఆ బలానికి ప్రక్కనే ఉన్న కత్తి ఎగిరి బటాణీ గింజల పాకెట్‌కు తగిలి, చిరిగి, అందులో నుండి నాలుగు బటాణీలు దొర్లిపోతాయి. అలా దొర్లిపోయిన బటాణీలను నీ ఫింగర్ టిప్స్‌తో పట్టుకుని డబ్బాలో వేస్తావు. అలా టిప్స్ ఉపయోగించడం టిప్ గ్రాస్ప్ అంటారు. అన్ని పనులకూ బొటనవేలు తప్పని సరి. హుక్ గ్రాస్ప్ కి, దురద పెట్టినప్పుడు గోక్కోడానికి తప్ప. గ్రోసరీకి, గోక్కోవడానికి వీలుగా ఉంచి, మీగతా పనులు చేసుకోవడానికి వీలులేకుండా ద్రోణాచార్యులు, ఏకలవ్యుడికి బొటనవేలు తీయించేశారు పాపం."

అప్పటికే అసహనంగా ఉన్న రీటాకు ఒళ్ళుమండిపోతుండగా "బాగానే అర్థమయింది. నువ్వు లోపలికి వస్తున్నపుడు నీ చేతికి ఉన్న సంచి హుక్ గ్రాస్ప్, అందులోనుండి నువ్వుతీసిన బాటల్ ఎడంచేతితో పట్టినపుడు సిలిండర్ గ్రాస్ప్, దాని మూత కుడిచేతితో తీసినపుడు స్పెరికల్ గ్రాస్ప్, బాటల్‌నుండి రెండు పలుకులు పట్టుకున్నప్పుడు టిప్ గ్రాస్ప్ ఉపయోగించావు. ఇప్పుడు నీ రెండు వేళ్ళమధ్యనున్న సిగరెట్టు లేటరల్ గ్రాస్ప్, నేను దాన్ని తీసి అవతల పారెయ్యాలంటే టిప్, లేటరల్, పామర్ గ్రాస్ప్స్ లు ఏవైనా ఒకదాన్ని ఉపయోగించగలను" అంటూ గబాల్న లాగేసింది.

"నువ్వు ఏమైపోయావని వర్రీ అవుతుంటే మధ్యలో ఈ కథేమిటి? ప్రైవేటుగా మాట్లాడాలన్నావు. తిన్నగా అసలు సంగతిచెప్పక సైన్సు కథలు చెబుతున్నావు" అంది కోపంగా.

నిదానించమని రీటాకు చెబుతూ వెలుగుతున్న సిగరెట్టు పట్టుకుని వెళ్ళి బాత్‌రూమ్ వైపు వెళ్ళి ఆర్పివచ్చాడు.

"పెళ్ళి గురించి సలహా చెప్పావు. ఆదేపనిలో ఉన్నాను. ముందుగా జోస్యం చెప్పించుకున్నాను. చేతుల ఉపయోగం సైన్సుకే పరిమితం కాదు.

అందులో ఉన్న గీతలు మనతలరాతలు కూడా చెప్పగలవు. ముందుగా-ఒక చెయ్యి అయితే ఐదుడాలర్లు, రెండుచేతులైతే ఎనిమిది డాలర్లు, ఫుల్ లైఫ్ అయితే పద్దెనిమిది డాలర్లు పాస్ట్‌లైఫ్-నలభై ఐదు డాలర్లు. జీవితానికి అతి ముఖ్యమైనది పెళ్ళి. అందుకే డబ్బుకి చూసుకోకుండా మొత్తం నలభైఐదు డాలర్లు ఇచ్చి జోస్యం చెప్పించుకున్నాను."

చేతిని కప్పు షేప్‌లో మడిచాడు. రోజా అలానే చూస్తోంది.

„చూపుడువేలుకు బొటనవేలుకు మధ్యనున్న స్థలాన్ని వెబ్ స్పేస్ అంటారు. వెబ్ స్పేస్ నుండి మూడ్ రేఖలు బయలుదేరుతాయి. ఒకటి అరచేతిలో ఉన్న బొటనవేలు కండరాన్ని చుట్టుకొని రిస్ట్ వైపు వెళ్ళేది లైఫ్‌లైను. రెండవలైను వెబ్‌స్పేస్ నుండి బయలుదేరి చిటికెన వేలుకి, రిస్ట్‌కి మధ్యన ఉన్న స్థలాన్ని అల్‌నార్ సైడు అనే ప్రదేశం వైపు వెళ్తుంది. దీనిని హెడ్‌లైన్ అంటారు. లైఫ్‌లైన్, హెడ్‌లైన్ బాగుంటే ఆరోగ్యం బాగున్నట్లే. ఆ రెండురేఖలు బాగానేవున్నాయి నాకు. మూడవలైను అరచేతిలో చూపుడువేలు దగ్గరనుండి అల్నార్ సైడ్ కి వెళ్తుంది. దీనిని హార్ట్ లైన్ అంటారు. లైఫ్‌లైన్ రిస్టువైపు వెళ్తుందని తెలుసుకున్నాము. దీని ప్రక్కనే రిస్టునుండి ఇంకో రేఖ తిన్నగా మధ్యవేలు వైపు వెళ్తుంది. దీన్ని ఫేట్‌లైన్ అంటారు.

ఇంకోలైను, రింగుఫింగర్‌కి మిడిల్ ఫింగర్‌మధ్యనుండి బయలుదేరి హార్ట్, హెడ్‌లైన్స్‌ని కట్ చేసుకుని, రిస్ట్‌వైపు సాగిపోతుంది. దీనిని సన్‌లైన్ అంటారు. సన్‌లైన్ బాగుంటే జీవితంలో సక్సెస్ అవుతారు మనుష్యులు.

ముఖ్యంగా ఇప్పుడు అల్నర్ సైడ్ అంటే చిటికెన్నవేలు ప్రక్క, చిటికెనవేలు మడతకి, హార్ట్‌లైన్ మధ్యవున్న రేఖల్ని పెళ్ళి రేఖలు అన్నారు.

ఇప్పుడు లాంగ్ స్టోరీ షార్ట్ చేస్తాను. నాకు కాబోయే భార్యకు రెండవపెళ్ళి వుంది. మనసులు కలియడం ముఖ్యం కానీ నంబరుతో పనిలేదు అని సరిపెట్టుకుంటాను. రెండవది నీకు కాబోయేభార్యకు వీపుమీద, రెండుగూళ్ళ మధ్య, పావు అంగుళం పుట్టుమచ్చవుంటుంది. ఆవిడే నీకు భార్య అవుతుంది. పెళ్ళి, టైమ్ వచ్చినప్పుడు కాలమే నీకు భార్యను తెస్తుంది. అలాఅని నీ ప్రయత్నం మానకు అంది ఆ జిప్సీ సాములమ్మ అంటూ కథ ముగించాడు రాబర్టు.

సూటిగా రీటాకళ్ళల్లోకి చూస్తూ నా సమస్య ఏమిటంటే ఏ తెలుగుజ్యోతిలోనో, తానా పత్రికలోనో పెళ్ళిప్రకటన ఇవ్వవచ్చు. నా జోస్యం ప్రకారం ఏమని ఇవ్వగలను? అసలే నాకు నమ్మకం ఎక్కువ. ఏవండీ, మీ వీపుమీద పుట్టుమచ్చ వుందా? మీరు రెండవపెళ్ళికి రెడీగా వున్నారా? అని ప్రకటన ఇస్తే నా గతి కేర్ ఆఫ్ మెంటల్ హాస్పటల్ అయిపోతుంది. ఏం చెయ్యాలో తోచక నీ సలహాకోసం వచ్చాను. అన్నాడు విచారంగా.

''విధి ఎలావుంటే అలా జరుగగలదు. చింతపండకు. ధైర్యంగావుండు." అంది సానుభూతిగా రీటా..... (ఇంకావుంది.)




"Say what you will,
he certainly turned this company around."

# నీతి సాహ్రసి - చాణక్య సూక్తులు

సంకలనం, తెలుగు సేత:

డా. రామవరపు శరత్ బాబు, డా. శ్రీమతి శారదాపూర్ణ శొంఠి

దణ్డోహి విజ్ఞానేన ప్రణీయతే ॥

రాజదండము తెలివిగ నుపయోగించవలెను.

దుర్బలో ऽ పి రాజా నావమన్తవ్యః ॥

దుర్బలుడైనను రాజు నవమానింపదగదు.

నాస్త్యగ్నేః దౌర్బల్యమ్ ॥

అగ్నికి దౌర్బల్యము లేదు.

దణ్డే ప్రతీయతే వృత్తిః ॥

రాజదండమునను సరించి కార్యకలాపములు తెలిసికొనబడుచున్నవి.

అన్నదానం భ్రూణహత్యామపి మార్ష్టి

అన్నదానము శిశుహత్యను కూడ చెఱిపివేయును

న వేద బాహ్యో ధర్మః

వేద విహితము కాని ధర్మము లేదు

కథంచిదపి ధర్మం నిషేవేత ॥

ధర్మము ఎట్లైనను సేవింపదగినది.

స్వర్గం నయతి సూనృతమ్ ॥

సత్యము స్వర్గమునకు నడిపించును.

నాస్తి సత్యాత్ పరం తపః ॥

సత్యమునకు మించిన తపస్సు లేదు.

సత్యం స్వర్గస్య సాధనమ్ ॥

సత్యము స్వర్గసాధనము.

సత్యేన ధార్యతే లోకః ॥

సత్యము లోకమును ధరించుచున్నది.

సత్యా దేద్దేవో వర్షతి ॥

సత్యమువలననే దేవతలు వర్షము విత్తురు.

నానృతాత్ పాతకం పరమ్ ॥

అసత్యమును మించిన పాపములేదు.

న మీమాంస్యా గురవః ॥

గురువులను విమర్శింపరాదు.

# LIVINGSTON PEDIATRICS

## RAMALAKSHMI YERRAMILLI
## M.D., F.A.A.P.

*Child HealthCare You Can Trust*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732)-246-7171

77 Brunswick Woods Dr.
East Brunswick, NJ 08816
(732)-238-6644

**Affiliated with:**
St. Peter's University Hospital
Robert Wood Johnson University Hospital

Evening, Daytime and Weekend hours available in both offices for your convenience

Over 20 Healthcare Insurance Plans accepted

Multi lingual staff
(hindi, tamil, telugu and spanish)

## త్రిశంకు స్వర్గం

.. డా. సుదర్శన్ రాజ్, **Toronto, Canada**

1. త్రేతాయుగపు విశ్వామిత్రరాజు
ఆతృతగా వేటకేగిన రోజు
వశిష్ఠుని కామధేనుని కోరిన రోజు
తనకత్యాస విఫలమైన రోజు

1ఎ. కలియుగంలో ఒక విశ్వనాథం
కలిమి కోరిన జీవి ఆ విశ్వనాథం
వచ్చింది కెనడాకి 'ఇమ్మిగ్రేషన్'
విస్సన్నకదో 'శాటియేషన్'

2. అహం దెబ్బతిన్న విశ్వామిత్రుడు
కండబలం చూపెడొకనాడు
యోగ శక్తి ముందు కండ బలమెంత
'వ్యర్థమైంది పన్నాగం' అన్న చింత

2ఎ. హోదా పరదవికి రాజీనామా
అనుభవిస్తున్నాడు దానికి జరిమానా
ఉద్యోగాన్వేషణ ప్రారంభం
నిరాకరణలే సంభావనం

3. వశిష్ఠునిపై కక్షతో సాధించాలి బ్రహ్మశక్తి
ఆ కలతతో రాజ్యానికి స్వస్తి చెప్పి
నిమగ్నుడాయె ధ్యానంలో విశ్వామిత్రుడు
ముందొచ్చే ముసలం గ్రహించాడు దేవేంద్రుడు

3ఎ. తిరిగి తిరిగి చెప్పులరిగి
వెదకి వెదకి వడలు కరిగి
చివరికి హోదాలేని పనియే గతి
ప్రస్తుతం అదీ పరిస్థితి

4. ఇంద్రుడు పంపగా మేనక
ఆడిందో చిన్నప్రేమ నాటిక
కాంత దాసుడాయె విశ్వామిత్ర
అందాలొలికే శాకుంతలే వారి పుత్రి

4ఎ. అటు గొప్పలొదల్లేక
ఇటు ఖర్చులు భరించలేక
'ప్లాస్టిక్ కార్డు' లే శరణ్యం
పొడిగిస్తున్నాడు జీవితం.

5. తప్పులెరిగిన మునివర్యుడు
పున:తపస్సాచరించె విశ్వామిత్రుడు.
సంపాదించె ఎన్నో యోగశక్తులు
రాజర్షాయె విశ్వామిత్ర ముని వర్యులు

5ఎ. దేశంలో బుద్ధిగా పెరిగిన పిల్లలు
కెనడా గాలితో వచ్చాయి కొమ్ములు
'హెక్ విత్ యూ డాడ్' అనే రోజులు
'ఐ లివ్ విత్ మై గర్ల్ ఫ్రెండ్' అన్న వాక్కులు

6. బొందితో స్వర్గానికి చేరాలనే వాంఛ
రాజా త్రిశంకుకో చిన్న కాంక్ష
యాగం వల్లనే అది సంభవం
యాచించె వశిష్ఠుని అధిష్ఠానం

6 ఎ. శాస్త్రీయంగా పాడిన కూతురే
'రాక్ మ్యూజిక్'కి మళ్లిన 'డాటర్'
కొనమంటోందో 'స్పోర్ట్స్ కార్'
దినదినం ఇంట్లో ఒక పెద్ద 'వార్'

7. మానవులకు తగదని మందలింపు
వశిష్ఠులవారి తిరస్కరింపు
శత్రువునకు శత్రులే తన మిత్రుడు
మిత్రుడాయె త్రిశంకుకు విశ్వామిత్రుడు.

7ఎ. 'ఎరేంజ్ మేరేజ్' వద్దు మాకు
ఉన్నాడో 'బోయ్‌ఫ్రెండ్' నాకు
నేను చెప్పేది కాదు 'జోకు'
'డాడ్! ప్లీజ్ గిమ్మీ ఏ బ్రేకు'

8. విశ్వామిత్రుని కృపతో యాగంచేసి
బొందితో స్వర్గానికి చేరబోతే
'పొమ్ము త్రిశంకూ' లేదిక్కడ నీకు హక్కు
ఆజ్ఞతో తెచ్చిపెట్టాడు ఇంద్రుడో పెద్ద చిక్కు.

8ఎ. దూరపుకొండలు నునుపని చూచి
వేషభాషలతో మోసబోయి
ఉన్న ఉద్యోగాలకి స్వస్తి చెప్పి
మోసబోయారెందరో విస్సన్నలు.

9. త్రిశంకుని అవమానం చూచె దివ్యదృష్టితో
తనను ధిక్కరించిన ఇంద్రునిపై కసితో
సృష్టించెను మరో స్వర్గం నడి మధ్యలో
రాజుని చేసె త్రిశంకుని ఆ పరిధిలో

9ఎ. 'కెనడా జాబ్'ని వదల్లేక
తన సాంప్రదాయం మరువలేక
చేస్తున్నాడు కాలక్షేపం విశ్వనాథం
'సో కాల్ట్' త్రిశంకుస్వర్గంలో

10. అటు దివికి ఎగరలేక
ఇటు భువికి తిరగలేక
మధ్యలో వ్రేలాడే స్థలం
అదియే త్రిశంకు స్వర్గం.

10ఎ. పరదేశంలోని భారతవర్గం
కనిపించక వేరే మార్గం
విస్సన్నలను భరించే 'సోకాల్డ్' స్వర్గం
ముమ్మాటికదే త్రిశంకు స్వర్గం.

## వసంతమా మరలిరా

ప్రాణాలను కంపించే
క్రూరమైన శిశిరం
ఋతురాజును రాకతో
సాగించెను పయనం.

ఊహాలలో నిదురించే
స్వప్నాలను మేలుకొలిపి
నిదురించిన ప్రకృతికై
భూపాలం ఆలపించి

ఇంద్రధనుస్సు అందాలతో
వచ్చినది మధుమాసం
మొగ్గలతో మధువులను
నింపినదీ మధుమాసం.

దృశ్యాలను రంగులతో
నింపిన ప్రియకుసుమాలు
హృదయాలను అలరించే
భూదేవత అందాలు.

అందమైన కొలనిపైన
రేగిన చిన్నారి అలలు
దివాకరుని కాంతులతో
మెరిసిపడే వెండి వలలు.

పిల్లగాలితో కలిసి
విహరించే పరిమళాలు
మనసాగరమున లేపెను
సహస్రభావతరంగాలు.

విహంగాల కలరవాలు
వినిపించెను ప్రియరాగాలు
పురివిప్పి నాట్యమాడె
మదిలో అనురాగాలు

మండే నిశ్వాసాలతో
వస్తున్నది గ్రీష్మం
తప్పదు వెళ్ళు నీవు
మించుతోంది సమయం.

ఆశలెన్నో చిగురించే
నవయుగాది తరుణంలో
కలలెన్నో ఫలియించె
సంవత్సరాది సమయంలో

వసంతమా మరలిరా
చైత్రునితో కలసిరా
పుడమి నీకై ఎదురుచూసె
పుష్పరథము పైన రా.

- లక్ష్మి కొటికలపూడి
**Marlboro, NJ**

# మెఱపులు : మార్కోస్, ముటేబా, సుహర్తోలకు నన్నయ సందేశం

-వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

"నా ఋషిఃకవయః శ్రేణిలో చెందిన నన్నయ- తొలి తెలుగు కవి- దివ్యదృష్టికి దీటైన విజ్ఞాననేత్రం తెఱచి ఎన్నో మంచిమాటలు- హిత సందేశాలు- చెప్పాడు, వందలయేళ్ళ తర్వాత వెలిసే మహానుభావులు మార్కోస్ మొదలైనవారికి కూడ. మార్కోస్ ఫిలిప్పీన్స్‌ను చాల ఏళ్ళు నియంతంగా "అంతలాభం సొంతం చేసుకుని" పీడించిన ఉద్దండుడు. ఇప్పటికీ ఆయన భార్య ఇమెల్డా చెప్పుల జతలు వందలమీద మురిసిపోతున్నాయి, అతనిదేహం ఎన్నో సంవత్సరాలుగా తన మాతృదేశానికి నోచుకోక హవాయిలో హిమతల్పశాయిగా పడి ఉంది.

ముటేబో ఆఫ్రికాలో కాంగోను(జయిర్) పిండి పిప్పి చేసి, ప్రజలు దైన్యంలో బీదరికంలో క్రుళ్ళిపోతుంటే తాను మణుల కుప్పలమీద విహరిస్తూ, చివరకు స్విట్జర్‌లాండులో కాన్సరు వ్యాధితో కన్నుమూశాడు.

సరే, సుహర్తో విషయం - చాల ఇటీవలిది గదా- అందఱకు బాగా గుర్తు ఉండవచ్చు. ఇండొనీషియాను తన మాగాణిగా వాడుకొని చివరకు ప్రజాఘోషకు తట్టుకోలేక గద్దె దిగాడు.

వీరందఱకూ-ఇంకా ఇలాంటి వారెందఱకో-ఇరాన్ లోని షా కు, డొమినియన్ రిపబ్లిక్‌లోని డువాలియర్ కు "పాపా" కు, "పాప" కు - నన్నయ నాలుగు వందలయేళ్ళ క్రిందనే చక్కని సందేశగుచ్ఛం సమర్పించారు. పాపం, తెలుగు రాక, వారికి అందులోని నిత్యసత్యం గోచరించలేదేమో!

ప్రభువు, ప్రజాపతి ఎలా ప్రవర్తించాలి అన్న విషయం పలురకాలయిన పాయలలో విశదీకరించాడు నన్నయ. మహాభారతం సభాపర్వం ప్రథమాశ్వాసంలో (25-56) పద్యాలు గమనించండి. ఇవి మన ఆధునిక పరిపాలనాశాస్త్ర సంబంధంగా కొన్ని ఉపశీర్షికల క్రింద విశ్లేషించవచ్చు.

ఒకటి : ఉద్యోగవిషయ నిర్వహణ. "నిఖిల నియోగ వృత్తులందు యోగ్యులయిన వారి" ని "వారిదయిన నేర్పెఱింగి" నియమించాలి. (25) "అర్థార్జనాది నృపకార్యముల" లో- ఉ. పన్నులు రాబట్టటంలో - వారిని "సుపరీక్ష" తో నియోగించాలి. (35) ఇక్కడ "సు" అన్న ఉప-అక్షరం ఎంతో సార్థకమైనది. ఇక ఉద్యోగులకు "తగు జీతములాయత్తము" చేయటమే కాక, "తమతమ కని యెడ తఱి, జీతముకానని" భటుడు "అవశ్యమునె గొనరించు" ను, "అతడు శక్రుడైన" ను. (37) (శివుడు,ఇంద్రుడు అయినా)

రెండు : ఆరోగ్యక్షేమము: వైద్యులు "జగద్ధిత బుద్ధి" తో సేవించాలి-సొంత సంపాదనకు కాదు. (33) ప్రజల "మానస శారీర రుజావళులకు" - చూడండి, ముఖ్యమైన మూడు అనారోగ్య బాధాస్థితులకు-"వృద్ధోపసేవ నౌషధ సేవ" చూస్తూ ఉండాలి వైద్యులు. (ఇన్సూరెన్సు మాట అవతల వస్తుంది.) (34)

మూడు : యుద్ధవిశ్రాంతులు (వెటరన్స్) కుటుంబాలు: "అని నీల్గిన వీరభటుల యనుపోష్యుల.....భోజనాచ్ఛాదనములు" "తఱుగక" యుండునట్లుగా కల్పించాలి.(39)

నాలుగు : లంచగొండితనం : "సేవాధ్యక్షులు"గా "నమ్మినవారి,"ని "మహనీయుల"ను, "హితుల" ను నియమించాలి. (30) మంత్రి అయినవాడు "రాజ పుత్రుల మహాధనవంతుల జేసి, వారితో నొడబడి పక్షమేర్పడగనుండ" రాదు. ఎందుకా, "ధనమెట్టివారికిం గడుకొని చేయకుండునె.....గర్వము, దుర్విమోహమున్ ?"(31)

అయిదు : పాలనాచాతుర్యం: "రాచకార్యభారం" ఎవరికి ఈయరాదు? "ధనలబ్ధుల ముచ్చుల గూర్చని వారలు....దుర్జనుల" కు! (40) శత్రువుపై దాడిచేసేముందు " సామాద్యుపాయంబు లొసగి సంప్రయోగము" చేయాలి. (54) ఇతర రాజులను గుఱించి "బాహ్యాంతరజనముల వలన" "సంతతము" పరికించాలి, "నిపుణచర నేత్రములన్" - గ్రుడ్డిగా కాదు, ప్రతిది నమ్ముచూ కాదు (48) "వార్త"కెంత ప్రాధాన్యం ఉన్నదో - ఆనాడే - అది సక్రమంగా "నిర్వహింప" వలయును (50). అదిలేక "అఖిల జనులు అంధకారమగ్నులు" అవుతారు. తాత్పర్యం - ప్రజలను గ్రుడ్డిగా ఉంచరాదు. ప్రభుత్వమును గూర్చి సరియైన నేరిమి కల్పించాలి.

ఆరు: ప్రభుత్వవిత్త సంగ్రహమము: "ఆయంబునందు నాల్గవభాగమొండె, మూడవభాగమొండె నందర్థమొండె గాని మిక్కిలి సేయగాదు వ్యయంబు." (46). వ్యయనియంత్రణమీది ప్రపంచబ్యాంకు కన్న ఎన్ని శతాబ్దాలముందో యీ హితం ఉపదేశింపబడింది. ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వరంగం అన్న ఉద్దేశ్యాల అంకురాలు చూడండి. "హీనులగు కర్షకులకు..... అనూనముగా ఋణము"లీయాలి ప్రభుత్వం. (43) ఏ విధమైన వ్యాపారరంగంలో ప్రభుత్వం దిగాలో స్థాలీపులాక న్యాయంగా ఇక్కడ సూచింపబడింది. కొందఱు పౌరవర్గాలకు "కరుణ"తో "పేదరికము వొరయకుండగ" ప్రోవాలి (46). క్రమంగా చెలామణిలో ఉన్న సంఘసంక్షేమభావానికి ఇది బీజం కాదా?

ఏడు: మానవికతాధ్యేయం : "కడిది శత్రువునైనను, సంగరరంగమున, శరణ" మనినచో కావవలెను. (44)

ఎనిమిది: ధ్యేయవిచక్షణ: "ధర్మార్థకామంబులొంగొంటి బాధింపకుండ నుచితము"గా పరివర్తించాలి. (25) నిశితంగా పరిశీలిస్తే యిందులో పరిపాలనా లౌకికస్థాయికి ధర్మధ్యేయస్థాయికి గల సంబంధం, వ్యత్యాసం సూచింపబడింది. రెండూ వాంఛనీయములే. కాని దేని గడి దానిదే అన్న పరమసత్యం ఇందులో దాగి ఉంది.

పై అంశాలను ఎంతగానో ప్రవచించి వ్యాఖ్యచేయవచ్చు, కాని నా రచనావిధానంలోని సంక్షిప్తతకు అలవాటుపడిన చదువరులను మనసులో పెట్టుకొని అలా చేయటం లేదు.

ఈ సందేశం నన్నయ ఎన్నో శతాబ్దాల వెనుక విరచించినా అందులో సర్వకాలీనత అన్న ఉన్నతగుణం ఉంది. తన "సారమతిన్" పద్యంలో వక్కాణించిన "జగద్ధితము" అన్న పదం తాను సర్వత్రా మనసులో ప్రముఖంగా ఉంచుకొన్నాడు అని చెప్పాలి.

ఈ సందేశం శీర్షికలోని ప్రఖ్యాత - కానీ గర్వులైన - దేశపాలకులే కాక ప్రస్తుతం ఆసుపత్రి - క్రెమ్లిన్ మధ్య విహారం చేస్తున్న రష్యన్ అధ్యక్షుడు

యల్ట్సిన్‌కు కూడా ఉపయోగకరమే. ముఖ్యంగా మొదటి అంశం, ఏడవది - చెచెన్‌వధాకాండ సందర్భంలో. ఇండొనీషియాలో సుహార్తో వారసుడు - సుమారు ఏడన్నర్థం పాలించిన అధ్యక్షుడు హబీబీకి కూడ ఏడవ అంశం ప్రత్యేకంగా వరిస్తుంది. ఈస్ట్ టీమోర్ సందర్భంగా. నాలుగవ అంశం సుహార్తోకు, తన వంశానికే కాక, ఆరోపణలను బట్టి పాకిస్తాన్‌లో ఇటీవల పదవినుండి దింపబడిన షానవాజ్‌కు, మొన్నమొన్ననే శిక్షింపబడిన ఒక మాజీ ఇటాలియన్ ప్రధానికి - ఇలా, ఓపిక ఉండి కన్నులు తెఱచి పరిశీలించాలే గాని, ఈ సందేశానికి అర్హులైన పరిపాలకులు వర్తమానంలో ఎందఱో ఉన్నారు.

ఈ సందేశాలు నన్నయ యిచ్చిన రచనామార్గంలో ఒక శ్లాఘ్య అంశం ఉంది. నారదుడు వచ్చి ధర్మరాజుతో ఈ విధంగా మాట్లాడుతాడు. "ఇలా నీవి ప్రవర్తిస్తున్నావు కాదా", "సేవింతె", "రక్షింతె", "సేయుచుండెదె", "నియోగింతె", "దుర్జనులంబనుపవుగా", "ఋణములిత్తె", "అనియవధరించితె", "వీక్షింతె", "వర్తిల్లుచున్నె ", "పరిహారంతె."

అంతేకాని, "ఇలా ప్రవర్తించాలి" అని అనడు. భేదం గ్రహించాలి. ధర్మరాజుకు ఇవన్నీ ప్రత్యేకంగా బోధించనవసరంలేదు అన్న ధ్వని ఉన్నది. అతడు ధర్మాధ్యక్షుని కుమారుడు గదా! అయినా, తెలియచేయవలసిన అగత్యం ఉంది. నారదుడు చెప్పవలెనని వచ్చాడు.

వారి సంభాషణ ధర్మరాజు పలికిన ఒక్కవాక్యంతో అంతమవుతుంది. "నా యధాశక్తి జేసి" "అనుష్ఠింతును". ఎంత కుదింపులో హృద్యంగా ముగిసింది ఈ సంభాషణ.

ఈ విధంగా తెలియజేయవలసిన బోధ నారదుడు చేశాడు. ఈ సరణిలో ధర్మరాజు అటులే అనుష్ఠిస్తున్నాడు అన్నట్లు తన బోధనా వాక్యాలు పొదిగాడు. ఆయన పరమత్వానికి జోహారుగా ధర్మరాజు ఒక్క వాక్యం పలికాడు " అనుష్ఠింతు"నని.

ఈ 32 పద్యాలలో నాలుగు వృత్తాలు, మిగత 28 దేశీయచ్ఛందాలే - సీసం, కందం, ఆటవెలది, గీతము. సందేశంలో పొదిగిన పదాలు చాలవఱకు చిన్నవి, తెలుగువి, తేలిక అయినవి - అయినా దాగిన అర్థం, ఉదాత్తమయినది. చూపులకు మామూలుగా కనపడే కొన్ని పదాలలో ఇమిడి ఉన్న అర్థం చాల లోతైనది. ధర్మార్థకామంబు "లొండొండు" బాధింపకుండ "వారిదైన నేర్పెఱింగి", "కాలము దప్పకుండగన్", "కడిది శత్రువునైనన్', "విద్వాంసులు బలసియుండ" ఈ విధమైన పదాల సంకలనంలో లాలిత్యంకూడా ఉంది.

చివరి వాక్యం. శీర్షికలో కొందఱు ప్రసిద్ధిచెందిన పేర్లు ఉపయోగించబడ్డాయి. నిజానికి ఇంకా ఎందఱకో - ఎన్ని దేశాలలోనో ఈ సందేశం అవసరం. నిరంతరం ఉపయుక్తం. ఇది మనం అంగీకరిస్తే, నన్నయ తలపోసిన కవితాగుణం - "జగద్ధిత" స్ఫోరకంగా ఉండాలి అన్నది - మనం నిరంతరం మనసులో పెట్టుకోగలం. .............................. ********

---

# తెలుగు సారస్వత సమూహం

ఈ సమూహం సభ 1999 నవంబరు 6న శ్రీ వేమూరి కృష్ణ యింటిలో జరిగింది. శ్రీ మతి అరుణప్రభ, శ్రీ మతి ప్రభ రఘునాథ్ ప్రార్థనాగీతాలు పాడి సభకు ఉదాత్త కేంద్రీకరణ కలిగించారు.

ఎప్పటివలెనే, శ్రీ మతి సుప్రభ సరస్వతీప్రోక్తమైన పద్యాలను వినిపించారు. ఇవేకాక "చెట్టు"ను కథావస్తువుగా తీసికొని ఎన్నో భౌతిక మానసికసత్యాలను విపులీకరించే వచనరచనకూడా చదివారు. దీనిమీద ఫలవంతమైన చర్చ జరిగింది. శ్రీ మూర్తిగారు పూలు, ఆకులు, అమెరికాలో వీటి రాకపోకల వరుసలను చమత్కరిస్తూ, కొన్ని మానసిక నైజాలను అదేవిధంగా చూపారు. ఇవి రెండు - కొంత కుదింపులో - కలిపితే చక్కనివ్యాసం అవుతుందని సభికులు అభిప్రాయపడ్డారు.

శ్రీ మతి జనని కృష్ణ "నదీమతల్లి" అన్న గభీరమైన వ్యాసం - ఎంతో నిశితంగా తయారుచేసినది చదివారు. స్త్రీకి గల ప్రధాన ప్రాముఖ్యం తన మాతృమూర్తిత్వంలో ఉన్నదని చూపారు. చర్చలో స్త్రీ యొక్క వ్యక్తిత్వం, ప్రత్యేక అస్తికత కూడ వక్కాణిస్తే బాగుంటుందని కొందఱు అభిప్రాయపడ్డారు. ఒకవిధంగా ఇది కష్టం కాదు, తన వ్యాసానికే. తాను కథాపాత్రగా తీసికొన్న "గంగ" నిజంగా శివునినెత్తిన గదా తిష్ఠవేసుకొన్నది! అంతేకాదు, ఆమె సోదరి పార్వతి కేవలం శక్తియే శివుడి అర్ధశరీరమే ఆక్రమించింది!

శ్రీ భావరాజు మూర్తి "రఘునాథ్"ను, "పోప్" ను రెండుపాత్రలుగా చిత్రించి, తన సహజ హాస్యరసం నిరూపించుకొన్నారు. తరువాత "కార్మియా", "రుకా" పదాలతో మఱొక వ్యాసం వినిపించారు. కార్మియా అమెరికాకు, రుకా కారుకు నిలుస్తాయి తన వ్యాసంలో అక్షరాలు త్రిప్పితే.

శ్రీ కాశీనాథుని మహేశ్వరప్రసాద్ సంస్కృతంలోను, తెలుగులోను మందాక్రాంతం, శార్దూల విక్రీడితం, ఉత్పలమాల, మత్తేభం, ఉపజాతి వృత్తాలను ఉపయోగించి పంచరత్నాలు వ్రాసి తన సతీమణి శ్రీ మతి రత్నగారిచే వేమూరి వేంకటరామనాథంకు ఆయన జన్మదినశుభాకాంక్షగా అందజేశారు. అ వృత్తాలలోని శ్రావ్యపద సంకలనం, భావం సభికులను ముదావహంగా చేసింది.

శ్రీ కిడాంబి రఘునాథ్ శ్రీ రామనాథంకు తనకు గల "రజతోత్సవ వయస్క మైత్రి"ని గుర్తుచేస్తూ, తాను సంపాదకుడుగా ఉన్న "తెలుగు జ్యోతి"లో ఎన్నో ఏండ్లుగా ప్రచురింపబడుతున్న "మెఱుపుల" లోని నర్మగర్భితార్థప్రయోజనం వివరించి తన విమర్శ, విచక్షణ నైశిత్యం నిరూపించుకొన్నారు.

శ్రీ మతి వైదేహి శశిధర్ "నీలిమేఘం" అన్న వచనకవిత వినిపించారు. అందులోని భావధార్ఢ్యం, పదసంకలనంలోని విశిష్టత సభికులనాకర్షించింది. ఆమెవాడిన "గుబురు మబ్బులు" అన్నపదం మీద కొంత చర్చ జరిగింది కవితాగ్రహణాత్మకంగా.

శ్రీ రఘునాథ్ శ్రీ యస్. రాజేశ్వరరావు - ఇటీవల పరమపదించిన అత్యుత్తమ సంగీత దర్శకుని - మీద ఒక చక్కని సీసం వ్రాసి వినిపించారు. ఆ దర్శకుని అనితరసాధ్యమైన ప్రతిభను విశదీకరించారు.

శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణ వాల్మీకిరామాయణంలోని లోతు, రసం పుష్కలంగా ఊరుతుండటం, అందులో చదువరి ఈదుకపోవటం మొదలైన విషయాల మీద ప్రసంగించారు. వ్యాసుని ఉపమలు, మాటలలో చిన్నవి భావంలో అగాధమైనవి కొన్ని వినిపించారు. శ్రీ భుజంగరాయశర్మ వ్రాసిన వ్యాసాలలో వ్యాసుని గుఱించినవి చదివి వాటి సంపూర్ణ అర్థం విపులీకరించారు.

శ్రీ వేమూరి కృష్ణ ఒక వ్యంగ్యవ్యాసం చదివారు. ఒక అతిథిని స్టేషనులో కనిపెట్టి తీసుకవచ్చే బదులు మఱొకడిని తీసుకరావడంలో ఎలా తటస్థించిందో సూచించారు.

ఇంకో కవివరేణ్యులు ఇంగ్లీషులో చక్కని పద్యాలు చదివారు. వారు ఈ సభలకు రావడం ఇదేమొదలుకాని ప్రాతకాపు అనిపించారు.

ఆ సాయంత్రం జరిగిన సభలో చర్చలు ఎంతో సారస్వతోత్సుకతతో జరిగినాయి. రచనలేకాక చర్చలు ఎంత ముఖ్యమో తెలిసింది. సభ్యులు - మన సముహం సంప్రదాయంలో - సహృదయంతో విమర్శలు చేయడం, వాటి వలన అందఱకు అనందం కలగడం సంభవించింది.

సభ యింక ఎంతసేపైనా జరిగేదే - అంత ఆకర్షణీయంగా ఉంది. కాని భోజనం ఉన్నదికదా! శ్రీ మతి సుజాత వేమూరి నిర్వహించిన విందులో అందరూ పాల్గొన్నారు. వంటకాలలో మీకేదిబాగుంది అంటూ ఒకరినొకరు ఒద్దికగా నవ్వుతూ ప్రశ్నించుకున్నారు.

సమూహసభ్యులకు సాంఘికసంతోషం కల్గించే రెండు కేకులు, జ్యోతులతో బహుకరించబడినాయి. ఒకటి శ్రీ రామనాథం జన్మదినసందర్భంగా, రెండవది శ్రీ కృష్ణ - సుజాతల వివాహ వార్షికోత్సవ సందర్భంగా... (సంకలనర్త... వేమూరి వేంకట రామనాథం.)

(ఈ సంకలనం కొంచెం ఆలస్యమయినా పాఠకులకు తెలియజెప్పాలని ప్రచురిస్తున్నాం. ఇందులో పాల్గొన్న యిద్దరి పేర్లు తెలియలేదు. తరువాత ప్రచురిస్తాం......కి.ర.)

# తరతరాల స్త్రీల పరాజయ గాథ

-- మల్లాది సుబ్బమ్మ

'మగువను మగవారితో సమానం చేస్తే ఆమె అతనికంటే అధికురాలు అవుతుంది' అన్నాడు సోక్రటీస్ విషపానీయం సేవిస్తూ. బహుశ తన భార్య పరమ గయ్యాళి కనుక ఆ అపోహ కలిగి ఉండవచ్చు." వేసక్టమీ ఆపరేషను చేయించుకోండని సలహా ఇస్తే "కష్టాలకు, బాధలకు, బాధ్యతలకు అలవాటు పడ్డ దాన్నే చేయించుకోమనండి. అది చస్తే పిల్లలను పుట్టించలేని నాకు రెండో పెళ్ళికి పిల్ల నెవరిస్తారండి" అన్నాడొక ఘరానా పెద్దమనిషి. "ఏమండీ మీరు పోతేనో" అంటే, "తప్పు, తప్పు అశుభం పల్కరాదంటుంది భారత నారీమణి". ఇదే మన సంస్కృతి. మన ఆడవారి మనస్తత్వం. దీనికి మూలకారణ మేమిటి అన్నప్పుడు దానికి చాలా చారిత్రక గాథ వుంది. మానవుడు పాశవిక దశనుండి పురోగమించినా, ఒకనాటి అసాధ్యాలు ఈనాటి సాధ్యాలుగా మారినా, స్త్రీ జాతి మాత్రం దరహం మీద నిద్రాణంగానే వుంది. ఈ పరిస్థితి మారి భారత నారీలోకానికి జాగృతి కలిగేది ఎలా? ఎప్పుడు ? అనేది నేటి ముఖ్య సమస్య.

పురాణ కాలం నుండి మనువు వరకు, మనువు నుండి నేటి వరకు స్త్రీని ఆటబొమ్మగా ఎంచి, అబలగా తలిచి కడపటి స్థానాన్ని ఇచ్చారు. స్త్రీకి నిర్దేశించిన బాధ్యతలు గృహ నిర్వహణ, శిశుపోషణ. పాతివ్రత్య పరిపాలన. పరిపాలనాది కీలకస్థానాలన్నీ పురుష పరమైనాయి. ఇది నాటినుండి నేటివరకు నడుస్తున్న చరిత్ర. "అయ్యో ఆడపిల్లేనా, ఆడదే పుట్టిందే ఖర్మ" అంటుంది బామ్మ. "వంశోద్ధారకుడు పుడతాడని ఆశిస్తినే" అని తహతహలాడతాడు తాత. "ఈ కరువు కాటకాలలో ఎలాసాకేది ఈ ఆడసంతుని?" ఇది తండ్రి ఆవేదన. ప్రసవ వేదనకంటే ప్రమాదంగా భావిస్తుంది తల్లి. "ఇవే స్త్రీ పుట్టుకకు నాంది ప్రవచనాలు. తదాది నాసిరకం జాతిగా పెంచబడుతుందా పిల్ల. "నీవు ఆడదానివి. అదుపు ఆజ్ఞల్లో మసలుకోవాలి సుమా. నీవు పుట్టింటికి మెట్టినింటికి పేరు ప్రతిష్ఠలు తేవాలి. భర్తకు, అత్తమామలకు లోబడి బ్రతుకుటే నీ జీవిత ధ్యేయం కావాలి ఇదీ శిక్షణ. నేను ఆడపిల్లను అబలను" అని అనుక్షణం గుర్తుచేసి వాతావరణంలో పెరుగుతుందాపిల్ల. ఆడవారి నీతులు, వారి నడత, వారి క్రమశిక్షణ అన్నీ వేరుగా వుంటాయి. మూసపోసిన జీవితం, చిగురించని యవ్వనం. ఆచారాలను, సంప్రదాయాలను తలదాల్చడంలాంటి ఆ మనస్తత్వం జీవితాంతం మరువలేనంతగా ఆ నరనరాల్లో నాటుకు పోతుంది. పొరపాటున ఎదురు తిరిగితే మగరాయుడిలా అంత తలబిరుసా? అని నోరు మూయిస్తారు. ఆ నాటిన విత్తు మహా వృక్షమై శాఖోపశాఖలై ఫలపుష్పాదుల నిస్తుంది. అంటే మళ్ళీ అలాంటి మనస్తత్వంతోనే తన పిల్లను పెంచుతుంది. ఇదొక విషవలయంగా తయారైంది.

బాల్యం నుండి అమ్మాయికి ఇంట్లో పనిపాటలు, అణకువలు, మర్యాదలు, మన్ననలు నేర్పిస్తారు. కొద్దిరోజుల విద్యాభ్యాసంలో (ఆడపిల్ల స్కూళ్ళలో) కుమారి శతకం, రుక్మిణీ కల్యాణం, పతివ్రతల కథలు (సీతా, సావిత్రి, దమయంతి, చంద్రమతి) లాంటివి చదివిస్తారు. ఈ విద్యతో ఆమె భావిజీవితానికి పునాదులు పడతాయి. పతియే పరమదైవమని, అతని ఆరాధనే తనకు శిరోధార్యమని, అతడు క్రూరుడైనా, దుష్టుడైనా, త్రాగుబోతైనా, వ్యభిచారియైనా అతనే ప్రత్యక్ష దైవమని, అదే భారత నారీ సంస్కృతి అనే విశ్వాసం ప్రబలుతుందా చిన్నారి మెదడులో. ఇంతటితో చదువుకు స్వస్తి. "ఉద్యోగాలు చేస్తుందా? ఊళ్ళేలుతుందా ఆడదానికి చాకలిపద్దు చాలదా.". ఇంకా ఈ రొమ్ముమీద కుంపటిని దింపుకోకపోతే మనం భరించలేమని వరాన్వేషణకు ఉపక్రమిస్తారు. "పాడగలవా, పనిపాటలు చేస్తూ అత్తవారిని మెప్పిస్తూ వారి కుటుంబానికి సేవచేయగలవా?" లాంటి ప్రశ్నలతో మగధీరులు వస్తూ పోతూ వుంటారు. ఏ పిల్లయినా ఎదురు ప్రశ్నవేస్తే ఇక ఆ పిల్లని జీవితంలో మాయని మచ్చగా "అది బరితెగిన ఆడదిరా దాన్ని పెండ్లాడేకంటే గుక్కెడు విషం త్రాగటం మంచిదిరా" అంటూ ప్రచారం చేస్తారు. చివరికామె అణుకువలు నచ్చితే ఫరవాలేదు. కట్నకానుకల బేరాలు కుదిరితే, పెండ్లివారు తమ వ్యక్తి విలువ అంతస్తులవారి జమకట్టి అమ్ముడుపోతారు పురుష పుంగవులు. అప్పో సప్పో తెచ్చి కట్నం సమర్పించి, అమ్మాయిని అల్లుడికి ధారపోసి ధన్యులవుతారు. ఇంతటితో ఆమె కన్నె చెరకు విముక్తి లభిస్తుంది. తమ బరువు బాధ్యతలు, తాము వదిలించుకొని ఈ బరువును ఆ యజమాని చేతిలో పెట్టి "ఇక ఈమె నీ సొత్తు. పాలముంచినా, నీటముంచినా నీవే దిక్కు" అని అప్పగించి తప్పుకుంటారు తల్లిదండ్రులు.

కొత్త అభిరుచులతో, నూతన అనుభూతులతో తీపి, చేదు, కలిపిన వేపపువ్వు పచ్చడిలా ప్రారంభమవుతుంది మూడవదశ. స్త్రీకిది జీవితంలో ముఖ్యభాగం. ఇందులోని వడిదుడుకులు, కష్టసుఖాలు వర్ణనాతీతం. 'ఇల్లు నాది, కుటుంబం నాది, భర్త నావాడు. నేను లేకుంటే క్షణం జరగదు.' అనుకుంటూ వెట్టి చాకిరీ చేస్తుంది. పతి అడుగుజాడలలో అతని కోర్కెలు, ఆశయాలే, తనవిగా భావిస్తూ, ఇల్లే స్వర్గమని భావించి కూపస్థ మండూకపు స్థితిలో ఉంటుంది. అతనికి పరిచర్య చేస్తూ, పెడితే తింటూ. కొడితే పడుతూ, అతనే సర్వస్వమని నమ్మి తన, ధన, మాన, ప్రాణాలర్పిస్తుంది భర్తకు. పొలం. పశువులతోపాటు భార్యా పిల్లలు అతని ఆస్తి అవుతారు. ఆమె గొడ్రాలైతే అతను మళ్ళీ వివాహమాడవచ్చు. మరి అతను నపుంసకుడైతేనో! ఆమె ఆత్మాభిమానాన్ని చంపుకొని కుటుంబ శ్రేయస్సుకై తనను తాను త్యాగం చేసుకోవడమే పాతివ్రత్య నిర్వచనం. కుష్ఠువాడైన భర్తను వేశ్యవద్దకు మోసు కెళ్ళిన సుమతే ఆమెకు ఆదర్శం. పితృయ పాలనలో పిల్లలు ఫలానా రామయ్య కొడుకునంటారేగాని సీతమ్మ బిడ్డనని చెప్పలేరు. వ్యభిచారం జరిగితే "అది చెడింది. దాని బ్రతుకు బండలుగాను, సర్వనాశనమైంది" అంటుంది సంఘం. "అది పతితరా, కులటరా, వాడికేం మగధీరుడు" అంటారు స్త్రీలు సైతం. స్త్రీ శీలం ప్రాణంకంటే గొప్పదట. మరి పురుషుడి శీలానికసలు విలువలేదా? బాగుంది వరుస. ఒకరికొకనీతి, మరొకరికి ఇంకొక నీతి -- ఇదేనా సమానత్వ చిహ్నం. పావలా సినిమాకు, పైసా ధర్మానికి. పది పైసల పూలకు పురుషులపై ఆధారపడుతున్నవారు మన మహిళలు. అలా ఆజన్మాంతం పరాధీన బ్రతుకు బ్రతుకుతూ ఉత్తమ ఇల్లాలని, మహా పతివ్రతయని అనిపించుకోవాలని నాటి స్త్రీలే కాదు ఈనాటి మహిళలు కూడా ఆకాంక్షిస్తున్నారు. "నీపై నాకు సర్వాధికారాలున్నాయి. నేను నిన్ను భరించే వాణ్ణి" అని మొగుడనే ధీమాతో ఆజ్ఞాపిస్తే గతిలేక శరీరాలనప్పగించే స్త్రీలు కోకొల్లలు. వ్యతిరేకించిన స్త్రీ వ్యక్తిత్వాన్ని చంపుకొని దిక్కుమాలిన జీవిగా బ్రతకాలి లేదా చావాలి. కాని ఆఖరికి పుట్టింట్లో కూడా ఆమెకు చోటు దొరకదు. జీవిత ముఖ్య భాగమయిన యవ్వన దశంతా కుటుంబ చికాకులు, పెద్దల ఒత్తిళ్ళతో గడచిపోతుంది. స్వేచ్ఛా సమానత్వాలన్నా, హక్కులన్నా ఆమెకు అర్థం కాకుండా, వాటిని ఆశించకుండా ఒక పూజా మందిరాన్ని కట్టించి దానికి ఆమెను అధిపతిని చేస్తారు. "నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి" అని స్త్రీకి యావజ్జీవ పరాధీనత కల్పించాడు మనువు. ఆమెకు అనేక ఆంక్షలు, కఠిన నియమాలు నిర్దేశించాడు. అవే సాంఘిక నియమాలై క్రమేపి మనుధర్మ శాస్త్రమని ప్రామాణికత కల్గించారు. అలా శతాబ్దాల తరబడి ఆమెకు 'బ్రెయిన్ వాష్' చేయబడి ఇష్టపూర్వకంగా బందీ అయింది. మనువు బిగించిన మలిన శృంఖలాలను ఖండించి స్త్రీలే విముక్తి పొందాలి. సంఘ నియమాలు అనే కబంధ హస్తాలనుంచి వారికి వారే బయటపడాలి. స్త్రీజాతి తన పునర్వికాసాన్ని అవసరం వస్తే విప్లవాల ద్వారానైనా పొందగలగాలి. పురషాధిక్యత తగ్గకుండా, ఈనాడున్న కుటుంబ వ్యవస్థ పునాది కదలకుండా స్త్రీకి ప్రగతి రాదు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో స్వేచ్ఛా సమానత్వం రానిదే ఆమెకు వ్యక్తి వికాసం లేదు. దీనికి ముందుగా స్త్రీలలో మానసిక దాస్యవిముక్తి కలగాలి. కనుక స్త్రీలే మారాలి.

(మిగతా 25వ పేజీలో)

# నవ్వుల జల్లు

-దూసి ధర్మారావు, తెలుగుజ్యోతి ప్రత్యేక విలేఖరి, **Srikakulam, AP**

'బహుధాన్య' ఉగాది సందర్భంగా అందరినీ కడుపుబ్బ నవ్వించీ, ఏడాది పొడుగునా తెలుగు వాళ్లంతా నవ్వుతూనే గడిపేట్టు చేయాలనే సదాశయం ఆకాశవాణి విశాఖపట్టణం కేంద్రం వారికి కలిగింది. 'నవ్వుల జల్లు' పేరుతో ప్రసిద్ధులైన హాస్య రచయితలనందరినీ ఆహ్వానించి వారి హాస్యరచనలను కళాభారతిలో వినిపించి ఆ కార్యక్రమం ఉగాది పూటా రేడియోలో ప్రసారం చేస్తున్నారు. అందరూ సినిమారంగానికి చెందిన హాస్య రచయితలే కావడంవల్ల, రెండు ఆడిటోరియమ్‌లు కూడా పట్టని జనం వచ్చినా శాంతిభద్రతలకు భంగం కలుగకుండా ఆసాంతమూ వినీ, చూసీ, నవ్వీ ఆనందించారు.

మొదటగా భమిటిపాటి రాధాకృష్ణ తమ హాస్య రచన వినిపించారు. ఓసారి తమ తండ్రిగారికి వచ్చిన కవరు చింపి లేఖ చదివారట. అది చూసిన తమ తండ్రి కోపగించుకొని 'నీకు ఏదో ఆఫీసులో రోజూ కవర్లు చింపి ఉత్తరాలన్నీ వరుసలో పెట్టి అధికారుల టేబుల్ మీద పెట్టే బంట్రోతు ఉద్యోగమే వస్తుందని వ్యంగ్యంగా కోపగించుకున్న కథను చమత్కారంగా చదివి హాస్యం కురిపించారు.

రావికొండలరావు రకరకాల వ్యక్తుల సంభాషణా వైచిత్రిని సోదాహరణంగా వివరించిన తీరు నవ్వించింది. 'మాటా-మంతీ' గురించి చెబుతూ కొంతమంది మాటకీ మాటకీ నెలదూరం చేసి మాటాడతారట అందువలన వారిది మాటా మంతీకాదు. దానిని మాటా - మంత్లీ (Monthly) అనాలట.

మరికొంతమంది అన్న ప్రశ్నలే వేస్తారు. అది వారి అలవాటు. 'ఈమాట విన్నారూ? ఏ మాట...?' 'ఆ ఊరెళ్ళినప్పుడూ.... ? ఏ ఊరు ?' 'ఇటుచూశారూ ? ఎటు ?' ఇలా.

కొన్ని సంభాషణలు అసమాపక క్రియలతో పరిశుద్ధమైన రబ్బరులా సాగడమేగాని వాటికి ముగింపు ఉండదు. 'నువ్వు ఆ పనిచేసిరా' పని చేసీ.. ? భోజనం చెయ్యి. భోజనం చేసీ... ? బజారుకెళ్ళు... వెళ్ళీ ? 'కూరలుకొను' .... కొనీ...? సినిమాకెళ్ళు... సినిమాకెళ్ళీ ? సినిమా చూడు... చూసీ... ? ఇంటికిరా. ఇంటికొచ్చీ.. ? నీ ఇష్టమొచ్చినట్లు చావు. చెప్పేవారి సహనం చచ్చిపోయిన తర్వాత ఆ సంభాషణ అలా ముగుస్తుంది.

ఒకావిడ 'ఈ తమాషా విన్నారూ పిన్నిగారూ? అని ప్రారంభించి అరగంట అవీ ఇవీ చెప్పినా అందులో తమాషా ఏమిటో అర్థంగాక వినే ఆవిడ బిత్తరపోతుందట.

సినీ దర్శకులు జంధ్యాల తన బోడిగుండు కథ చెప్పి నవ్వించడం ప్రారంభించారు. 'బాబూ! నా బోడిగుండు హాస్యంలో భాగం కాదు. నిన్ననే తిరుపతి నుండి వచ్చాను. తిరుపతి క్షురకుడి మీద కొన్ని జోకులు పేల్చారు. తను కొండెక్కే బస్సులో కండక్టరుకీ మరో ప్రయాణికుడికీ మధ్య జరిగిన సంభాషణ చెప్పి అందరినీ నవ్వించారు.

కండక్టరు : టికెట్, టికెట్.
ప్రయా : నేను టికెట్ కొననండీ
కండ : ఏం ?
ప్రయా : టికెట్ కొనకుండా కొండకొస్తానని మొక్కుకున్నాను.
(సభ నవ్వుకుంది).

తెలుగు వాళ్ళ జీవితంలోని సీరియస్‌నెస్ గురించి వివరిస్తూ ధృతరాష్ట్రుడు బహుశా తెలుగువాడై ఉంటాడు అని చమత్కరించారు. ఆ తర్వాత 'పనిమనిషి' ప్రహసనం సుదీర్ఘంగా సాగినా శ్రోతలకి గిలిగింతలు పెట్టలేకపోయింది.

అవసరాల రామకృష్ణారావు 'ఇక్కడంతా క్షేమం' అనే లేఖ చదివారు. మీ మామయ్యకి కారు ఏక్సిడెంట్ అయింది. కారూ బాగానే ఉంది. రోడ్డూ బాగానే ఉంది. మీ మామయ్య ప్రాణం ఒక్కటే దక్కలేదు. ఇక్కడంతా క్షేమం. మీ మరదలు తలకి గుమ్మం తగిలి ఆసుపత్రిలో ఉంది. నెత్తురెక్కించాలని డాక్టర్లు అంటున్నారు. ఇక్కడంతా క్షేమం. మీ చిన బాబయ్యగారింట్లో దొంగలు పడి. సర్వస్వం దోచుకుపోయారు. ఈయన దొంగలవెంటబడ్డాడు. దొంగ పెద్దరాయి విసిరి కొట్టాడు. కాస్తలో కపాల మోక్షం తప్పింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయినా అంతాక్షేమం.

ఒక ముఖ్య సమాచారం. మన బాబిగాడి పరీక్ష ఒకే ఒక్కమార్కులో పోయింది. ఆ పేపర్లు దిద్దినవాడెవడో వీడికి శత్రుసంఘంలో వాడై ఉంటాడు. వీడు ఆత్మహత్యా ప్రయత్నం చేసుకున్నాడు. అయినా అంతాక్షేమం.

చదవడంలోని చమత్కారం నవ్వు పుట్టించింది.

శ్రీమతి వాడ్రేవు వీరలక్ష్మీదేవి. ఈమె లెక్చరర్సుకి విద్యార్థులు నిక్‌నేమ్స్ పెట్టడం గురించి కాకుండా తనే విద్యార్థులకు ఎలాంటి పేర్లు పెట్టారో చెప్పే ప్రహసనం బాగుంది.

'సుబ్బారావు' అనే లెక్చరర్‌కి 'డబ్బారావు' అని పేరు పెట్టారట విద్యార్థులు అది ఎంత ప్రమాదకరమయినదంటే, ఇంట్లో అతని భార్య పాల'డబ్బా' అయిపోయిందండీ అనడానిక్కూడా భయపడేదట. అలాగే 'జింబో' 'ఒంటె' లాంటి పేర్లు విద్యార్థుల తెలివితేటలకి మచ్చుతునకలు. ఎప్పుడూ సీరియస్‌గా కసురుకుంటూ ఉండే తనని 'బ్యాండిట్ క్వీన్' అని పిలిచేవారట.

ఈమెకు కోపం వచ్చి విద్యార్థులకు తనే నిక్‌నేమ్స్ (సర్వనామాలు) పెట్టి ఏడిపించాలని కొత్త ప్రయోగం ప్రారంభించారట. ఓరోజు తెలుగు నోట్స్ చెపుతూ 'క్ష్మాధరుడు' అనే మాట డిక్టేట్ చేశారట. ఎలా రాస్తున్నారో చూద్దామని క్లాస్‌లో అలా తిరుగుతూ ఓ వైపు చూశారట. వాడు 'కషమధరుడు' అని రాశాడు. మరొకడు 'కమషధరుడు' అని రాశాడు. వారిద్దరికీ అవే పేర్లు నిశ్చయించి. మరో పుస్తకంలోకి వంగి చూస్తే 'క్షాధరుడు' కనిపించాడట. 'ఏమోయ్! క్షాధరా!' కులాసానా అని పలకరించారట. 'ఇవన్నీ చూసుకుంటూ వెళుతూ నేను ఏపేరు డిక్టేట్ చేశానో నేనే మరచిపోయాను' అన్నప్పుడు చమత్కారానికి సభ నవ్వింది.

క్లాస్‌లో ఓ ముఠానాయకుడి పేరు కె. వెంకటరాయుడు అతని నోట్స్ మీద కె.వి. టొరాయిడ్ అని రాశాడు. ఆ కుర్రాడిని ఏమోయ్ 'టొరాయిడ్' అని పిలిస్తే ఏదో రష్యాకవి పేరు ఆమెకి గుర్తొచ్చింది.

ఓ రోజు ఆఖరి బెంచీలో నిద్రపోతున్న కుర్రవాడిని లేపి 'నీ జీవితాశయం ఏమిటి?' అని అడిగితే, 'ఐఎస్ టాపర్ కావడం' అన్నాడట. ఆ రోజునుంచీ వాడిని అందరూ 'టాపర్‌గాడు' అని పిలవడం ప్రారంభించారట. ఆ రోజు నుంచీ అందరూ ఆఖరి బెంచీలోకి వెళ్ళి నిద్రపోతారేమోనని ఆమెకి భయం వేసిందట.

చాలా సంవత్సరాల తర్వాత వాళ్ళలో ఒకడు నిన్ననే బస్‌లో కనిపించాడు. ఏమోయ్ ! క్షాధరా! కులాసానా? అని పలకరించాడు. సంతోషించాను. కానీ వాడు కూడా నన్ను చూసి '(హ)అమ్మ బ్యాండిట్ క్వీనూ!' అనుకోకుండా ఉంటాడా! అని ముగించారు.

'ఆదివిష్ణు' రెండు హాస్యకథలు చెప్పి బాగానే నవ్వు పుట్టించారు. తనూ జీడిగుంట రామచంద్రమూర్తీ ఓ సినిమా ప్రొడ్యూసర్ ఇంటికి హాస్యకథ సినిమాకోసం వినిపించడానికి వెళ్ళారు. ఆ కథ అంతకు ముందే చాలామందికి వినిపించారు. వాళ్లంతా కడుపు చెక్కలయ్యేట్టు నవ్వారు. ఈ ప్రొడ్యూసర్ హాస్యకథ కావాలని కబురు పెడితే వెళ్ళి వినిపించారు.

ఆ కథలో ఉన్న హాస్యానికి నిర్మాత చలించడం వేరు. లోపలికి వెళ్ళి వచ్చి మళ్ళీ కథ చదవమంటున్నాడు. మళ్ళీ చెప్పారు. చెబుతున్నారు. ఎంతమందికో నవ్వు పుట్టించిన ఈ కథ ప్రొడ్యూసర్‌ని కదిలించలేదు. మళ్ళీ లోనికి వెళ్ళాడు. ఇలా చాలాసార్లు లోపలికి వెళుతున్నాడు. కొంతసేపుండి మళ్ళీ బయటకు వస్తున్నాడు. కథ సీరియస్‌గా వింటున్నాడు. నవ్వడం మాత్రం లేదు. ఇదంతా చూసి విసిగిపోయి ఈసారి ప్రొడ్యూసర్ లోపలికి వెళ్ళినప్పుడు ఆదివిష్ణు కూడా చాటుగా వెంట వెళ్ళారు. ఆయన బాత్‌రూంలోకి వెళ్ళి ఎవరికీ తెలియకుండా

సీక్రెట్‌గా పెద్ద నవ్వు నవ్వేసి బయటకు వచ్చి కూర్చొని కథ వింటున్నారు. ఈ విషయం ఆదివిష్ణు జిడిగుంట రామచంద్రమూర్తికి చెప్పారు.

జీ.రా.మూర్తి : అదేమిటి ? మనం కథ చెప్పినప్పుడు నవ్వకుండా లోపల బాత్‌రూమ్‌లో నవ్వుకోవడం ఎందుకూ?

ఆదివిష్ణు : మన ముందు నవ్వితే మనకి డబ్బులివ్వవలసి ఉంటుంది కదా! (అందుకు సభ ఫెళ్ళుమని నవ్వింది).

ఆదివిష్ణు చదివిన 'భార్యచాటు భర్త' ప్రహసనం శ్రోతలను అనేకసార్లు నవ్వించింది.

మగవాడి బతుకు అరిటాకు. ఆడదాని బతుకు ముల్లులాంటిది. ఎట్నించి ఎటొచ్చినా అరిటాకుకే నష్టం. అయితే మగరాయుళ్ళం కాబట్టి బడాయికోసం ఆ సామెత అటునుండి ఇటుగా ప్రచారం చేసి సంతోషిస్తున్నాం. అయ్యగారు జిల్లాలో పెద్దపులి. కాని భార్యముందు పిల్లి. పుస్సీక్యాట్. పురాణ పురుషుల పేర్లు ముందు స్త్రీతోనే ప్రారంభం అవుతాయి. 'సీతారాములు' 'రాధాకృష్ణులు' . అంతేకాని 'రామసీతా' 'కృష్ణరాధా' అని ఎక్కడా లేవు. శ్రీకృష్ణుడు సత్యభామ ముందు అప్తాల్. కొండొకచో వామ పాదమున అతని శిరస్సు తన్నినా అది బెడ్‌రూం సీక్రెట్.

'ఇంత చెప్పాలా? మీ ఆవిడ ఖచ్చితంగా పుట్టింటికి వెళ్ళి ఉంటారు. అందుకే మీరు నిర్భయంగా మా నవ్వులజల్లుకి వచ్చి హాయిగా నవ్వుకుంటున్నారు. భార్య గత జన్మలో బద్ధ విరోధి. ఆ జన్మలో నిన్ను ఏమీ చెయ్యలేక ఈ జన్మలో నీకు భార్యగా పుట్టి వుంటుంది.

నీ పెళ్ళి శుభలేఖ అంటే అది అరెస్ట్ వారెంట్. నువ్వు జీవితంలో మూడుముళ్ళు ఒకేసారి వేసి మురిసి పోతావు. కాని ఆమె నీకు రోజుకో ముడి (చిక్కు) వేసి నువ్వు గిలగిలా కాళ్ళూచేతులూ తన్నుకుని చస్తూ ఉంటే చూసి సంతోషిస్తుంది.

అందుకే రాత్రి పదిగంటలవరకూ ఆఫీసే శరణాలయం. అందువల్ల ఈ బాధ తప్పుతుంది. ఆఫీసులో మంచి పేరూ వస్తుంది.

రెండు మంచి జోకులూ, రెండు ఇంటర్వ్యూ కథలూ చెప్పి నవ్వించిన వాళ్ళలో సినీకవి కాశీవిశ్వనాథ్ ఒకరు.

1. అరవైఏళ్ళ ముసలమ్మ బిచ్చగాడికి ఓ రూపాయి దానం చేస్తుంది.

బిచ్చగాడు : దరమతల్లీ! రూపాయిచ్చి పున్నెం కట్టుకున్నావు. చచ్చి నీకడుపున పుడతానమ్మా!

ముసలి : నా రూపాయి నాకు తే (వాడి చేతిలో రూపాయి లాక్కొని) ఎవడ్రా నువ్వు? నా భర్త చచ్చిపోయి 20 ఏళ్ళు దాటి పోయింది. ఇప్పుడు నువ్వు మళ్ళీ నా కడుపున పుడితే లోకం ఏమనుకుంటుంది ? నీకు రూపాయీ ఒద్దు. నాకు కడుపూ ఒద్దు.

2. గంగిరెద్దుల వాడు : భోజరాజుకీ దండం పెట్టు, కాళిదాసుకీ దండం పెట్టు!

జమీందారు : నీకు వెయ్యిన్నూట పదహార్లు బహుమానం ఇస్తా. (ఎప్పటికీ ఇచ్చే సూచనలేం కనిపించలేదు)

గంగి : ఏది బాబయ్యా! మాటే అన్నారు. సొమ్ము తెప్పించలేదు.

జమీ : అవున్రా! నేను భోజరాజుననీ కాళిదాసుననీ కొంతసేపు అనుకునేట్టు చేసి నా మనసుకీ చెవులకీ ఆనందం కలిగించావు. అలాగే నీకూ వెయ్యిన్నూట పదహార్లిస్తానని చెప్పి నీ చెవులకీ మనసుకీ ఆనందం కలిగించాను. అంతే.

3. కోసలదేశ రాజ్యానికి మంత్రి పదవి ఖాళీ అయింది. ముగ్గురు అభ్యర్థులను రాజు పిలిపించాడు.

రాజు : మన రాజ్యంలో ఎన్ని కాకులున్నాయి ?

1వ అభ్యర్థి : కాకుల్ని లెక్కపెట్టడం మూర్ఖత్వం మహారాజా!

2వ అభ్యర్థి : ఒక కాకిని చంపి పడేస్తే అన్ని కాకులూ వాల్తాయి. అప్పుడు లెక్క పెట్టవచ్చు.

3వ అభ్యర్థి : మన రాజ్యంలో 29, 731 కాకులున్నాయి మహాప్రభూ!

రాజు : వందో రెండొందలో ఎక్కువ ఉంటే నీ లెక్క తప్పవదా?

3వ అభ్యర్థి : నేను గంట క్రితం లెక్కపెట్టాను ప్రభూ! ఈ లోగా మన రాజ్యం సుభిక్షంగా ఉందని పక్క రాజ్యం నుంచి కొన్ని కాకులు వచ్చి చేరినా ఆశ్చర్యపోనక్కరలేదు. అలా వందో రెండొందలో ఎక్కువయ్యే అవకాశం ఉంది. కాదనలేం.

రాజు : వందో యాభయ్యో తక్కువై ఉండకూడదా!

అభ్యర్థి : సరిహద్దులలో ఉన్న కొన్ని కాకులు పక్క రాజ్యంలోకి వెళ్ళి ఇంకా ఈ సరికి తిరిగి రాక పోయి ఉండవచ్చు. కాబట్ట అదీ సాధ్యమే రాజా!

రాజు : ఏదైనా విషయాన్ని మనం ఎలా కావాలంటే అలాగే మలచగలవాడే మహామంత్రి పదవికి అర్హుడు. కాకుల లెక్కకేం ఉంది. అది ఎలా కావాలంటే అలాగే మారుతుంది.

ఈ మూడవ అభ్యర్థిని మహామంత్రిగా నియమిస్తున్నాం.

4. రైల్వే స్టేషన్ మాస్టర్ ఇంటర్వ్యూ.

ఆఫీసరు : ఒకే పట్టాల మీద రెండు రైళ్ళు ఎదురెదురుగా వచ్చేస్తున్నాయి. వాటిని ఆపడానికి నీవేం చేస్తావు?

అభ్యర్థి : ఎర్రజెండాలు రెండు చేతుల్లోనూ పట్టుకుని ఊపుతాను.

ఆఫీసరు : ఎర్రజెండాలు కనిపించనంత దూరంలో రైళ్లు వస్తున్నాయి. అప్పుడేం చేస్తావు?

అభ్యర్థి : సిగ్నల్స్ ఎత్తేయమని కేబిన్‌కు ఫోన్ చేస్తాను.

ఆఫీసరు : ఆ యంత్రం పనిచేయడం లేదని ఫోన్ వచ్చింది. రైళ్ళు దగ్గరగా వచ్చేస్తున్నాయి. అప్పుడేం చేస్తావు?

అభ్యర్థి : వెంటనే మా ఆవిడకి కబురు పెడతాను.

ఆఫీసరు : ఆవిడేం చేస్తారు ?

అభ్యర్థి : రెండు రైళ్ళు గుద్దుకుంటే ఎలా ఉంటుందో చూడాలని కోరికగా ఉందని నాతో చాలాకాలంగా చెప్తున్నది.

5. ఆఫీసరు : మునీశ్వరులకు ఉండనిది ఏది ?

అభ్యర్థి : సంసారం

ఆఫీసరు : జమదగ్నిలాంటి మునులు సంసారం చేశారుకదయ్యా! బాగా ఆలోచించు.

అభ్యర్థి : కోపం సార్ !

ఆఫీసరు : దూర్వాస మహామునిలాంటి వారికి చాలా కోపం ఉందని తెలీదా?

అభ్యర్థి : మునీశ్వరులకు ఉండనివి ప్రేమ, ప్రణయం, శృంగారం.

ఆఫీసరు : మరి విశ్వామిత్రుడి సంగతేమిటి? హాయిగా మేనకతో రొమాన్సు చేశాడు.

అభ్యర్థి : మరి చెప్పలేనండీ ! నావల్ల కాదు.

ఆఫీసరు : ఈ పాటి తెలివిలేదయ్యా ! మునీశ్వరులకు ఉండనిది 'బట్టతల'. ఏ సినిమాలోనైనా బట్టతలతో మునులను చూపించారా?

'సో! యూ ఆర్ నాట్ క్వాలిఫైడ్ ఫర్ దిస్ జాబ్.'

సినీకవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు పేరడీ కవి. గారడీ కవి.

'జంధ్యాల' అనే మాటకు ఒక పేరడీ మాట చెప్పమని జంధ్యాలే అడిగారట.

'మొలతాడు' అని పేరడీ చెప్పారట జొన్నవిత్తుల. (సభలో నవ్వులు)

'ఆమె పళ్ళెత్తు స్త్రీ. అందుకే అతడు పల్లెత్తు మాటాడడు.'

పిబరే రామరసం కీర్తనకి పేరడీగా ఆయన వ్రాసిన పేరడీ కీర్తన అందరినీ నవ్వించింది. ఆయుర్వేద వైద్యం వ్యంగ్యంగా ధ్వనించబడింది.

పిబరే చిన్న రసం    పిబరే పెద్దరసం
చల్లదనానికి చెరుకురసం    అతిపైత్యానికి అల్లరసం
దడగా ఉంటే ద్రాక్షరసం    గుడగుడలాడితే వామురసం
కళ్ళు తేలేస్తే తులసిరసం    హరీ! పరలోకానికి పాదరసం.

రైల్వే ప్రియుడు ప్రేయసిని 'కోమలీ ! నీవు నడచిరా గూడ్సులాగ' పిలుస్తాడు.

ఆర్‌టిసి బస్సుకండక్టరు భార్యతో - బస్సు సీటుల స్పాంజిని పదిలపరచి పట్టుకొని వత్తు మెత్తగా పరుపుకుట్టి వాడుకొందమె సుందరీ ! వాంఛదీర !

అలాగే పద్యంలో భావం పద్యం చూడగానే తెలియాలి అనేవారు చాలమంది. వారిని హేళన చెయ్యడానికి ఒక పద్యం. 'స్త్రీని చూచినతోడనే స్త్రీ సుఖమ్ము కలుగవలెనన్న సాధ్యమా!' అని చరణంతో ముగుస్తుంది. సభలో నవ్వుల జల్లు.

తెలుగులో గజల్‌కు పేరడీగా ఓ గజల్ పాడుతూ అందులో మాటలు శ్రోతల నుండి రాబట్టడం చమత్కారయుతంగా ఉంది. (కింది చుక్కల పదాలు శ్రోతలు సప్లై చేసినవి.)

రెండూ రెండూ నాలుగు    ఏడూ ఏడూ పద్నాలుగు
తిండే లేకుంటే ఏనుగు    త్వరలో అవుతుంది పీనుగు
పదహారు వస్తే ముద్దుగుమ్మ    తొంభై ఆరు వస్తే ముసలమ్మ
పెన్నులో ఉంటుంది రీఫిలు    తీయగా ఉంటుంది 'ఏపిల్'
ఘుమ ఘుమలాడే కొత్తిమీర    పుల్లగా ఉంటుంది గోంగూర
బియ్యం వండితే అన్నము    వండకపోతే బియ్యం
(శ్రోతలు చెప్పలేకపోతారు)

జొన్న విత్తుల తన ప్రఖ్యాతమైన తిట్ల దండకంతో నవ్వుల జల్లు ముగించారు.

చివరలో జంధ్యాల మరో రెండు కొసమెరుపులు మెరిపించారు.

సన్నపాటి భర్తా, లావుపాటి భార్య మంచం మీద పడుకున్నారు. భార్య ఒక కాలు భర్తమీద పడేసింది.

భర్త : కాంతం! చచ్చిపోవలసివచ్చినప్పుడు రపీమని ఒక్కసారే చచ్చిపోవడం మంచిదా! బాధపడి బాధపడి చచ్చిపోవడం మంచిదా?

భార్య : ఒక్కసారే చచ్చిపోతే ఏ బాధా ఉండదు కదండీ !

భర్త : అయితే ఆ రెండో కాలు కూడా నా మీద పడేయ్. (సభకి పొట్ట చెక్కలైంది)

జంధ్యాల ముగిస్తూ 'ఇంతసేపూ భార్య చాటు భర్త ప్రహసనం చెప్పిన ఆదివిష్ణు ఒక్కరే తన భార్యతో కలిసి ఈ ఊరొచ్చారు' సభ మరీ నవ్వింది.

మద్రాసు తెలుగు అకాడమీ వారి తరపున శ్రీ సుంకరి ప్రభాకర రావు అందరినీ శాలువాతో సత్కరించారు.

సహజంగా సాహిత్య గోష్ఠులూ కవులూ అంటే అమితంగా ఆదరించే శ్రీ రాజా-లక్ష్మి ఫౌండేషన్ అధినేత శ్రీ పి. వి. రమణయ్యరాజా, ఈ హాస్య రచయితలందరికీ మర్నాడు ఉదయం తమ 'సీ-షెల్స్' కార్యాలయంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఘుమ ఘుమలాడే పెసరట్లు, ఇడ్లీ, ఉప్మా, వేడి వేడి కాఫీ లాగించిన హాస్యరచయితలకు అక్కడ కూడా మూడ్ వచ్చేసింది. అక్కడ మరో నవ్వుల జల్లు కురిపించారు.

రావికొండలరావు ఆరుద్ర ఓయస్‌ని అనుకరిస్తూ చెప్పిన పరిశోధన ప్రసంగం హైలైట్. "తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవ్వరు అని శ్రీ శ్రీ ప్రశ్నించాడు. మనకి ఆ దిగులు అక్కరలేదు. తాజ్‌మహల్ కట్టే రోజుల్లో ఆ తాపీ మేస్త్రీలకు వారి భార్యలు రాసిన కట్టలకట్టల ఉత్తరాలు ఇప్పటికీ అక్కడ పడి ఉన్నాయి. మనం వాటిని ఓపిగ్గా తిరగేస్తే ఆ పేర్లు తెలిసిపోతాయి.'

'మాండలిన్ వాద్యం పాశ్చాత్యులది. ఆంధ్రులది కాదని ఈ మధ్య చాలామంది వాదిస్తున్నారు. అది సరికాదు. ఇది అచ్చంగా ఆంధ్రులదే. 12వ శతాబ్దంలో నన్నెచోడుడి ఆస్థానంలో 6,7 మాండలీనులు ఉండేవట. రోజూ సాయంత్రం రాజుగారికి మాండలిన్ వాయించి విద్వాంసులు వినిపించేవారని చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. 'వయొలిన్' ని మనం వాయులీనంగా మార్చి వాడుకుంటున్నాం. అలాగే మాండలిన్‌ని కూడా మనం 'మందలీనం' అని వాడుకోవచ్చు. తప్పులేదు."

ఆరుద్ర గొంతుని అనుకరిస్తూ రావికొండలరావు కొంతసేపు పరకాయ ప్రవేశం చేశారు. స్వర్గీయ సి.ఎస్.ఆర్.. ఆంజనేయులు స్వరంలో 'రావాలి రావాలి రమ్మంటే రావాలీ' పాట ఎలా పలుకుతుందో జొన్నవిత్తుల పాడి ఆనందింపచేశారు. అలాగే 'అందంహిందోళం' అధరం తాంబూలం' పాట కూడా నత్తిగా పాడి నవ్వించారు. సంస్కృతంలో తను వ్రాసిన 'ప్రేయసీ!' డిస్కోసాంగ్ పాడివినిపించారు. సరిగమపదని అనే సప్తస్వరాక్షరాలతోనే ఆయన వ్రాసిన యుగళగీతం

'సరిగమపదనీ నీదానిని సరిగా సాగనీ నీదారిని' పాడి వినిపించారు. బాగుంది. ఇంగ్లీషులో వ్రాసిన 'శార్దూలం' పద్యం వినిపించారు.

శ్రీ రాజాగారి మిత్రులు బాటారామారావు ఇంగ్లీషు భాషలో 'సీతా కళ్యాణం' హరికథ 'వన్స్ దశరథా రూల్డ్ కోసల" కీర్తనతో ప్రారంభించి హాస్య రసస్ఫోరకంగా సీతాకళ్యాణం ముగించారు. సీతాకళ్యాణానికీ, రెండు రోజుల 'నవ్వుల జల్లు కార్యక్రమానికీ కలిసి మంగళం పాడారు.

శ్రీ రాజా ఇంతమందితో కూర్చొని నవ్వుతూ చప్పట్లు కొడుతూ, ప్రోత్సహిస్తూ బ్రేక్‌ఫాస్ట్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ, మధ్య మధ్య టెలిఫోన్ కాల్స్ అటెండ్ అవుతూ తనకు గల సహజమైన సాహిత్యాభిరుచిని సంతృప్తి పరచిన హాస్యరచయితల మధ్య ఆ రోజంతా ఆనందంగా గడిపారు.

ఇంతమంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఆలిండియా రేడియో వారికీ, తన కార్యాలయం గదినే హాస్య దర్బారుగా మార్చి వినోదించిన శ్రీ పి.వి. రమణయ్యరాజాగారికి విశాఖ హాస్యరసజ్ఞుల కృతజ్ఞతలు నవ్వులపువ్వులై కురుస్తాయి.

## తరతరాల...... 22వ పేజీ తరువాయి

అప్పుడే తరతరాల భావదాస్యానికి విముక్తి కలుగుతుంది.

సమానుల మధ్యే నిజమైన ప్రేమకు అవకాశం ఉంది. యజమాని, బానిసల మధ్య అది అసంభవం. నిజమైన ఆప్యాయత కోరే పురుషుడు స్త్రీకి సమానత్వమివ్వాలి. స్త్రీకి సంపూర్ణ స్వేచ్ఛనిస్తే తన కర్తవ్యాలను విస్మరిస్తుందని, తమపై దండెత్తుతుందని భయపడుతున్నారు. పురుషుని లాలించేది, ప్రేమించేది, అతని వ్యక్తిత్వాన్ని వికసింపజేసేది భార్య. మాతృత్వంలోని మాధుర్యాన్ని ప్రసాదించి బిడ్డల మనుగడకు తోడ్పడేది మాతృదేవత. పరిపూర్ణత్వంకల స్త్రీ స్వయంశిక్షణ ద్వారా తన జీవితాన్ని దిద్దుకొని, తన్ను తాను శాసించుకొని ఇతరులనూ అలాగే గౌరవించగలదని విశ్వసించక తప్పదు. ఆధునికత అత్యంత వేగంతో పయనిస్తున్న ఈ 20వ శతాబ్దంలో స్త్రీ పరిస్థితి మారితేనే సమాజానికి, దేశానికి ప్రగతి ఉంటుంది.

# తెలంగాణాలో శివకవులు

-- ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్
(హైదరాబాదు, ఆం.ప్ర.) ఇండియా.

అనాదిగా తెలంగాణము ప్రధానముగా శైవమతమునకు కేంద్రమై విలసిల్లినది. అందుకు ఎన్నో చారిత్రక, రాజకీయ, సాంఘిక కారణాలు తోడ్పడ్డాయి. శైవ పంచాచార్య క్షేత్రములలో ఒకటైన కొలనుపాక ఓరుగల్లుకు సమీపములో ఉంది. దీని ప్రశస్తి, క్రీ.పూర్వం నుండి మనకు చరిత్రలో, శాసనాలలో కన్పడుతుంది. ఏడువేల మంది జైనులను ఓడించి శైవులుగా మార్చిన పొట్ల చెరువు నేటి హైదరాబాదు సమీపంలోని "పటాన్ చెరువు."

ఉత్తర భారతమంతా యవనుల పాదాక్రాంతమైనప్పుడు ఈ విదేశీ పదఘటనలను ఎదిరించి నిలిచిన కాకతీయ సామ్రాజ్యానికి స్ఫూర్తినిచ్చింది. వీరశైవము. అటు మార్గకవితకు దీటుగా, దేశకవితా శంఖాన్ని పూరించిన వారు శివకవులు. ప్రజల భాష, ప్రజల చంధస్సు ప్రజల ఇతివృత్తాలు తీసికొని కవిత్వాన్ని ప్రజోద్యమంగా మార్చినవారు శివకవులు.

అసలు "తెలంగాణా" అన్న పేరే శైవం నుండి పుట్టినది. త్రిలింగములలో ఒకటైన కాళేశ్వరం ఇందులో కలదు. తరచు మనం ఒక జానపదగీతం వింటూ వుంటాం. "గంగతీర్థము తీసుకువచ్చి, లింగపూజచేద్దమంటే, గంగలోని చేపకప్పలు ఎంగిలంటున్నాయి లింగా, ఏమి చేయనురా" ఈ పాట సుమారు వేయి సంవత్సరముల నాటిది అయి ఉంటుంది. ఎందుకంటే బసవేశ్వరుని వచనములో ఇలాంటిదే ఒకటి కన్పడుతుంది. రాజకీయంగా ఆనాడు కాకతీయ, చాళుక్య, కాలచూరీ సామ్రాజ్యాల మధ్యగల సంబంధాలు చారిత్రకులకు తెలిసిందే.

ఈ సందర్భములో ఒక స్వవిషయం చెప్పటం అప్రస్తుతం కాదనుకుంటాను. ఈ వ్యాస రచయిత యింటిపేరు "ముదిగొండ". ఇది నల్గొండ జిల్లా దేవరకొండకు సమీపంలో ఆరు కిలో మీటర్ల దూరంలో కలదు. కాకతీయుల కాలంలో యిది గొప్ప శివక్షేత్రం. వీరు కాకతీయులకు శాంభవీ దీక్షనిచ్చిన గురువులు. (మరొక ముదిగొండ ఖమ్మం సమీపంలో వుంది. అక్కడ కూడా నేటికీ ఆరాధ్య శైవులు ముదిగొండవారూ ఉన్నారు.)

మల్కాపురం శాసనమువంటి వాని ఆధారముగా ఆనాటి శైవ సాహిత్య సంప్రదాయాలను మనం ఊహించటానికి అవకాశం ఉంది. కాకతీయుల పతనానంతరం సాగరాంధ్రానికి వలసవెళ్ళి అక్కడ శైవ సాహిత్య పోషణ ప్రారంభించారు. సోమనాథునికి ముందు తెలంగాణాలోని శైవ సాహిత్యం పదప్రధానమైనదిగా మనం గ్రహించవచ్చు. అది 'అనియతగణైః యతిర్వా ప్రాసోవా" అనే ఛందస్సూత్రాలకు లొంగని రచనగా పరిశీలకులు ఊహిస్తున్నారు.

మార్గ కవిత్వానికి నన్నయభట్టు గోదావరీ తీరాన శ్రీకారం చుట్టినట్లే దేశి కవిత్వోద్యమానికి తెలంగాణాలో శ్రీకారం చుట్టినవాడు పాల్కురికి సోమ నాథుడు. ఇతడు క్రీ.శ. 1160 నుండి 1240 వరకు జీవించినట్లు పరిశోధకుల భావన. ఓరుగల్లుకు సమీపంలోని ఘనాపూర్‌స్టేషన్ దాటిన తర్వాత బమ్మెర గ్రామం వస్తుంది. దానికవతల పాలకుర్తి ఉంది. తెలుగు సాహిత్యాన్ని దివారాత్రాలు సూర్యచంద్రులవలె వెలిగించిన సోమన, పోతనలు ప్రక్క ప్రక్కనే నివసించడం ఆశ్చర్యకరమైన విషయం. అంతేకాదు ఇరువురు కూడా శివకవులే అనే విషయం మరువరాదు.

పాల్కురికి సోమనాథుడు యుగకర్త. బసవపురాణము, పండితారాధ్య చరిత్రతోబాటు, నమస్కారగద్య, అక్షరాంకగద్య, బసవోదాహరణము, వృషాధిపశతకం, రుద్రభాష్యం, అష్టోత్తర శతనామగద్య, త్రివిధ లింగాష్టకము వంటి గ్రంథములు, చెన్నమల్లు సీసములు వంటి అసంఖ్యాకములను, సోమనాథభాష్యములను రచించిన పీఠాధిపతి, ఉద్యమ నిర్మాత. ఇతడు కేవలం కవి మాత్రమే కాదు సాహిత్య స్రష్ట, ద్రష్ట. తెలుగువారు ఎరుగని అసంఖ్యాక నూతన ప్రక్రియలతో తెలుగు భాషను సుసంపన్నం చేసిన నవయుగ వైతాళికుడు. రాజాస్థానకవికాడు. పరమేశ్వరాస్థానకవి. భృంగి అవతారము.

గణపతి దేవకృతమైన శివయోగసారము ఈ సందర్భములో పేర్కొనవలసి ఉంది. ఇందు కవిత్రయాన్ని పాల్కురికిని చక్రపాణిరంగనను పూర్వ కవిస్తుతిలో పేర్కొన్నాడు. దీనిని బట్టి కొంతవరకు కాల నిర్ణయం చేయవచ్చు. పిడపర్తి, కవులు కూడా కాకతీయులనాటివారే. ప్రతాపరుద్రునిచే దోకిపర్రు అగ్రహారం పొందిన శివరాత్రి కొప్పయ్య సంతతి వారు వీరు. శైవగురు పీఠమలంకరించిన వారు. పిడపర్తి బసవయ్య 1500 ప్రాంతంలోని వాడు. బ్రహ్మోత్తరఖండము, పిళ్లయినాయనారు కథ వీరశైవ దీక్షాబోధి ఇత్యాది ద్విపదకృతులు రచించినాడు. ఈతని కుమారుడు పిడపర్తి, సోమయ్య పాల్కురికి ద్విపద బసవపురాణాన్ని పద్యకావ్యంగా తీర్చిదిద్దినాడు. ప్రభులింగము కూడా ఈతనివాడే. పోతన భాగవతం వ్రాసి శివాద్వైతాన్ని ప్రచారం చేసినా ముందుగా వీరభద్రవిజయం రచించిన విషయం సాహితీవేత్తలకు తెలిసినదే. సిద్ధాంతపరంగా చూస్తే, శక్తి విశిష్ఠ శివాద్వైతానికీ, విశిష్టాద్వైతానికీ పోలికలు చాలా ఎక్కువ.

గోల్కొండ నవాబుల కాలంలో ఇబ్రహీం కులీకుతుబ్‌షానాటివాడైన మల్లారెడ్డి షట్ చక్రవర్తుల చరిత్ర, పద్మపురాణం, శివబ్రహ్మోత్తర ఖండం రచించి విఖ్యాతుడైన శివకవి. ఈయన వంశీయులలో గోల్కొండ సామంతుడైన ఘట్ట ప్రభువు అనే నామాంతరం గల ఘట్ట శేషయ్య సురభాండేశ్వరం అనే గ్రంథం రచించినాడు. ఇతడు గద్వాల కర్నూలు ప్రాంతం వాడుగా ఊహించవచ్చు. మెదకు సీమలోని ముదిగొండ బ్రహ్మకవి 1700 ప్రాంతంలో శివరహస్య ఖండం వచనంలో వ్రాసి తత్త్వ ప్రకాశిని అనే పేరు పెట్టాడు. శివరామలింగ కవి వీరశైవాచార సంగ్రహం రచించినాడు. కానూరు వీరవీరభద్రయ్య బసవ మహిమామృత విలసం, కొలనుపాక శివలింగానికి అంకితం చేశాడు.

తర్వాత కవులలో కొందరు వ్యాసములతోబాటు అవధాన ప్రక్రియను ఆశ్రయించారు. వరంగల్ జిల్లా చేర్యాల తాలూకా చుంచనకోటకు చెందిన విఠాల చంద్రమౌళిశాస్త్రిగారు శతావధాని. మెదక్ జిల్లా గజ్వేల్‌కు చెందిన కుక్కునూరు రామశాస్త్రిగారు శ్లేషకవి. అదే జిల్లాలోని సంగారెడ్డికి చెందిన రుక్మాభట్టు రాజమౌళి శాస్త్రిగారు శైవకృతులతోబాటు అష్టావధానిగా ప్రసిద్ధికెక్కారు.

ఇరవయ్యవ శతాబ్దంలో తెలంగాణాలో ఓరుగల్లు కేంద్రముగా చేసికొని మళ్ళీ శివకవులు విజృంభించారు. సికింద్రాబాద్‌వారికి మరియొక కార్యస్థానమైంది. శ్రీ చిదిరమఠం వీరభద్రశర్మగారు "విభూతి" పత్రికను నడిపారు. రేకళిగ మఠం వీరయ్యాగారు పండితరాచవీర దేవరగారు (శివగీత అనువాదకులు) హకీం వీరభద్రయ్యగారు, గిరిజమ్మగారు ఎంతో శైవసాహిత్యాన్ని సృష్టించారు. కన్నడం నుండి బసవేశ్వరుడు, అక్కమదేవి, చెన్నవబసవేశ్వరుడు, అల్లమప్రభువువంటి వారు రచించిన వచనాలను తెలుగులోనికి తెచ్చినారు. ఈ శతాబ్ది ప్రారంభంలో తెలంగాణాలో ఒక మహనీయుడు జన్మించినాడు. ఆయన పేరు శంకరారాధ్యులు. ఆయన సమాధి, మఠం, ప్రస్తుతం కవాడీగూడాలో కలదు. ఈయన ప్రభావము హైదరాబాద్, వరంగల్ ప్రాంతంలో విపరీతంగా పడింది. ఈ స్వామి రచించిన శివ భజన కీర్తనలు ఆనాడు పాడని సామాన్యుడులేడు. అలాగే ఇటీవల కందుకూరి శివానందమూర్తిగారు వరంగల్‌లో శివధర్మము, సాహిత్యము ప్రచారం చేసినారు. ముదిగొండ కోటయ్య శాస్త్రిగారు శైవసర్వస్వము రచించినా, రామలింగశాస్త్రిగారు శివకవుల చరిత్ర రచించినా, వీరేశలింగ శాస్త్రిగారు అసంఖ్యాక గ్రంథాలు రచించి

ప్రచురించినా వీటన్నిటికి ఈనాడు శంకరారాధ్యుల వారిదే ప్రేరణ. ఇటీవల నిర్మల శంకర శాస్త్రిగారు శివ పురాణాన్ని సమగ్రంగా ఆంధ్రీకరించారు. నీలకంఠం శంకరారాధ్యులవారి ప్రేరణతో వరంగల్‌లో మొట్టమొదటిసారి సోమనాథభాష్యం అచ్చుఅయినది. శివదేవుని వీరభద్రా రాధ్యులవారు 'మారేడుగోడు' వంటి కవితలనెన్నో ఓరుగల్లులో రచించి ప్రచురిస్తున్నారు. ఇలా జాబితా ఇస్తూపోతే చాలా పెద్దదే ఔతుంది. ఇంకా కపిలవాయి లింగ మూర్తి, కపిలవాయి సాంబయ్య వంటి కవుల వీరశైవవాణి, వీర శైవదర్పణం వంటి పత్రికలలో నేడు దర్శనమిస్తూనే ఉన్నారు. లక్సెట్టిపేట, సిద్ధిపేట, ముత్యంపేట, వరంగల్, సికిందరాబాద్‌లు నేటికీ శివకవుల బలమైన కేంద్రాలుగానే ఉన్నాయి. అత్తులూరి మృత్యుంజయ శర్మ, చాగంటి భాస్కరలింగ శాస్త్రివంటి పండితులెందరో వరంగల్ నుండి శైవ సాహిత్యసేవ చేశారు.

ఇరవయ్యవ శతాబ్దం ఉత్తరార్థంలో ఆంధ్రప్రాంతం నుండి వచ్చి స్థిరపడి హైదరాబాదు నుండి శైవ సాహిత్యం సృష్టిస్తున్న రచయితలు, రచయిత్రులు కూడా చాలామంది వున్నారు. శ్రీమతి యం. భవాని, వీరేశలింగం శాస్త్రిగారి,జీవితాలపై పరిశోధన చేసి పిహెచ్.డి. పట్టాన్ని పొందింది. యం. ఉమాదేవి పాల్కురికి సోమనాథుని సోమనాథభాష్యము - సిద్ధాంత శిరోమణితో తులనాత్మక పరిశీలన అనే అంశంపై సంస్కృతంలో పరిశోధనచేసి పిహెచ్.డి. పట్టాన్ని పొందింది. నేను బసవేశ్వరుని జీవితంపై ఎన్నో పరిశోధకవ్యాసాలు, నవలలు, రచించాను. బసవేశ్వర, చెన్నబసవేశ్వరాదుల రచనలు తెలుగులోనికి అనువదించాను. మహబూబ్‌నగర్‌లోని నాగలింగశివయోగి ఎన్నో విస్తృత శైవ తాళపత్రగ్రంథాలను సేకరించిన మహేశ్వరుడు. నిడదవోలు వెంకట్రావుగారు హైదరాబాదు కేంద్రంగా చేసికొని ఎంతో శైవసాహిత్య సేవచేశారు. ఉద్భటారాధ్య చరిత్రవంటి గ్రంథాలను సంస్కరించి ప్రకటింపచేశారు. జన్మతః శైవులు కాకున్నా ఆచార్య బి. రామరాజుగారు వంటి పరిశోధక బ్రహ్మలు తెలంగాణాలో శైవసాహిత్యానికి చేసిన సేవను ఈ సందర్భంలో స్మరించటం ఎంతో ఔచిత్యంతో కూడిన పని ఔతుంది. పాల్కురికి సంస్కృత పండితారాధ్య ఉదాహరణము వారిసేకరణయే! తాండూరులో యం. మహంతయ్య మంచి పరిశోధకుడు.

శైవకవులను ప్రధానంగా మూడు వర్గాలుగా విభజించవచ్చును. మొదటి వారు శ్రౌతశైవులు. వీరినే ఆరాధ్యులని, పాశుపతులని అంటారు. రెండవ వర్గంవారు జంగములు. వీరిని వీరశైవులని అంటారు. వీరు ప్రధానంగా బసవేశ్వరుని అనుయాయులు. వీరిలో మరొక ఉపవర్గం కూడా ఉంది.

వారు పంచాచార్యులకు ప్రాధాన్యాన్నిచ్చే కవులు. శాంభవీదీక్ష, ఇష్టలింగార్చన ఇత్యాదులు అందరికీ సమానమే. ఇక మూడవ వర్గంవారు స్మార్తులు. వీరు పంచాయతన పూజలో శివునికి ప్రాధాన్యతనిస్తారు. ఇవ్వకపోయినా భస్మరుద్రాక్షలు ధరిస్తారు. ధరించకపోయినా శివుడే రాముడనీ, శివుడే విష్ణువనే ఒక సమన్వయదృష్టితో వుంటారు. ఇట్టివారు శైవకవిత్వంతో బాటు అన్యదేవతాస్తుతి కూడా చేస్తారు. ఈ వర్గాలకు చెందిన కవులంతా మనకు నాటినుండి నేటి వరకు తెలంగాణాలో కన్పడుతునే వున్నారు. రాచవీర దేవర "దర్పణము" జగదీశ్వర్ "వీరశైవవాణి" పత్రికలు నడిపారు. నాగవీరయ్యగారు "ప్రకాశిక" నిర్మలవారి "శుభలేఖ" శైవమాసపత్రికలే. శైవం ఎంత అనాదియో తెలంగాణాలోని శివకవుల చరిత్రకూడా అంత అనాదియే. దీనిపై మరింత పరిశోధన జరుపవలసివుంది.

---

'ఈ వేసవి సెలవులకి ఎక్కడికి వెళ్దామనుకుంటున్నావ్, పూర్ణా నందం?' - అని అడిగాడు కొలీగ్ సంజీవ రావు.

'ఇంకా ఏమీ అనుకోవడం లేదు.'

'మీ శ్రీమతి, పిల్లలిద్దరూ ఏమంటున్నారు?'

'వారికైతే వూటీ ఏంఖర్మ, ప్రపంచమంతా చుట్టి రావాలని వుందిని'... 'నీకు ?'

'మరో ప్రపంచానికి.'

—వి శ్యామల్రావు
హైదరాబాదు-7

---

**The Telugu Fine Arts Society, Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 Taylor Run, Holmdel, NJ 07733
(732) 957-0404
తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From____________ To____________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ________ Last Name ________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Last Name ________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Maiden Last Name ________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH ________ ________

ADDRESS: ________
Number Street Apartment No.
________
City State/Zipcode

PHONE: ________ Home (Member) ________ Office (Member)
________ E-Mail ________ Office Phone (Spouse)

OCCUPATION: ________ Member ________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________ DATE:________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Dr. Murali Kolli, 23 Sagamore Ave. Suffern, NY 109701

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. *US post office do not redirect bulk mail.* When it is returned to us, it costs $0.50 each time. *Please send us your new address everytime you move promptly.*

Effective Date:________

Name:________

**New Adress**: Street:________

City, State, Zip:________

Phone & E -Mail:________

**Old Address**: Street:________

City, State, Zip:________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated

# SRINIVAS S. VASIREDDI, M.D.

*Diplomate American Board of Internal Medicine and Gastroenterology*

**606 Roosevelt Avenue**
**Carteret, New Jersey 07008**

**2080 Route 35**
**Holmdel, New Jersey, 07733**

**Tel: (732) – 796 -0025**
**Fax: (732) – 796- 0024**
**Web:** www.Mydoctor.com/Vasireddi

***ADMITTING and CONSULTATIVE Privileges at***

- ***JFK, Bayshore, Raritan Bay Medical Center ( Perth Amboy and Old Bridge), Rahway and Robert –Wood-Johnson University Hospitals.***

---

**LAW OFFICES OF**

# JAYSHREE J. PATEL

Immigration Matters, Immigrant & Non-Immigrant Visas,
Permanent Residence Green Card,
H1 B, F-1, L-1, Labor Certificate, O&P, J-1 Visas

**Real Estate, Closings- Residential & Commercial**

*Our clients inlcude Business Houses, Individuals, Software Companies & Educational Institutions.*

**WE GUARANTEE YOU BEST RATES, PROMPT & EFFICIENT SERVICE**

Call: (732) 404-4051, Fax: (732) 404-4054,
Email: Jayshree10@yahoo.com

1430 Oak Tree Road, Iselin, NJ 08830

# మధుమాసం

అరుదెంచినదీ మధుమాసం
పరికించినదీ విదుహాసం
ఒలికించినదీ దరహాసం
కలిగించినదీ పరితోషం

మిలమిల లాడే తరగలతో
గలగల పారే యేరులతో
నవనవ లాడే ఆకులతో
కళకళ లాడే తరువులతో

కువకువ లాడే గువ్వలతో
గుసగుస లాడే కొమ్మలతో
గుమగుమ లాడే పువ్వులతో
మినమిన లాడే వన్నెలతో

అరుదెంచినదీ మధుమాసం
చిలికించినదీ చిరుహాసం
పచ్చని ఆకుల హరితముతో
విచ్చిన పూవుల సొగసులతో

రంగుల రంగుల పొంగులతో
మల్లెల జాజుల గంధముతో
మామిడి చిగురుల కుంకుమతో
పూచిన వేపల అందముతో
తీయని చెరకుల తేనెలతో
ఆమని కోయిల గానముతో

ఝుమ్మను తుమ్మెద నాదముతో
ఝల్లున గుండెలు మోదముతో
అరుదెంచినదీ మధుమాసం
ఒలికించినదీ తనహాసం

వన్నెల చిన్నెల ప్రకృతి యై
అన్నుల మిన్న ఆకృతియై
చిరుచిరు నడకల సొబగులతో
కిలకిల నగవుల వదనముతో

పూవుల తూపుల వాడిమితో
రేగిన భావము వేడిమితో
పూచిన పరువం పొందికతో
నూతన యౌవన కాంతులతో

శుభములకోరుతు మనకోసం
అరుదెంచినదీ మధుమాసం
ఒలికించినదీ దరహాసం
తొలిగించినదీ మదితాపం
కలిగించినదీ విసువాసం
చిలికించినదీ పరితోషం
వెలిగించినదీ జనవాసం
కదిలించినదీ హృదిభావం
పలికించినదీ ఒక గీతం

- సుప్రభ
**Morristown, NJ**

# ప్రియభామినీ!

ఓ నవమోహినీ - నా ప్రియభామినీ
ఓ నటగాయనీ - నీ దరి చేరని || ఓ నవ ||

నినుచూడ మనసాయె - ఏనాటి నుండో
నీ పలుకు వినబడెను - ఎచ్చోట నుండో
కలలోన కనిపించి - కనుసైగ జేస్తావు
గతజన్మలో కథలు - గుర్తు చేస్తావు || ఓ నవ ||

నీ కంటిపాపలో - నేనె ఉండాలని
నీ మనసునిండా - దాగి ఉండాలని
నీ హృదయసౌధంలో - రాజునౌదామని
నీ మధురభావనలో - గీతమౌదామని || ఓ నవ ||

నా ఎదలో నీవెపుడు - నిలచి ఉండాలని
నీ మనసు నా మనసు - కలసి ఉండాలని
చిరకాలముగ మనకు - చెలిమి ఉండాలని
మన ప్రేమ అమరమై - నిలచి ఉండాలని || ఓ నవ ||

- క్రీ. శే. కనకారావు సలాది
***Visakhapattanam, AP***

(ఈ గీతం ''పాటనేర్చుకుందాం'' అన్న శీర్షికన ఏప్రిల్ 1993, 4 శనివారాలు 7.30కు ప్రసారమైంది. శ్రీ కనకారావుగారు మన తెలుగు కళా సమితి తెలుగు జ్యోతుల అభిమానులు. విశాఖపట్టణం ఆకాశవాణి కేంద్రంలో వారు ఎన్నో సంవత్సరాలు పనిచేశారు. పెక్కు పాటలు, వాటికి స్వరకల్పనలు చేశారు. వారికి నివాళులందిస్తూ....... కి.ర. )


**Lakshmi Nandiwada P.A.**
**M.D., F.A.A.P.**

*Pediatrics & Adolescent Medicine*

**24 Plaza 9**
**Englishtown, NJ 07726**

**(732) 431-0508**

*Office hours by appointment*
*Most Insurances Accepted*

**Prem A. Nadiwada**
**M.D., M.S.**

*Gastroenterology*
*Board Certified in Internal Medicine*

**24 Plaza 9**
**Englishtown, NJ 07726**

**(732) 625-0210**
**Fax:(732) 625-0214**

*Office hours by appointment*
*Most Insurances Accepted*

With Best Compliments from THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
Phone: (732) 396-4860 Fax: (732) 396-9569
E-mail Address: Tviswam@aol.com

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

**Matrimonials..................................** **Feb/Mar '00**

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

New Procudures for Advertising in Matrimonials:
For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue. As the procedures are being changed from this issue, you will not find the ads ending with nos. 4- 6 in this Matrimonials, in the next issue.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next three digits: ID ; Next digit: No.times it appeared.**

**F00021261:** Reddy parents invite alliance for 26 year old 5'1" daughter, US citizen with a masters' degree, employed. Seek well educated boys with permanent US residency. Please respond with biodata to seenu55@aol.com,

**M 9910993**: Sister invites alliance for handsome brother, 31 yrs. 6', non-smoker, Vegetarian, BE/MS, working a software engineer from tall and attractive Brahmin Girls. Please send biodata with photo to 22 Hillside Rd. Stony Brook, NY 11790.

**M99121002**: Seeking match for a 29 year old professional, male, telugu brahmin, 5'8" - green card hodler. Works as a systems manager at amajor consumer products company. Please contact at kuchibotlas@email.msn.com.


**NIRMALA AKKAPEDDI, MD**

*Board Certified Internist*

**66 Sunset Strip, Suite 400**
**Succussana, NJ 07876**
**(973) 584-3545**

*Evening & Weekend Appointments Available*
*Most HMOs are Accepted*
*On Staff at*
**Morristown Memorial Hospital**


## *To My Friend*

స్నేహముకన్న మరి
మిన్నయనందగునదేమి లే
దన్నది సత్యమంచు
సుధామృతధారలందు
నా మానసమున్ తడిపె
నొకమానిసి; చేయూతగనిల్పి
నా జీవన సంకటావస్థయందు
''నేనుందును నీకు
లేదేభయమం''చు
నాకండగ నిల్చె పెన్నిధై.

తల్లియొ చెల్లియొ లేక మరి
దైవము పంపిన
ప్రేమమూర్తియో నెఱుగ.

కరుణామయుడీశ్వరుడీమెను
ఎల్లవేళలన్ బ్రోచునుగాక యంచు
శుభాశీస్సుల చేసెద చేతులనెత్తి
తా ప్రాయమునన్ చిన్నదియౌకతన్.

- రాధికా శాస్త్రి
*Princeton Junction, NJ*

## SPRINGS FORTH SPRING

Spring brings in new hope to all
'Welcome freshness' is nature's call
A visage of green it does bring
Thus springs forth SPRING.

I spread forth my canvas to bring
Into my home, spring in full swing.
Half-an-hour, and the canvas turns green
Intermixed color shades resembling
the outside green.

I gaze and gaze at the lush green
Wondering what glory it does mean
My picture too swings in the air
In unison with the visage out in the air.

My home a tiny one, my picture
a tiny image
The spring outside, only time can gauge
My heart, a spring within, does bring
And this springs forth SPRING.

**- Bulusu Lakshman**
**Edison, NJ**

'చారిత్రక నవలా చక్రవర్తి' శ్రీ ఆచార్య ముదిగొండ శివప్రసాద్ గారికి 'కవిసామ్రాట్ నోరి నరసింహశాస్త్రి శతజయంతి పురస్కారం' ఫిబ్రవరి 5, 2000 న హైదరాబాదులో కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ సహాయమంత్రి శ్రీ బండారు దత్తాత్రేయగారు బహూకరించారని తెలుపుటకు సంతసిస్తున్నాం. శ్రీ శివప్రసాద్ గారు హైదరాబాదు లేఖ ద్వారాను, వారి నవలల ద్వారాను తెలుగు జ్యోతి పాఠకులకు చిరపరచితులు. తెలుగు కళాసమితి, తెలుగు జ్యోతులు వారికి అభినందనలను తెలుపుతున్నది.

మన తెలుగుజ్యోతి అభిమానులు, కథా రచయితలు, 1998 వేమూరి చంద్రావతి రామనాథం ఫౌండేషన్ ఉత్తమ కథ బహుమతి గ్రహీతలు శ్రీ యం.యస్. ప్రకాశరావు గారు లివర్ కాన్సర్ వల్ల హైదరాబాదులో ఫిబ్రవరి 20, 2000 న దివంగతులయ్యారని తెలుపుటకు విచారిస్తూ ఆయన కుటుంబీకులకు సంతాపం తెలుపుతున్నాము....
- తె.క.స., తెలుగు జ్యోతులు పాలనవర్గము.

# SUBRAHMANYAM GANTI

## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*Williamsburg Commons*
*2C Auer Court*
*East Brunswick, NJ 08816*

**(732) 390-0211**

2nd location in operation
4.7 MILES OR 10 MINUTES DRIVE FROM
MIDDLESEX MALL, STELTON ROAD, PISCATAWAY
JUST MINUTES FROM JFK & MUHLENBERG HOSPITALS

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*

**(908) 822-1181**

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# కుంటి ప్రశ్నలు - కొంటె సమాధానాలు

రచన : మల్లాది వెంకట కృష్ణమూర్తి

1. *అప్పిచ్చిన వాడంటే.....*
అప్పుతీసుకున్నవాడికంటే **ఎక్కు**వ జ్ఞాపకశక్తి ఉండాల్సినవాడు. తన అప్పుతీరేవరకు అప్పుతీసు**కున్న**వాడి శ్రేయస్సు కోరేవాడు.
2. నేనుత్త యిడియట్‌ని అని అందరితో చెప్తున్నావట ఏమిటికథ?
సారి అదిరహస్యం అని నాకు తెలియదు.
3. మరణించిన రచయితలు ఏమవుతారు?
ఘోస్టురైటర్స్
4. ఓ దయ్యం మరో దయ్యంతో ఏమంటోంది?
నాకు మనుషులంటే నమ్మకం లేదు.
5. దయ్యాలు ప్రయాణించే విమానంలో సర్వీసు ఎవరు చేస్తారు?
ఎయిర్ ఘోస్టెస్‌లు
6. 50 తలలున్నా ఆలోచించలేనిది ఏమిటి?
అగ్గిపెట్టె
7. సుస్తీ చేసిన దయ్యాలకి వైద్యం చేసేదెవరు?
మంత్రగత్తె
8. నాకు సంబంధించని ఓ జోక్ చెప్పు చూద్దాం!
అలాగే నీ భార్య గర్భవతయిందట
9. తండ్రిని మించిన కొడుకంటే?
తాత గజదొంగ- తండ్రి పోలీసు ఉద్యోగి- మనవడు రాజకీయ గూండా
10. ఎవరైనా మిమ్మల్ని తిడితే మీరేమనాలి?
సేమ్ టు యు
11. డబ్బులేని వాడు 10వేల రూపాయల టపాకాయలు ఎలాకాల్చ గలిగాడు ?
దుకాణానికి నిప్పంటించి
12. ఓమూర్ఖుడితో ఎన్నడూ ఎందుకు వాదించ కూడదు?
చూసే వాళ్ళకి ఎవరు మూర్ఖులో తెలీదు కనక
13. మిని స్కర్ట్స్ అంటే?
వాచ్ అండ్ వేర్
14. చీ..చ్చు...చూ....చ్చూ.. యిలా అరిచే జంతువేది?
జలుబు చేసిన కుక్క
15. హైదరాబాద్‌లో ఉంటున్న తెలివైన వారు దసరా సమయంలో ఏం చేస్తారు?
యింటికి ముందు తాళం వేసి టులెట్ బోర్డు కట్టి వెనకనుంచి తిరుగుతారు
16. టివికి న్యూస్‌పేపర్ కి కల తేడా ఏమిటి?
టివితో విసురుకోలేం
17. మామిడికాయలు కోసేందుకు మంచి సమయం ఏమిటి?
తోటమాలి నిద్రపోతున్న సమయం
18. ఎంత ఎగిరినా అంగులం కూడా కదలనిది ఏది?
జండా
19. బ్యూటీ కాంటెస్ట్ అంటే?
స్వీట్ షాప్ లాంటిది నోరూరుతున్నా ఏదీ తాకకూడదు
20. ఈత రాకుండా బావిలో పడ్డవారు ఏంచేస్తారు?
బాల్చీ తంతారు
21. తుపాకులు మనిషిని చంపుతాయా!
ఊహు! బుల్లెట్లు చంపుతాయి
22. ఓ పాము తాడుని చూచి ప్రేమించిందట!
దానికి చత్వారం వచ్చి ఉంటుంది
23. మనుషులంతా ఒకేసారి బాధపడని రెండు రోజులేవి!
నిన్న - రేపు
24. హోటలు ఇల్లు ఎపుడు బావుంటాయి?
ఇంట్లో దొరికే సౌఖ్యాలు హోటల్‌లో లభించినపుడు.
హోటల్లో దొరికే సర్వీసు యింట్లో లభించినపుడు
25. బార్బర్ షాపుకు వెళ్ళిన వస్తాదునుంచి బార్బర్ 356 రూపాయలు ఎందుకు వసూలు చేసాడు?
6 రూపాయలు క్షవరానికి, 350 రూపాయలు కుర్చీకి
26. పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన దొంగకి వచ్చే డిగ్రీ ఏమిటి?
థర్డ్ డిగ్రీ
27. ఆర్మీలో సైనికులు మూకుమ్మడిగా ఎపుడు సెలవుపెడతారు?
మార్షల్ లా డిక్లేర్ కాగానే
28. మోడరన్ అమ్మాయికి ఆమె తల్లికి కల తేడాఏమిటి?
పాతికేళ్ళక్రితం తల్లి చేయాలనుకుని చేయలేనిది ఇపుడు ఆ అమ్మాయి ధైర్యంగా చేయడమే!
29. ఆ మేకలను ట్రక్‌లో తీసుకెల్తున్నారెందుకు?
'మీల్స్ ఆన్ వీల్స్'
30. నరమాంస భక్షకుల ఫుడ్ ఎపుడు పాయిజన్ అవుతుంది?
రాజకీయవేత్త బ్రెయిన్ ని తీసివేయకుండా వండినపుడు
31. సైన్స్ కి, ఫిలాసఫీకి గల తేడా ఏమిటి?
నాకు తెలిసినది సైన్స్ తెలియనిది ఫిలాసఫీ!
32. కంప్యూటర్ అంటే ?
తను చేసే తప్పులకి తిట్లు తినని ఆఫీసు వర్కర్.
33. రామూ ఆవు - గడ్డి మేటు గీయమంటే వుట్టి ఆవే గీసావే!
గడ్డిమేటుని ఆవు తినేసింది సార్
34. ఇంగ్లీష్ పోయం 100సార్లు వ్రాయమంటే 88సార్లు వ్రాసావేంరా !
నేను లెక్కల్లో కూడా పూర్ సార్
35. అన్ని పరీక్షల్లో ఫెయిల్ అయిన రాము లెక్కల్లో మాత్రం ఎందుకు ఫెయిలవలేదు?
ఆ పరీక్ష వ్రాయలేదు కనుక
36. చదువైపోయిన కుర్రాళ్ళు దేనికోసం వెతుకుతారు?
పని కోసం
37. పనిదొరికిన కుర్రాళ్ళు దేనికోసం వెతుకుతారు?
పని చెయ్యడం తప్పించుకోవడం కోసం
38. పులి ఎక్కడికి వెళ్ళినా దానిననుసరించేది ఏమిటి?
దానితోక

# WORLD CLASS TRAVEL

**A FULL SERVICE TRAVEL AGENCY**

IATA ARC CLIA



DOMESTIC & INTERNATIONAL AIR TICKETS

AMTRAK TICKETS & VACATIONS

HOTEL & CAR RESERVATIONS

VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE

DREAM CRUISES TO FIT EVERY BUDGET

VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES

SPECIAL GROUP RATES



GOLF VACATIONS

SKI PACKAGES



**INCREDIBLE SPRING BREAK PACKAGES**

FOR YOUR CONVENIENCE WE ARE OPEN

MONDAY THROUGH FRIDAY
9AM – 6PM

THURSDAY 9AM-- 8PM
SATURDAY 8.30AM-3.00PM

1329 PRINCE RODGERS AVENUE
(ACROSS BRIDGEWATER COMMONS)
BRIDGEWATER
NEW JERSEY 08807

**PHONE: (908) 722 8300 FAX: (908) 722 1990**

---

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ రొద్దంను సంప్రదించండి.

# స్వప్నభంగం – 5 (పెద్ద కథ)

(గత సంచిక తరువాయి)

ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, **Hyderabad, AP**

ఇప్పుడు పూర్వంలా శ్రీనాథుడు సకాలానికి భోజనానికి రాడు. వచ్చినా తీరికగా రుచులు రుచులుగా భోంచెయ్యడు. గబగబా నాలుగు ముద్దలు తిని లేస్తాడు.

'మరికొంచెం మోర్‌కొళంబు వడ్డించుకోండి' అంటే 'వీల్లేదు అవతల రచయిత ఆవిష్కరణ తేదీ ఫిక్స్ చేసుకున్నాడు. రాత్రికి రాత్రి ఇంకా రెండు ఫారాల పని ముగించి కటింగ్, బైండింగ్ ముగించాలి' అని ఓ పంచె బుజాన వేసుకొని పరుగెత్తుతాడు.

ఒక్కొక్కప్పుడు అన్నం ముందు కూర్చుంటే తమాషాలు ఏవో చెపుతాడు. ఆ తమాషాలన్ని ప్రెస్ గూర్చే, 'క్షామ నివారణ' అని అచ్చుకొడితే మిషన్ ప్రూఫ్ తర్వాత, అందులో 'క్ష' వత్తు రాలిపోయి "కామ నివారణ" అని అచ్చు పడిందట 'సకుటుంబ సపరివార సమేతంగా' అనడం తప్పయ్యా అంటే ఒక రైతు వినడట! వాళ్ళ ఊళ్ళో పురోహితుడు పసుపు పూసిన కాగితం మీద అలాగే వ్రాసి ఇచ్చాడట, 'అబ్బ మిషను వాడివి నీకేం తెలుసు. మా పురోహితుడి కన్నా' అని దెబ్బలాడతాడట!

ఒక రాజకీయ నాయకుడికి బాగా సుస్తీ చేసిందట. ముందే సంతాప సందేశమూ, జీవిత చరిత్ర కలిపి ఒక సంస్థ వాళ్ళు గత రాత్రే అచ్చు వేయించారట.

'అవి ఆయన పోయేవరకూ ప్రెస్ నుండి బయటకు పోకూడదు. పోయినయ్యో ఈ సంస్థ వాళ్ళని ప్రజలు చితక బొడుస్తారు సున్నం లోకి ఎముకలే కుండా' ఫక్కున నవ్వాడు శ్రీనాథుడు వీధిలో నుండే.

'నరసింహంగాడు నిన్న రాత్రి సినిమాకు చెక్కేశాడు. ఓవర్ టైం ఉండాలిరా అంటే వినలేదు. ఏం చేయాలీ వెధవను. మేనేజరు ఉంటేనే అంతంత మాత్రం. వాళ్ళు లేకుంటే ఇక చెప్పేదేముంది? మళ్ళీ ఈ రాత్రి కూడా ఓవర్‌టైం పెట్టాల్సిందే. ఖర్మ. గ్రహచారం. ఏం చేస్తాం'

'అసలు ఓవర్‌టైం ఎందుకండి'.

ఎందుకా? నా అదృష్టం బాగుండక ఆ నరసింహంగాడు కంపోజిటర్ల చేత సరిగ్గా పని చేయించక పుల్లయ్య లేడూ పుల్లయ్య అదే, పాపమని తిండికి లేకపోతే పని నేర్పి ముందు 'గాలీ'కి ఇంతని 'పే' చేసి తర్వాత పర్మినెంటు వర్కరుగా తీసుకున్నాను చూడు. వాడు నిన్న ఇంత టైపు జేబులో పోసుకు పోయాడు, వాడి బొంద, ఇన్ని 'ల' లు ఇన్ని'య'లు కొట్టేశాడు. వాడు 'లయం' కావడానికి".

శ్రీనాథునికి విజయవాడలో ఒక సంస్థ సన్మానం చేసింది. వెళ్ళి వచ్చాడు.

వచ్చేసరికి పత్రిక వెళ్ళ వలసిన తేదీలోగా పని ముగించలేక పోయాడు నరసింహం.

పత్రికాధిపతి మండిపడ్డాడు.

'ఇదేం పత్రి కనుకున్నారా? పాత చింతకాయ పచ్చడనుకున్నారా? సకాలానికి మార్కెట్‌లోకి పోకపోతే ఎవడు చదువుతాడయ్యా, మిమ్మల్ని నమ్ముకొని కాంట్రాక్టు ఇస్తే నన్నిలా ముంచుతారా? చాలు చాల్లే వయ్యా పెద్ద మనుషులు, బుద్ధులుండక్కర్లా'- గంగరాజు మాటలు తూలుతున్నాడు- అయినా సకాలానికి పత్రిక ఇవ్వక పోవడం ఎంత తప్పో తనకు తెలుసు - శ్రీనాథుడు గంగరాజు కాళ్ళా వేళ్ళా పడ్డాడు. 'బాబ్బాబూ ఈ సారికి క్షమించండి, ఏదో పిల్లవాడు తెలియక తప్పుచేశాడు ఇవి చేతులు కావు.'

గంగరాజు కొంచెం మెత్తబడ్డాడు,

'నేను నిన్ను క్షమిస్తాను శ్రీనాథుడూ, కాని నన్ను పాఠకులు క్షమిస్తారా చెప్పు- ఇలాంటి పిల్లల చేతనటయ్యా ప్రెస్సు నడి పిస్తావు నువ్వు'.

నరసింహానికి కోపం పొడుచు కొచ్చింది.

'అనవసరంగా నన్ను మాటలనకండి. కావాలంటే కంపోజిటర్ల నడగండి. నిన్న రాత్రంతా కరెంట్ పోయింది. అది నా తప్పేనా?'

'నోరు ముయ్యరా ఎలుకకు పిల్లి సాక్ష్యం - నీకు కంపోజిటర్లా సాక్ష్యం?' శ్రీనాథుడు మందలించాడు కోపంగా.

నరసింహం రోషంగా ప్రెస్సునుండి బయటకు వెళ్ళి పోయాడు,

శ్రీనాథుడు ఇంటికొచ్చాడు

ఆపూట తిండేతినలేదు.

'లేవండి అనుష్ఠానం త్వర త్వరగా ముగించి సాపాటుకు రండి'

'నాకు ఆకలిగాలేదు తాయారూ'

భర్త ఎవరి చేతనో మాటలు పడివుంటాడని గ్రహించింది తాయారు.

'ఉదయం ఇంటికి కూడా రాకుండా అలాగే ప్రెస్‌కు వెళ్ళారేమిటి? ఏం సన్మానం జరిగిందంగి విజయవాడలో?'

'నా బొంద సన్మానం - బోడి సన్మానం - ముష్టి జరీ అంచు గల నూలు ఖండువా కప్పి ఓముప్పై మల్లెపూల దండలు వేశారు. ఏమిటిది? వాళ్ళు సన్మాన సభ పెట్టింది నన్ను గౌరవించడానికా? పూల షాపుల వాళ్ళను బ్రతికించటానికా? కిలో బియ్యం మూడు రూపాయల డెబ్బైపైసలు - కందిపప్పు ఐదు రూపాయల ముప్పై పైసలు- నెయ్యి దానమ్మ కడుపుకాలా అసలు దొరకడమేలేదు నలభై రూపాయలు పెట్టినా - ఘన సన్మానమంటే ఇంకా ఏమిటో ననుకున్నాను. ఘనమంటే మేఘమనే అర్థం వుందిలే. ఓ కుండెడు నీళ్ళు నెత్తిన పోసి పంపినట్లుంది. ఈ పూలదండలు, ఎందుకు వేశారని - దండ ఐదు రూపాయలు- ముప్పై దండలేమిటి మరీ వెర్రి పట్టినట్లు - ఆ నూటయాభై రూపాయలూ రొఖ్ఖం ఇస్తే అరబస్తా ధాన్యం రాదూ - ఓ నెల ప్రెస్సుకు కరెంటు బిల్లు కట్టనూ - ఛీ ఛీ అటు శరీర కష్టం - ఇటు ఆర్థిక నష్టం - ఆ చెత్త వెధవ మూలంగా గంగరాజు ఇవ్వాళ ప్రళయ రుద్రుడై

పోయాడు - పరపతి కాస్తా బుగ్గి పాలౌతున్నది. తల ఎక్కడ పెట్టుకోవాలి నేనిక'.

'సరేలెండి. ఈ గొడవ ఎప్పుడూ వుండేదే లేవండి'

'నాకు తిండి అక్కర్లేదు - తాయారూ'

శ్రీనాథుడు తిండి తినలేదు. ఓ గ్లాసు మంచినీళ్ళు తాగి పిల్ల వాడికి ఏదో మందు కావలసివుంటే ఇచ్చి ప్రెస్సు కాగితాలు కొన్ని బీరువా నుండి తీసుకొని 'ఈ సన్మానం - ముష్టి సన్మానం ముండ సన్మానం సభలోనే తిట్టివచ్చాను వాళ్ళని', అంటూ వెళ్ళి పోయాడు - అంతే మళ్ళా మరునాడు మధ్యాహ్నామే కనపడటం.

పని ఎక్కువవుతున్న కొద్దీ డబ్బు ఎక్కువౌతున్నది.

డబ్బు పెరుగుతున్న కొద్దీ పని పెరుగుతున్నది.

పని పెరుగుతున్న కొద్దీ ప్రెస్సు పెరుగుతున్నది.

శ్రీనాథుడు యంత్రంలా పని చేస్తున్నాడు యంత్ర చక్రంలా, చక్రంలో ఒక మరమేకులాగా మారి పని చేస్తున్నాడు. డబ్బును 'మింట్' చేస్తున్నాడు.

పూర్వంలా భోజనం పట్ల శ్రద్ధ వహించడంలేదు.

నిద్రా సుఖాన్ని గూర్చి ఆలోచించడం లేదు.

'ఏమండీ నేనీ టెర్లిన్ లో బాగున్నానా' అంటే 'టెర్లిన్‌కేమి దానికై పెట్టిన నూట ఎనభై అయిదు రూపాయలూ బాగాలేవా?' అంటున్నాడు.

ఇదే పూర్వమయితే 'ఆకుపచ్చ టెర్లినులో నీవు సుందర నందనవన నికుంజాల మధ్య మణిమందిరాలలో తిరిగే శచీదేవిలా వున్నావని' ఓ అలంకారం ప్రయోగించేవాడు.

నీవు ధరించడం వల్ల చీరె విలువే పెరిగిందని వర్ణించేవాడు.

ఇప్పుడదేమీ లేదు.

తాయారు ఆశ్చర్యపోయింది.

భర్త కేవలం యాంత్రికంగా మారుతున్నాడని గ్రహించింది.

ఆయన పెదవుల మీద చిరునవ్వుల కోసం చుక్కాని వేసి వెదకడం ప్రారంభించింది.

కాని అవి మృగ్యమైపోయాయి.

నిన్న ఓ నవ్వు నవ్వాడు. కాని అది రసాత్మకమైన హాసంకాద. తన ప్రెస్సుకు ఓ రచయిత వచ్చాడట, ఆయన బుక్కు అచ్చు వేయించుకున్నాడట. ఆయన వ్రాసిన ఈ పుస్తకం మొదటి ముద్రణ చెల్లిపోయిందట. గ్రంథ సమీక్షలు మాత్రం బాగా రాలేదట. అందుకని రచయిత సమీక్షకులను తిడుతున్నాడట.

'వాళ్ళ మొఖం విమర్శ - ఇది విమర్శా? ఈ రచయితలో హెమింగ్వే ఛాయలు కనిపించుచున్నవి. వారిలో హార్డీ పోకడలు, డికెన్సు శైలి ప్రతిబింబించుచున్నది. అనడం పేరు విమర్శా? కేవలం ఆవిమర్శకుడు తానా ఆంగ్ల గ్రంథాలు చదివానని చెప్పుకోవడానికి తప్ప వాడి శైలి వీడిలో కనిపించడమేమిటి - ఒకవేళ కనిపించింది ఫో. వెంకట్రామయ్య గారి భావావేశం లాంటిదే అయిదు వందల ఏళ్ళకు ముందు షేక్స్పియరుకు వచ్చింది కాబట్టి షేక్స్పియరు కూడా అగ్రశ్రేణి రచయితే అనుకోమను. 'నాకెందుకీ భావదాస్యం' అన్నాడు తాయారూ' అని నవ్వాడు శ్రీనాథుడు.

'ఇంతకీ అసలు తమాషా ఏమిటంటే ఆ విమర్శ నేనే వ్రాశాను - అది తెలుసో తెలియదో వెంకట్రామయ్యకు' మళ్ళీ నవ్వాడు శ్రీనాథుడు.

పూర్వం శ్రీనాథుడు ఇలా నవ్వేవాడు కాదు.

మరొకరచయితను విమర్శించేవాడే కాదు., విమర్శించినా అసత్యము అప్రియమూ రెండూ లేకుండా విమర్శిస్తున్నాడు. తాను మాత్రం రచనలు చేయడం విరమించాడు - ఏవో కొన్ని పెళ్ళి పద్యాలు తప్ప.

'తెలుగువాడు విమర్శను భరించలేక పోతున్నాడు తాయారూ' అని మళ్ళీ ఓ పరిహాస సూచనమైన నవ్వు నవ్వాడు.

ఆ నవ్వు స్ఫటికంగా లేదు.

స్వర్గంలా లేదు,

వెన్నెలలా లేదు,

విరజాజిలా లేదు,

ప్రెస్ చక్రాల నుండి వచ్చే గరగరలా రవరవలా వుంది,

★ ★ ★

ఏప్రిల్ నెల

పొలం మక్తా వసూలు చేసుకొని మిగిలిన బాగోగులు విచారించడానికై ఓ వారం రోజులు ఈ పనిలోనే తిష్ఠ వేయవలసివచ్చింది శ్రీనాథుడికి.

నీటిలో నుండి బయటపడేసిన చేపలా గిలగిలలాడాడు ఈమనిలో అన్నాళ్ళు ఉండిపోవడానికి.

'అందరూ దొంగ వెధవలు - ఉంటేనే పని అంతంత మాత్రం' ఇక కనుమరుగైతేనా ప్రెస్సు మొత్తం తినేస్తారు- మామిడి డొక్కులా పిల్చేస్తారు.'

'డొక్కులా పీల్చడమేమిటి? పండులా పీలుస్తారు - అంటే మీ ప్రెస్సు తియ్యమామిడి అని అర్థం'.

'ఏదోలే! ఓ ముష్టి ఉపమానం, నువ్వు మరీనూ తాయారూ, ఒకవైపు నేను నష్టం వస్తున్నదని అల్లాడుతుంటే'.

తాయారు భర్త ముఖం చూసి ఆశ్చర్యపోతూ అన్నది.

'మీరు చాలా మారిపోయారండీ'

'మార్పు ప్రకృతి లక్షణం - వెదురుబొంగులు చూడు న్యూస్ ప్రింట్‌గా మారిపోవడం లేదూ - అలాగే'.

తాయారు మరేమీ మాట్లాడలేదు.

పూర్వమయితే 'వెదురుబొంగు వంశిగా మారి సుస్వరాలు పలికిస్తున్న' దనేవాడు.

ఈమనిలో పాలూ పెరుగూ సమృద్ధిగా దొరుకుతాయి. మురికి కాలువల వాసన ఉండదు.

నిరంతరమైనరద్దీ - హడావుడీ నగర జీవిత ఫలితంగా ఆవిర్భవించే నిరాశా నిస్పృహ ఇక్కడ కన్పడవు. తాయారు కాకరకాయలు తరుగుతున్నది.,

'పోస్ట్ మాన్'.

తెనాలి నుండి రీ డైరెక్ట్ అయిన ఉత్తరాలు వచ్చాయి శ్రీనాథుడికి. అవి చదువుతూ తల పట్టు కొని కూర్చున్నాడు.

'ఏమండీ',.

'ఆఁ'

'ఎలా చేయమంటారు కూర?'

'నీ ముఖంలా చేయి - ముష్టి కూర వండడానికి ముప్పైమూడు ఎంక్వైరీలు, ఇవతల ప్రాణాలమీదికి వస్తుంటే'.

'అది కాదండీ! మీ కేది రుచో తెలుసుకుందామని'.

'నాకు ఉప్పు కషాయం రుచి. తెలిసిందా, నోరు మూసుకొని ఏదో వండిపారేయ్. కూరలో బెల్లం వేయాలా, వెల్లుల్లి వేయాలా అన్నదాన్ని నీవో ఇంటర్నేషనల్ సమస్యలా చేసి వర్ణిస్తావు. నేనేం తిండిపోతునుకాను'.

తాయారు నిశ్చేష్టురాలైంది.

తిరుగమోతకు వేసే కరివేపాకు మొక్క సౌందర్యం, లాలిత్యం దగ్గిరి నుంచి శ్రద్ధ తీసుకున్న శ్రీనాథుడేనా ఈ శ్రీనాథుడు??

తాయారు వంట చేసింది.

శ్రీనాథుడు ఏవో అర్జంటు ఉత్తరాలు వ్రాశాడు.

వంట ముగించి భోజనానికి పిలిచింది- 'నీవు కానియ్- నాకింకా ఆలస్యంవుంది', 'బాగుంది సరసం - మీరు తినకుండా నేనెన్నడైనా తిన్నానా?' 'పతివ్రతా! అలాగే ఉండు మరోగంట'.

సరిగ్గా మరో గంటసేపు బిజినెస్ లెటర్సు వ్రాశాడు - ఆపైన ఓ రెండు చెంబుల నీళ్ళతో నెత్తి తడుపుకుని వచ్చి అన్నం ముందు కూర్చున్నాడు.

'అనుష్ఠానం'-

'నా బతుక్కు అదొక్కటే తక్కువిప్పుడు. అవతల చూడు ఆ గాడిద కొడుకు, టెక్స్ట్ బుక్ అచ్చు వేయించుకుపోయి అది సెలక్ట్ కాలేదు కాబట్టి డబ్బు ఇవ్వలేనంటున్నాడు. ఎక్కడుంది న్యాయం ఈ లోకంలో - వాడి బుక్కు సెలక్ట్ కాకపోవడం నాతప్పా? వాడే గంగలో దూకితే నాకేం, ఇవతల నాశ్రమంతా ఏంకావాలి? కంపోజిటర్లకు నేనిచ్చేచార్జీలేమైనాతగ్గుతాయనుకున్నాడాదొంగలం - వెధవ .............. ఇటు కొంచెం అన్నంవెయ్'-

'కూర కొంచెం వేస్తాను'

'అక్కర్లేదు. అవతల బస్సుకు వేళ అవుతున్నది. వాణ్ణి కోర్టుకీడుస్తాను ఏమనుకున్నాడో - శ్రీనాథుడి సొమ్ము ఎగేసిన వాడెవడూ బాగుపడలేదు వంశ నాశనమౌతుంది వాడికి, ఏ దొంగలం..........'

'అబ్బబ్బ - ఏం తిట్లండీ అవి - వినలేకుండా వున్నాను'.

'అవును మరి చిలకల కొలికివి - నీకు వాణి వీణలూ, శారికల పలుకులూ కావాలి - అటు రోమ్ నగరం తగలబడుతుంటే నీ బోటి వాడే నీరో అని ఒకడు ఫిడేలు వాయించుకుంటూ కూర్చున్నాట్ట - నా తిట్లు నీకు బాగాలేవు కాని వాడు చేసిన పని బాగుందా?'

చెయ్యి కడుక్కొని లేచాడు.

'ములక్కాయల సాంబారు వేసుకోలేదు. పెరుగు మామిడి పండ్లూ తినలేదు'.

'మీరిద్దరు వున్నారుగా తినండి'.

ఓ పాత చొక్కా తగిలించుకొని జోళ్లూ సంచీ ఉత్తరాలూ పట్టుకొని పరుగెత్తాడు పాటి వైపుకు బస్సు శబ్దంవిని. తాయారు నిశ్చేష్టురాలైంది.

'అమ్మా ఆకలి' అని వచ్చిన ముద్దుకృష్ణకు తిండిపెట్టి అలాగే కూర్చొని ఆలోచించడం మొదలు పెట్టింది. గతం ఆమె కళ్ళముందు రంగుల చిత్రంలా కన్పడింది.

ఈ ఇంట్లోనే లోకోన్నత కవిత్వం పండించాడు తన భర్త. ఇక్కడే కదూ తన్ను నీలి సరస్సులో తిరిగే రాజహంస అన్నాడు. నీలాకాశంలో విహరించే రాజహంసలాంటి చందమామలా వున్నావన్నాడు తనను.

పాలసంద్రంలో నుండి వచ్చిన జగన్మోహిని నన్నాడు.

పచ్చపాలాల చీరెను కట్టుకున్న 'భూదేవి' వన్నాడు, తన చిలకపచ్చ పట్టు చీరను చూచి.

ఇవ్వాళ తనకు ఆనాడు లేని డబ్బు వుంది.

ఆనాటికంటే ఎక్కువ వస్తువులున్నాయి.

తామంటే ఇప్పుడు పేరిందేవికి భయం, గౌరవం, భక్తి. వైదేహికీ, లక్ష్మణ మూర్తికి తమ సంపాదన చూసిహడల్.

కాని

కాని తనను భర్త పూర్వంలా ఆదరంగా వర్ణించడెందువల్ల?

జీవితాన్ని ఒక రంగవల్లిగా తీర్చిదిద్దు కోవడం లేదెందుకని?

'ఎందుకింత శ్రమ. ఆ పాడు డబ్బు కోసమేనా' అంటే, 'తాయారూ' డబ్బు విలువ తెలియక అలా అంటున్నావు. పాడు డబ్బుట పాడు డబ్బు. కొడుకు నా రికరింగ్ డిపాజిట్ కన్నా వేగంగా ఎదుగుతున్నాడు. వాడికి రాబోయే అవసరాల స్థాయిలో నా ఆదాయం పెరగడంలేదు. నోరు మూసుకొని అపశకునాలు పలకకు.

' ఒక్కసారి బస్తీకి వెళ్ళిచూడు. ఉదయం ఏడులోగా తిండి తిని టిఫిను భరిణలు చేతపట్టుకొని అర్ధరాత్రి వరకూ పని చేయడానికి మనుషులెలా బస్సులకు ఎగబడుతున్నారో? వారితో పోలిస్తే నాదీ ఒక శ్రమేనంటావా?'' అని వాదిస్తాడు.

శ్రీనాథుడు ఇప్పుడొక డబ్బును ముద్రించే యంత్రం!

ఇప్పుడాయనకు దొరువుకు పోవాలనే కోరిక లేదు.

తోటలూ చెట్లూ చూడాలనే వాంఛలేదు. ఆర్ద్రం లేదు - ఉష వింతగా తోచడంలేదు.

'సూర్యగోళం చుట్టూ భూమి తిరగడంవల్ల ఇలా వెలుగు నీడలు వస్తాయి. రాకేంజేస్తాయి? ఛస్తాయా?' అంటున్నాడు.

'కోయిలలు గొంగళీలు తిని గొంతుదురదపుట్టి అరుస్తాయట. తాయారూ! మనం అనుకునేటట్లు చిగురుటాకులు తినికాదట' అని ప్రకృతి శాస్త్ర విజ్ఞానం పుస్తకాన్ని ఇటీవలే అచ్చు వేసిన తన పాండిత్యాన్ని ప్రదర్శిస్తాడు........ తాయారుకు తిండి సయించలేదు.

చేయికడుక్కొని అలా యాంత్రికంగా లేచి వెళ్ళి పక్కపై పడుకుంది. తాను కోల్పోయిందేమిటో గ్రహించింది. తాను కోరుకున్నదయితే వచ్చింది కాని............

కోరుకోకుండా ఈశ్వరుడు ప్రసాదించిన రసవాహిని మాత్రం తమ బ్రతుకుల్లో ఇంకిపోయింది. కళ కరువౌతున్నది.

ప్రెస్సు శబ్దాల మధ్య రేయింబవళ్లు నలిగిపోయిన భర్త హృదయం ఇప్పుడు హేమంతంలోని కమలంగా విశ్లథమైంది.

రేకులు రాలిపోయాయి.

తాయారులో అసంతృప్తి తెరలు తెరలుగా జారింది. అలలు అలలుగా లేచింది.

సైరన్‌లా ఘూర్ణిల్లుతున్నది.

బాగా పొద్దు పోయివచ్చాడు శ్రీనాథుడు. ఎండిన గోగుకాడలా వాడిపోయి.

రాగానే తాయారు ఆదరంగా దగ్గరకు వెళ్ళి 'లెండి స్నానం చేసి భోంచేద్దురు' అంది.

'అక్కర్లేదు. తెనాలిలోనే ఏ హోటల్‌లోనో నాలుగు మెతుకులు గతికివచ్చాను' అంటూ మంచంపైకి జారిగిల పడ్డాడు.

పుచ్చపువ్వు లాంటి వెన్నెల

దూరంగా కోయిల కూతలు

ఆకుతోటల మీదుగా తిరిగిన చల్లని సమీరాలు. తాయారులో భావావేశం ఉవ్వెత్తున లేచింది.

పాల వెన్నెలను కళ్ళతో తాగుతూ అలాగే పడుకున్నది. పక్కనే వెన్న ముద్దలా ముద్దు కృష్ణ.

అలా ఎంత పొద్దు పోయిందో ఏమో మరి.

శ్రీనాథుడు అరుస్తూ లేచాడు! 'దొంగ రాస్కెల్ - ఫుండాకోర్ - పాపమని దయతో ఉద్యోగమిస్తే టైపు దొంగిలిస్తావా గాడిదకొడకా'.

'ఏమండీ - ఏమండీ ' తాయారు ఉలిక్కిపడింది. శ్రీనాథుడు లేచాడు. అతని కల చెదిరిపోయింది.

కళ్ళు నలుముకొని చుట్టూ చూసి నిట్టూర్చి 'తాయారూ ఓగ్లాసు నీళ్ళియ్యి' అన్నాడు.

తాయారు నీళ్ళిచ్చింది.

తాగుతూ అన్నాడు - కల చెదిరినట్లుంది. నిద్రలో మెలకువ వచ్చింది.

'కల చెదిరింది మీకే కాదండీ. నాకు కూడాను. దేవుడిచ్చిన తియ్యటి కలను కరిగించుకున్నాను''.

అయోమయమంగా చూశాడు శ్రీనాథుడు.

'ఏమండీ మనకా ప్రెస్ వద్దు. మీకీ చిత్త క్షోభవద్దు - అమ్మేద్దామా?'

శ్రీనాథుడు విషాదంగా నవ్వాడు. కొన్ని క్షణాలాగి అన్నాడు. ప్రెస్సులేకుంటే పెరిగే పిల్లాడి అవసరాల మాటేమిటి? పైగా ప్రెస్సు పోయినా పూర్వపు శ్రీనాథుడు నీకు కన్పడడు. రసవాహినిని ఎండించడమయితే మనం చేశాము. కాని తిరిగి దానిని జీవన గంగగా ప్రవహింప జేయడం మాత్రం నాకు సాధ్యంకాని విషయం. ఈ ఇంద్రధనుస్సులు నన్ను పలకరించవు. చంద్రతాపాలు నన్ను పులకరింపజేయవు. తాయారూ కరిగించ జాలవు'.

ఎందుకో తాయారు గొంతు గాద్గదికమైంది.

ఆమెకు తాను పొగొట్టుకున్న దేమిటో అర్ధమైంది. తిరిగి సంపాదించుకోలేనిదేమిటో కూడా తెలిసిపోయింది.

ముద్దుకృష్ణ ఇటు నుండి అటువైపు పొర్లాడు. శ్రీనాథుడు మళ్ళీ పడుకున్నాడు. కాని నిద్రపట్టలేదు. ఆయన మనస్సులో ప్రెస్ తాండవ మాడుతోంది.

'ధన ధన ధన ధన ధన ధన'- శబ్దాలు, ధ్వనులు, మోతలు, అరుపులు.

'ఏమండి - ఈ వెన్నెలలో మన బాబు ఎలా వున్నాడో ఆలంకారికంగా చెప్పండి'.

'చెప్పేందుకు ఏముష్టివెధవ ఉపమానమూ నా దగ్గరలేదు తాయారూ!'

(ఇంకా వుంది)

## అపరాధిని

శివరంజని — చాపు

అపరాధి నపరాధి నపరాధినీ నన్ను
కరుణించి క్షమియించు కరుణానిధీ ॥అపరాధి॥
వరదుడవై నీ దరిజేర రమ్మంటె
బురదలో పొరలుచు దరిజేరకుంటి ॥అపరాధి॥
పరులను నను వలె ప్రేమించమంటె
పరులను అరులని ద్వేషించుచుంటి ॥అపరాధి॥
దాచిన సొమ్మంతా దోచి ఇమ్మంటె
దాచు చుంటిని పైగా దోచుచునుంటి ॥అపరాధి॥
శత్రువు లార్వుర చేరదీయకుమంటె
'దాసోహ' మని వారికి దాసుడనౌచుంటి ॥అపరాధి॥
'దేహమెనే' ననే మోహము విడమంటె
దేహసౌఖ్యములకె దేవులాడుచుంటి ॥అపరాధి॥
ఏనాటి పుణ్యమో ఈనాడు నినుగంటి
ఏనాటి పాపమో నీమాట వినకుంటి ॥అపరాధి॥

మంత్రవాది శ్రీరామమూర్తి
Edison N.J.



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Talk To Us About A Roth IRA. We *Might* Make A Convert Out Of You.

With all the media attention about the new Roth IRA, you might think converting to one is an automatic decision.

For many, a Roth conversion is a good move. But for others, a traditional IRA is still the way to go. So how do you decide?

At American Express Financial Advisors we can interpret the new rules — then help you determine what works best for you.

Call today for a free, initial consultation.

*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP**

61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS

FINANCIAL ADVISORS

0198/1298

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

HOURS
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents